LGTV

# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

లోకల్ గైడ్ www.localguidenews.com తెలంగాణ

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,109 | పేజీలు -12 | ఆదివారం - 15 - ఫిబ్రవరి - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, Yadadri Bhuvanagiri

## ఇది ట్రైలర్ మాత్రమే.. అసలు సినిమా ముందుంది

### బీఆర్ఎస్ పార్టీకి కవిత హెచ్చరిక



- తాము రాజకీయ పార్టీగా మారబోతున్నట్లు తెలియగానే బీఆర్ఎస్ ట్రోలింగ్ చేసిందని ఆగ్రహం
- బీఆర్ఎస్ పార్టీ ఇప్పటికైనా తప్పులను సరిదిద్దుకోవాలని కవిత సూచన
- వడ్డేపల్లిలో ఏఐఎఫ్‌బి, తెలంగాణ జాగృతి కలిసి విజయం సాధించిందన్న కవిత

2లో

## మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై కేటీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు

2లో



- 30కి పైగా మున్సిపాలిటీలు వస్తాయని అనుకున్నామన్న కేటీఆర్
- హంగ్ వచ్చిన ప్రాంతాల్లో పరిస్థితి తమకు అనుకూలంగా ఉంది

## ఏఐతో ఐటీ సేవలకు ముప్పుందా?... జేపీ మోర్గాన్ నివేదిక ఏం చెబుతోందంటే...!



2లో

ఏఐతో ఐటీ సర్వీసెస్ కంపెనీలకు ముప్పు లేదన్న జేపీ మోర్గాన్

ఉద్యోగాలను తీసేయదు, కొత్త పనులను సృష్టిస్తుందని వెల్లడి

# మా రెండేళ్ల పాలనకు ఈ ఫలితాలే నిదర్శనం

## పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమానికి దక్కిన తీర్పు

- తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం
- ఇది తమ రెండేళ్ల పాలనకు ప్రజలు ఇచ్చిన ఆమోదమని సీఎం రేవంత్ వ్యాఖ్య
- ప్రతి కార్యకర్తకు ఈ విజయాన్ని అంకితం ఇస్తున్నట్లు ప్రకటన
- ప్రతి మున్సిపాలిటీని అభివృద్ధి చేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని హామీ



హైదరాబాద్: తెలంగాణలో జరిగిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలు తమ రెండేళ్ల పాలనకు ప్రజలు ఇచ్చిన బలమైన తీర్పు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి అఖండ విజయాన్ని అందించిన ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. మిగతా..2లో

## తెలంగాణలో రెండు చోట్ల గెలవడంపై స్పందించిన జనసేన పార్టీ



2లో

- జీహెచ్ఎంసీ ఎన్నికల్లోనూ పోటీ చేస్తామన్న జనసేన
- 330కి పైగా అభ్యర్థులు తెలంగాణలో బరిలో నిలిచారన్న జనసేన
- భవిష్యత్తు ఎన్నికల్లో ఇదే ఉత్సాహంతో ముందుకు సాగుతామని వ్యాఖ్య

## బల్దియా ఎన్నికలు జూన్‌లో?



రాష్ట్ర వ్యాప్తంగా పుర పోరు ఫలితాలతో జోష్‌లో ఉన్న అధికార కాంగ్రెస్..

ఎన్నికల నిర్వహణకు ముందు ప్రీఎలక్షన్ పనులు పూర్తి చేయాలి

2లో

## శివతత్వ చీరలు ధరించి సీఎం చంద్రబాబును కలిసిన మహిళా ప్రజాప్రతినిధులు...



2లో

అసెంబ్లీలో ఆధ్యాత్మిక శోభ ఒకే రకమైన చీరల్లో కూటమి మహిళా ప్రజాప్రతినిధులు స్పీకర్ అయ్యన్న, మంత్రి పయ్యావుల, బాలకృష్ణలతోనూ భేటీ

## ప్రస్తుత పరిస్థితుల్లో మెరుగైన బడ్జెట్ ఇది

- రెండుమూడేళ్లలో మరింత మెరుగైన బడ్జెట్ ప్రవేశపెడతాం
- వైకాపా విధ్వంసం నుంచి కోలుకోవడానికి ఇంకా సమయం పడుతుంది
- రాయలసీమ ముఖచిత్రం మార్చింది మేమే
- గతంలో ఉన్నట్లే నిక్కచ్చిగానే ఉంటా
- రాష్ట్రంలో సమస్యలు ఇంకా చాలా ఉన్నాయి



అమరావతి: ప్రస్తుత పరిస్థితుల్లో మెరుగైన బడ్జెట్‌ను ప్రవేశపెట్టామని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. రెండుమూడేళ్లలో మరింత మెరుగైన బడ్జెట్ ప్రవేశపెడతామన్నారు. వైకాపా విధ్వంసం నుంచి కోలుకోవడానికి ఇంకా సమయం పడుతుందని చెప్పారు. రాష్ట్ర బడ్జెట్‌పై మిగతా..2లో

## తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై రాహుల్ గాంధీ స్పందన

### తమ సంక్షేమ పాలనకు లభించిన తీర్పు ఇది

- తెలంగాణ పురపాలక ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ఘన విజయం
- 116 మున్సిపాలిటీల్లో 64 కైవసం చేసుకున్న కాంగ్రెస్
- గత ఎన్నికలతో పోలిస్తే భారీగా నష్టపోయిన బీఆర్ఎస్
- కొన్ని కార్పొరేషన్లలో బీజేపీ అతిపెద్ద పార్టీగా ఆవిర్భావం



హైదరాబాద్: తెలంగాణలో జరిగిన పురపాలక, నగరపాలక సంస్థల ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ సత్తా చాటింది. ఈ ఫలితాలు తమ సంక్షేమ పాలనకు, ప్రజల తెలంగాణ నమూనాకు ప్రజలు ఇచ్చిన ఆమోదమని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తెలిపారు. 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ.. మిగతా..2లో

## ఆ ముగ్గురి పేర్లు పదిసార్లు చదివారు... అంతకుమించి బడ్జెట్‌లో ఏముంది?



- కూటమి బడ్జెట్‌లో నాయకుల పేర్లు తప్ప కేటాయింపులు లేవన్న బొత్స
- మహిళలకు సున్నా వడ్డీ పథకాన్ని రద్దు చేసి మోసం చేశారని విమర్శ
- ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గించి నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపణ
- రాష్ట్ర అప్పుల లెక్కలు పూర్తిగా తప్పుల తడకగా ఉన్నాయని వ్యాఖ్య

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై శాసనమండలి మీడియా పాయింట్ వద్ద ప్రతిపక్ష నేత, వైసీపీ సీనియర్ నాయకుడు బొత్స సత్యనారాయణ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆత్మస్తుతి... పరనింద అన్నట్టు బడ్జెట్ ప్రసంగం సాగిందని విమర్శించారు. ఇది అంకెల గారడీతో కూడిన మిగతా..2లో

# రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం లక్ష్యంతో బడ్జెట్ రూపొందించాం

## రూ. 3,32,205 కోట్లతో ఏపీ బడ్జెట్...పార్ట్ - 1

రెవెన్యూ వ్యయం రూ.2,56,143 కోట్లు

- ➢ అమరావతి నిర్మాణానికి రూ. 6 వేల కోట్లు
- ➢ విశాఖ ఆర్థిక ప్రాంతానికి రూ 28 వేల కోట్లు
- ➢ రాయలసీమ గ్లోబల్ హార్టికల్చర్ హబ్ కు రూ. 30 వేల కోట్లు




అమరావతి: 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను ఏపీ శాసనసభలో రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. రూ. 3,32,205 కోట్లతో బడ్జెట్ ను ప్రవేశపెడుతున్నట్లు మిగతా..2లో



## 2027 జూన్ నాటికి పోలవరం ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తాం

- నల్లమలసాగర్‌పై తెలంగాణ అభ్యంతరం చెప్పడం తగదు: సీఎం చంద్రబాబు
- నల్లమలసాగర్ ప్రాజెక్టుపై తెలంగాణ అభ్యంతరం సరికాదన్న సీఎం చంద్రబాబు
- ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల హామీని నిలబెట్టుకుంటామని స్పష్టం
- ఆరోగ్య సేవల మెరుగుకు సంజీవని.. ఫిబ్రవరి 16న రాష్ట్రానికి బిల్ గేట్స్
- విశాఖకు గూగుల్, టీసీఎస్.. రామాయపట్నం వద్ద బీపీసీఎల్ భారీ రిఫైనరీ

అమరావతి: పోలవరం- నల్లమలసాగర్ అనుసంధాన ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేయడం సమర్థనీయం కాదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చలో మిగతా..2లో

## ఏఐతో ఐటీ సేవలకు ముప్పుందా?... జేపీ మోర్గాన్ నివేదిక ఏం చెబుతోందంటే...!

ఢిల్లీ: ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రాకతో ఐటీ సర్వీసెస్ కంపెనీల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందన్న ఆందోళనల నడుమ ప్రముఖ రీసెర్చ్ సంస్థ జేపీ మోర్గాన్ కీలక నివేదికను విడుదల చేసింది. ఏఐ వల్ల ఐటీ రంగం పరిధి తగ్గిపోదని, సమీప భవిష్యత్తులో ఈ రంగం అంతరించిపోయే ముప్పేమీ లేదని స్పష్టం చేసింది. పైగా, ఏఐ అనేది ఐటీ కంపెనీలకు మరో శక్తివంతమైన సాధనంగా (టూల్) మారి, మరిన్ని కొత్త పనులను సృష్టిస్తుందని పేర్కొంది. 'ఇండియా ఐటీ సర్వీసెస్: లుకింగ్ త్రూ ది ఏఐ ఫాగ్' పేరుతో జేపీ మోర్గాన్ ఆసియా పసిఫిక్ ఈక్విటీ రీసెర్చ్ బృందం ఈ నివేదికను రూపొందించింది. ఏఐ కారణంగా భారత ఐటీ సంస్థలు కనుమరుగవుతాయన్న భయాల్లో నిజం లేదని తేల్చిచెప్పింది. ఏఐ వల్ల ఉద్యోగాలు పోవడం మాట అటుంచి, కొత్త పని అవకాశాలు పుట్టుకొస్తాయని వివరించింది. గతంలో ఆఫ్‌షోర్ లేబర్, ఎంటర్‌ప్రైజ్ సాఫ్ట్‌వేర్, క్లౌడ్ కంప్యూటింగ్ వంటి సాంకేతిక మార్పులు వచ్చినప్పుడు కూడా ఇలాంటి ఆందోళనలే వ్యక్తమయ్యాయని నివేదిక గుర్తుచేసింది. ఆ టెక్నాలజీలు ఐటీ సేవలను అంతం చేయలేదు, కేవలం పనిచేసే విధానాన్ని మాత్రమే మార్చాయి. ఇప్పుడు ఏఐ కూడా అదే పాత్ర పోషిస్తుందని, అందుబాటులో ఉన్న బడ్జెట్‌లతోనే కంపెనీలు మరిన్ని ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ఏఐ ఉపయోగపడుతుందని విశ్లేషించింది. పాత లెగాసీ సిస్టమ్‌లను ఆధునికీకరించడం, సాస్ (సాఫ్ట్‌వేర్) అప్లికేషన్‌లను మార్చడం, ఏఐ ఏజెంట్లను నిర్మించడం, ఏఐ సిస్టమ్‌లలో విశ్వసనీయతను కల్పించడం వంటి అనేక కొత్త రంగాల్లో ఐటీ సేవల అవసరం పెరుగుతుందని జేపీ మోర్గాన్ పేర్కొంది. టెక్ ప్రపంచంలో ఐటీ కంపెనీల పాత్రను 'ప్లంబర్ల'తో పోల్చింది. క్లిష్టమైన వ్యవస్థలను సజావుగా నడిపించడంలో వాటి పాత్ర అత్యంత కీలకమని అభివర్ణించింది. కేవలం ఏఐ భయాలతో ఐటీ స్టాక్స్ బలహీనపడటం సరికాదని, పెట్టుబడిదారుల ఆందోళనలు వాస్తవ దూరమని నివేదిక స్పష్టం చేసింది.

## మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై కేటీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు

హైదరాబాద్: తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తనదైన శైలిలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ 30కి పైగా మున్సిపాలిటీలను కైవసం చేసుకుంటుందని తాము అంచనా వేశామని... కానీ తుది ఫలితాల్లో ఆ సంఖ్య కొంత మేర తగ్గిందని ఆయన తెలిపారు. ఇదే సమయంలో కాంగ్రెస్ పార్టీపై కూడా ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అధికార కాంగ్రెస్ పార్టీకి కూడా ఆశించిన స్థాయిలో ఫలితాలు రాలేదని అన్నారు. హంగ్ ఫలితాలు వచ్చిన మున్సిపాలిటీల్లో పరిస్థితి తమకు అనుకూలంగా ఉందని కేటీఆర్ చెప్పారు. చైర్మన్ పీఠాలను దక్కించుకోవడంలో కీలకమైన ఎక్స్ అఫీషియో ఓట్ల విషయంలో ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులతో చర్చించామని తెలిపారు. తమ పార్టీకి ప్రజాప్రతినిధులు ఉన్న ప్రతి చోటా కచ్చితంగా పట్టు సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ గాలిలో మేడలు కట్టిందని, కానీ క్షేత్ర స్థాయిలో ప్రజలు వారికి ఆశించినన్ని మున్సిపాలిటీలను ఇవ్వలేదని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఇదే సమయంలో ఆయన బీజేపీపై సెటైర్లు వేశారు. నిజామాబాద్, కరీంనగర్ వంటి ఒకటి రెండు ప్రాంతాల్లో మినహా ఆ పార్టీ ప్రభావం ఎక్కడా కనిపించలేదని అన్నారు.

## శివతత్వ చీరలు ధరించి సీఎం చంద్రబాబును కలిసిన మహిళా ప్రజాప్రతినిధులు...

అమరావతి: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల వేళ ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. రేపటి మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని, కూటమి ప్రభుత్వానికి చెందిన మహిళా మంత్రులు, ఎమ్మెల్యేలు శివతత్వానికి ప్రతీకగా ఉన్న చీరలను ధరించి సభకు హాజరయ్యారు. బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం వీరంతా ముఖ్యమంత్రి చంద్రబాబును ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఒకే రకమైన వస్త్రధారణతో అసెంబ్లీకి విచ్చేసిన మహిళా ప్రజాప్రతినిధులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో మంత్రులు వంగలపూడి అనిత, గుమ్మిడి సంధ్యారాణి, ఎస్. సవితతో పాటు ఇతర మహిళా ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ మహిళా నేతలు ఈ విధంగా ప్రత్యేకతను చాటడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం, అసెంబ్లీ లాబీల్లో ఈ మహిళా ప్రజాప్రతినిధులు స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణలను కూడా కలిసి మాట్లాడారు. దీంతో శాసనసభ ప్రాంగణంలో సందడి వాతావరణం కనిపించింది.

## 2027 జూన్ నాటికి పోలవరం ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తాం

మొదటి పేజి తరువాయి

ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. ఏటా 3,500 టీఎంసీల గోదావరి వరద నీరు సముద్రంలోకి వృథాగా పోతోందని, అందులోంచి 200 టీఎంసీల నీటిని నల్లమలసాగర్‌కు తరలించాలని ప్రభుత్వం యోచిస్తోందని తెలిపారు. తెలుగు రాష్ట్రాలు నీటిని పొదుపుగా వాడుకోవాలని, ఈ ప్రాజెక్టుకు అడ్డుపడటం సరైన పద్ధతి కాదని హితవు పలికారు. 2027 జూన్ నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తిచేసి జాతికి అంకితం చేస్తామని చంద్రబాబు ప్రకటించారు. మూడేళ్లలో ఉత్తరాంధ్రలోని అన్ని ప్రాజెక్టులను పూర్తిచేస్తామని, పోలవరాన్ని వంశధారతో అనుసంధానిస్తామని హామీ ఇచ్చారు. గడిచిన 20 నెల్లలో తమ సంకీర్ణ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమంలో గణనీయమైన ప్రగతి సాధించిందని, ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుందని వివరించారు. గత ప్రభుత్వ తప్పిదాల వల్ల ఎదురైన ఇబ్బందులను అధిగమించిన తీరును, అభివృద్ధిని అడ్డుకోవడానికి జరుగుతున్న కుట్రలను సభలో ప్రస్తావించారు. రాష్ట్ర పునర్నిర్మాణం కోసం టీడీపీ, బీజేపీ, జనసేన కలిసికట్టుగా పనిచేస్తున్నాయని సీఎం తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో జరిగిన విధ్వంసంపై ఏడు శ్వేతపత్రాలు విడుదల చేశామన్నారు. పెట్టుబడుల ఆకర్షణలో ఏపీ ముందుందని, గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్ సంస్థలు విశాఖకు వస్తున్నాయని చెప్పారు. అనకాపల్లిలో ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్, రామాయపట్నం వద్ద రూ.70,000 కోట్లతో బీపీసీఎల్ రిఫైనరీ ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్న హామీని కచ్చితంగా నెరవేరుస్తామని చంద్రబాబు భరోసా ఇచ్చారు. ప్రజారోగ్య సేవలను మెరుగుపరిచేందుకు 'సంజీవని' ప్రాజెక్టును తీసుకొస్తున్నామని, ఇందులో భాగంగా గేట్స్ ఫౌండేషన్ సహకారంతో డిజిటల్ హెల్త్ రికార్డులు రూపొందిస్తామని తెలిపారు. ఈ నెల 16న బిల్ గేట్స్ రాష్ట్ర పర్యటనకు రానున్నారని ముఖ్యమంత్రి వెల్లడించారు.

## క్యాన్సర్ రోగులకు కేంద్రం ఉపశమనం... ఇక జిల్లా ఆసుపత్రుల్లో కీమోథెరపీ సేవలు

ఢిల్లీ: క్యాన్సర్ రోగులకు కేంద్ర ప్రభుత్వం భారీ ఊరట కల్పించింది. దేశవ్యాప్తంగా జిల్లా ఆసుపత్రుల్లో డే కేర్ క్యాన్సర్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. రాబోయే మూడేళ్లలో ఈ కేంద్రాలను నెలకొల్పనుండగా, 2025-26 ఆర్థిక సంవత్సరంలోనే 200 కేంద్రాలను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ నిర్ణయంతో కీమోథెరపీ వంటి కీలక చికిత్సలు రోగుల నివాస ప్రాంతాలకు దగ్గరగా అందుబాటులోకి రానున్నాయి. క్యాన్సర్ చికిత్స కోసం రోగులు నెలల తరబడి ఎన్నోసార్లు ఆసుపత్రులకు వెళ్లాల్సి ఉంటుంది. ముఖ్యంగా గ్రామీణ, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల ప్రజలు కీమోథెరపీ కోసం నగరాల్లోని పెద్ద ఆసుపత్రులకు ప్రయాణించడం శారీరకంగా, ఆర్థికంగా పెనుభారంగా మారుతోంది. ప్రయాణం, బస, ఆహారం, రోజువారీ వేతనం కోల్పోవడం వంటి ఖర్చులు కుటుంబాలను కుంగదీస్తున్నాయి. కీమోథెరపీ తీసుకునే రోగులు బలహీనంగా ఉండటంతో, వారికి సహాయకులు తోడుగా వెళ్లాల్సి రావడం అదనపు భారం. ఈ ఇబ్బందులను దూరం చేసేందుకే ప్రభుత్వం జిల్లాస్థాయిలో ఈ డే కేర్ కేంద్రాలను ప్రారంభిస్తోంది. ఈ కేంద్రాల ఏర్పాటుకు ముందు ప్రభుత్వం రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలతో కలిసి లోటుపాట్లపై అధ్యయనం చేసింది. క్యాన్సర్ కేసుల సంఖ్య, రోగుల భారం, మౌలిక సదుపాయాల లభ్యత ఆధారంగా జిల్లాలను ఎంపిక చేశారు. ఎంపికైన జిల్లాల్లోని వైద్యులు, నర్సులకు ప్రభుత్వ వైద్య కళాశాలలు, ప్రాంతీయ క్యాన్సర్ కేంద్రాల్లో 4 నుంచి 6 వారాల పాటు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. కీమోథెరపీ మందుల మోతాదు, దుష్ప్రభావాల నిర్వహణ, అత్యవసర పరిస్థితులు ఎదుర్కోవడం, మందుల భద్రత వంటి అంశాల్లో వారికి శిక్షణనిచ్చారు. ఈ కేంద్రాల ద్వారా అవసరమైన కీమోథెరపీ మందులను ఉచితంగా అందించనున్నారు. క్యాన్సర్ చికిత్సలో మందుల ఖర్చు అధికంగా ఉండే నేపథ్యంలో ఈ నిర్ణయం రోగులపై ఆర్థిక భారాన్ని గణనీయంగా తగ్గిస్తుంది. మందుల కొరత లేకుండా చూసేందుకు ప్రభుత్వం సరఫరా వ్యవస్థను కూడా బలోపేతం చేస్తోంది.

## రాజకీయ విరాళాల్లో బీజేపీకి రూ. 3,157 కోట్లు, కాంగ్రెస్‌కు రూ. 298 కోట్లు

ఢిల్లీ: 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఎలక్టోరల్ ట్రస్టుల ద్వారా రాజకీయ పార్టీలకు అందిన విరాళాల్లో అధికార భారతీయ జనతా పార్టీ (బీజేపీ) సింహభాగం దక్కించుకుంది. మొత్తం నిధుల్లో ఏకంగా 82.52 శాతం వాటాను కమలం పార్టీయే పొందగా, మిగిలిన పార్టీలు చాలా వెనుకబడ్డాయి. అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ విడుదల చేసిన తాజా నివేదిక ఈ సంచలన వివరాలను వెల్లడించింది. ఏడీఆర్ నివేదిక ప్రకారం 2024-25లో ఎలక్టోరల్ ట్రస్టులు వివిధ రాజకీయ పార్టీలకు కలిపి మొత్తం రూ. 3,826.35 కోట్లను పంపిణీ చేశాయి. ఇందులో బీజేపీ ఒక్కదానికే రూ. 3,157.65 కోట్లు అందాయి. ఇదే సమయంలో ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీకి కేవలం రూ. 298.78 కోట్లు (7.81 శాతం), తృణమూల్ కాంగ్రెస్‌కు రూ. 102 కోట్లు (2.67 శాతం) మాత్రమే లభించాయి. మిగిలిన 19 పార్టీలకు కలిపి రూ. 267.92 కోట్లు అందాయి. విరాళాలు అందించిన కార్పొరేట్ సంస్థల్లో ఎలివేటెడ్ అవెన్యూ రియాల్టీ ఎల్ఎల్‌పీ రూ. 500 కోట్లతో అగ్రస్థానంలో నిలిచింది. ఆ తర్వాత టాటా సన్స్ (రూ. 308 కోట్లు), టీసీఎస్ (రూ. 217 కోట్లు), మేఘా ఇంజినీరింగ్ (రూ. 175 కోట్లు) ఉన్నాయి. రాష్ట్రాల వారీగా చూస్తే మహారాష్ట్ర నుంచి అత్యధికంగా రూ. 1,225 కోట్లు రాగా, తెలంగాణ నుంచి రూ. 358 కోట్లు అందడం గమనార్హం. దేశంలో మొత్తం 20 రిజిస్టర్డ్ ఎలక్టోరల్ ట్రస్టులు ఉండగా, కేవలం 10 ట్రస్టులు మాత్రమే తమ విరాళాల వివరాలను సమర్పించాయి. ఇంకో 5 ట్రస్టులు తమకు విరాళాలే రాలేదని తెలిపాయి. మరో 5 ట్రస్టుల నివేదికల గడువు ముగిసినా ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో అందుబాటులో లేవని ఏడీఆర్ తన విశ్లేషణలో పేర్కొంది. ఈ లెక్కలు కూడా బయటకు వస్తే విరాళాల మొత్తం మరింత పెరిగే అవకాశం ఉంది.

## ఆ ముగ్గురి పేర్లు పదిసార్లు చదివారు...

మొదటి పేజి తరువాయి.

ఆత్మస్తుతి... పరనింద అన్నట్టు బడ్జెట్ ప్రసంగం సాగిందని విమర్శించారు. ఇది అంకెల గారడీతో కూడిన పసలేని బడ్జెట్ అని, ఇందులో చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్ పేర్లను పదిసార్లు ప్రస్తావించడం తప్ప ప్రజలకు మేలు చేసే అంశాలు ఏవీ లేవని ఆయన దుయ్యబట్టారు. ఈ బడ్జెట్ ప్రజల్లో ఉన్న కొద్దిపాటి ధైర్యాన్ని, స్థైర్యాన్ని కూడా దెబ్బతీసిందని, ఇది మోసపూరిత పత్రమని ఆయన అభివర్ణించారు. బడ్జెట్‌పై జరిగిన చర్చలో బొత్స మాట్లాడుతూ, ప్రతి రంగంలోనూ ప్రభుత్వం ప్రజలను వంచిస్తోందని ఆరోపించారు. మహిళా సాధికారతపై ప్రభుత్వం చేస్తున్న ప్రచారాన్ని బొత్స తీవ్రంగా తప్పుపట్టారు. ప్రతి ఇంట్లో ఒక మహిళను పారిశ్రామికవేత్తగా తయారు చేస్తామనడం హాస్యాస్పదంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. "గతంలో డ్వాక్రా సంఘాలను బలోపేతం చేసి, వారిలో పారిశ్రామిక స్ఫూర్తిని నింపడానికి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పావలా వడ్డీ పథకాన్ని తెచ్చారు. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు సున్నా వడ్డీని అమలు చేశాయి. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఒక్కరోజు కూడా ఆలస్యం లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకే సున్నా వడ్డీ డబ్బులు జమ అయ్యేవి. కానీ ఈ ప్రభుత్వం వచ్చి 19 నెలలైనా ఆ సున్నా వడ్డీ పథకం ఏమైందో తెలియదు. బడ్జెట్‌లో దానికి కేటాయింపులు లేవు. ఎలాంటి ఆర్థిక చేయూత లేకుండా మహిళలను పారిశ్రామికవేత్తలుగా ఎలా మారుస్తారో చంద్రబాబు చెప్పాలి. ఇది మహిళలను మోసం చేయడం కాదా?" అని బొత్స ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. గ్రామీణాభివృద్ధి, ఉపాధి హామీ పథకం నిధుల కేటాయింపులోనూ ప్రభుత్వం కోత పెట్టిందని బొత్స ఆరోపించారు. "గతంలో ఉపాధి హామీ పథకం కింద 100 శాతం నిధులను కేంద్రమే భరించేది. ఇప్పుడు కేంద్రం నిబంధనలు మార్చి మెటీరియల్, లేబర్ కాంపోనెంట్లలో 40 శాతం వాటాను రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలని చెప్పింది. గత ప్రభుత్వాల హయాంలో ఏటా సగటున రూ. 5,000 కోట్లు ఈ పథకం కింద ఖర్చు చేసేవారు. ప్రస్తుత నిబంధనల ప్రకారం రాష్ట్రం కనీసం రూ. 2,000 కోట్లు కేటాయించాలి. కానీ బడ్జెట్‌లో కేవలం రూ. 500 కోట్లు మాత్రమే చూపించారు. మిగిలిన బ్యాలెన్స్ సంగతేంటి? అంటే ఈ పథకాన్ని కూడా నీరుగార్చబోతున్నారా?" అని ఆయన నిలదీశారు. రాష్ట్ర అప్పుల విషయంలోనూ ప్రభుత్వం వాస్తవాలను వక్రీకరిస్తోందని బొత్స ఆరోపించారు. రాష్ట్ర విభజన నుంచి వారసత్వంగా రూ. 9.46 లక్షల కోట్ల అప్పులు వచ్చాయని చెప్పడం సత్యదూరమని అన్నారు. "మా ఐదేళ్ల పాలనలో కార్పొరేషన్లతో కలిపి మేం చేసిన అప్పు కేవలం రూ. 3 లక్షల కోట్లు మాత్రమే. అంతకుముందున్న టీడీపీ ప్రభుత్వం రూ. 2.30 లక్షల కోట్ల అప్పు చేసింది. వాస్తవాలు ఇలా ఉంటే, అప్పుల భారాన్ని మాపై నెట్టే ప్రయత్నం చేస్తున్నారు" అని బొత్స వివరించారు. ఈ బడ్జెట్‌లో కేవలం ప్రగల్భాలు తప్ప, నిర్దిష్ట కేటాయింపులు, ప్రజలకు భరోసా ఇచ్చే అంశాలు ఏవీ లేవని విమర్శించారు.

## రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం లక్ష్యంతో బడ్జెట్ రూపొందించాం

అమరావతి: 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను ఏపీ శాసనసభలో రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. రూ. 3,32,205 కోట్లతో బడ్జెట్ ను ప్రవేశపెడుతున్నట్టు ఆర్థిక మంత్రి తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిని, ప్రజా సంక్షేమాన్ని జోడెద్దుల బండిలా పరుగులు పెట్టించాలనే సంకల్పంతో ఈ బడ్జెట్ ను రూపొందించామని చెప్పారు.

బడ్జెట్ వివరాలు... మొత్తం బడ్జెట్ - రూ.3,32,205 కోట్లు, రెవెన్యూ వ్యయం - రూ.2,56,143 కోట్లు, రెవెన్యూ లోటు - రూ.22,002 కోట్లు , మూలధన వ్యయం - రూ.53,915 కోట్లు, ద్రవ్య లోటు - రూ.75,868 కోట్లు, సర్దుబాటు నిధి - రూ.1,500 కోట్లు , రాజధాని అమరావతి నిర్మాణానికి - రూ.6,000 కోట్లు, విశాఖ ఆర్థిక ప్రాంతానికి (ఈ ఆర్థిక ప్రాంతం పరిధిలోకి పది జిల్లాలు) - రూ.28,000 కోట్లు , రోడ్లు, పోర్టు, ఎయిర్‌పోర్టులకు - రూ.13,546 కోట్లు, విద్యుత్ రంగానికి - రూ.13,934 కోట్లు , పరిశ్రమలకు - రూ.3,161 కోట్లు, ఎన్టీఆర్ వైద్య సేవకు - రూ.4,000 కోట్లు, జల్ జీవన్‌కు - రూ.4,000 కోట్లు, రాయలసీమ గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌కు - రూ.30,000 కోట్లు ,వీబీ జీ రామ్ జీకి - రూ.8,365 కోట్లు, గృహ నిర్మాణ రంగానికి - రూ.5,451 కోట్లు, స్వచ్ఛ భారత్ మిషన్‌కు - రూ.1,037 కోట్లు, తల్లికి వందనంకు - రూ. 9,668 కోట్లు, మహిళా, శిశు సంక్షేమానికి - రూ. 4,581 కోట్లు, సాగు నీటి ప్రాజెక్టులకు - రూ. 9,906 కోట్లు, రాష్ట్రీయ కృషి వికాస్ యోజనకు - రూ. 1,927 కోట్లు, అన్నదాత సుఖీభవకు - రూ. 6,600 కోట్లు, స్కిల్ డెవలప్‌మెంట్ కు - రూ. 1,232 కోట్లు, యూత్ అండ్ స్పోర్ట్స్‌కు - రూ. 438 కోట్లు , మనబడి- మన భవిష్యత్ పథకానికి - రూ. 1,500 కోట్లు, పీఎం స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియాకు - రూ. 707 కోట్లు, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర పథకానికి - రూ. 654 కోట్లు, స్కాలర్‌షిప్ లకు - రూ. 3,836 కోట్లు, సమగ్ర శిక్షణకు - రూ. 2,946 కోట్లు, ఉన్నత విద్యకు - రూ. 2,566 కోట్లు, పాఠశాల విద్యకు - రూ. 32,308 కోట్లు, వైద్య ఆరోగ్య శాఖకు - రూ. 19,306 కోట్లు, డొక్క సీతమ్మ మధ్యాహ్న భోజన పథకానికి - రూ. 2,161 కోట్లు, మత్స్యకారులకు - రూ. 260 కోట్లు, పోలవరం ప్రాజెక్టుకు - రూ. 6,105 కోట్లు, ధరల స్థిరీకరణ నిధి - రూ. 500 కోట్లు.

## తెలంగాణ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తాం

హైదరాబాద్: తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంతోషాన్ని వ్యక్తం చేశారు. కవిత మద్దతుదారులు పలు ప్రాంతాల్లో విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, ఆమె జాతీయ మీడియాతో మాట్లాడుతూ... భవిష్యత్తులో తాము ఒక రాజకీయ పార్టీగా అవతరించబోతున్నామనే విషయాన్ని ఇప్పటికే ప్రకటించామని తెలిపారు. తమ పార్టీని అధికారికంగా ప్రకటించక ముందే... మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేద్దామని చివరి నిమిషంలో తమ కార్యకర్తలు కోరారని... వారి కోరిక మేరకు తాము ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ గుర్తుపై ఎన్నికల బరిలోకి దిగామని వెల్లడించారు. సొంత పార్టీ తరఫున పోటీ చేయకపోయినప్పటికీ... తెలంగాణ ప్రజలు తమను మంచి ఫలితాలతో ఆదరించారని తెలిపారు. ఎన్నికల్లో తాము ఒక మున్సిపాలిటీని కైవసం చేసుకున్నామని, మరో మున్సిపాలిటీలో వైస్ చైర్మన్ పదవిని దక్కించుకోబోతున్నామని కవిత చెప్పారు. మరో 40 చోట్ల తమ కార్యకర్తలు దాదాపుగా గెలుపు అంచుల వరకు వచ్చారని అన్నారు. ఈ ఎన్నికల ఫలితాలు తమ పార్టీ భవిష్యత్తుపై భరోసాను కల్పించాయని చెప్పారు. అహంకారం లేని, అత్యంత పారదర్శకమైన రాజకీయాలను అందిస్తామని తాము పదేపదే చెబుతున్నామని... ప్రజలు తమను విశ్వసించారని తెలిపారు. భవిష్యత్తులో కూడా తమకు ప్రజల మద్దతు ఇలాగే కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాజకీయాల్లో తాము ప్రధాన భూమికను పోషిస్తామని తెలిపారు.

## మా రెండేళ్ల పాలనకు ఈ ఫలితాలే నిదర్శనం

మొదటి పేజి తరువాయి

తమ ప్రజా ప్రభుత్వ పాలనకు, పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమానికి, ప్రపంచస్థాయి ప్రణాళికలతో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఈ తీర్పు ద్వారా ప్రజలు సంపూర్ణ ఆమోదం తెలిపారని ఆయన శుక్రవారం పేర్కొన్నారు. రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లకు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. వెలువడిన ఫలితాల ప్రకారం, 116 మున్సిపాలిటీలకు గాను 64 చోట్ల కాంగ్రెస్ జెండా ఎగురవేసింది. అలాగే 7 కార్పొరేషన్లలో 3 చోట్ల స్పష్టమైన మెజారిటీ సాధించగా, మరో కార్పొరేషన్‌లో ఆధిక్యంలో కొనసాగుతోంది. ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాని మరో 38 మున్సిపాలిటీలలో కూడా పీఠాలను కైవసం చేసుకునేందుకు అధికార కాంగ్రెస్ పార్టీ ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఈ చారిత్రక విజయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'ఎక్స్' వేదికగా స్పందించారు. "లక్షలాది మంది కాంగ్రెస్ కార్యకర్తల అవిశ్రాంత శ్రమకు దక్కిన ఫలితమే ఈ విజయం. పార్టీ పట్ల వారికి ఉన్న అపారమైన అభిమానానికి ఇది నిలువుటద్దం. పార్టీ జెండాను మోసి, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లిన ప్రతి కార్యకర్తకు ఈ విజయాన్ని అంకితం చేస్తున్నాను" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. ఈ గెలుపు తమ బాధ్యతను మరింత పెంచిందని సీఎం అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి, పారదర్శక పాలనకు తాము పునరంకితం అవుతున్నామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఎన్నికల్లో ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని ప్రతి మున్సిపాలిటీని, ప్రతి కార్పొరేషన్‌ను అభివృద్ధి పథంలో నడిపించి చూపిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ ఫలితాలు ప్రభుత్వ పనితీరుకు ప్రజలు ఇచ్చిన సానుకూల తీర్పుగా రాజకీయ విశ్లేషకులు అభివర్ణిస్తున్నారు.

## తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై రాహుల్ గాంధీ స్పందన

మొదటి పేజి తరువాయి

'ఎక్స్' వేదికగా స్పందిస్తూ.. ఈ విజయం కాంగ్రెస్ కార్యకర్తలు, తెలంగాణ ప్రజలదని పేర్కొన్నారు. ప్రతి కుటుంబానికీ అభివృద్ధి ఫలాలు అందించాలనే తమ 'ప్రజల తెలంగాణ' లక్ష్యం స్థిరంగా ఉంటుందని హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలకు గాను కాంగ్రెస్ పార్టీ 64 చోట్ల జయకేతనం ఎగురవేసింది. అలాగే 7 కార్పొరేషన్లలో మూడింటిని కైవసం చేసుకుంది. మంచాల, రామగుండం, నల్గొండ కార్పొరేషన్లు హస్తం ఖాతాలో చేరాయి. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ కేవలం 13 మున్సిపాలిటీలు, 3 కార్పొరేషన్లతో సరిపెట్టుకుంది. మరో 38 మున్సిపాలిటీల్లో ఏ పార్టీకీ స్పష్టమైన ఆధిక్యం లభించలేదు. దీంతో ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్‌పర్సన్ ఎన్నికల కోసం స్వతంత్రులు, చిన్న పార్టీల మద్దతు కూడగట్టేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. 2020లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో అప్పటి టీఆర్ఎస్ (ప్రస్తుత బీఆర్ఎస్) 100కు పైగా స్థానిక సంస్థలను గెలుచుకోగా, ఈసారి ఆ పార్టీ పనితీరు గణనీయంగా తగ్గింది. ఇక బీజేపీ సొంతంగా ఒక్క మున్సిపాలిటీని గెలవనప్పటికీ, తమ ఎంపీ స్థానాలైన కరీంనగర్, నిజామాబాద్ కార్పొరేషన్లలో అతిపెద్ద పార్టీగా అవతరించింది. మొత్తం 2,582 మున్సిపల్ వార్డులకు గాను కాంగ్రెస్ 1,347, బీఆర్ఎస్ 717, బీజేపీ 261 వార్డులను గెలుచుకున్నాయి. బుధవారం జరిగిన ఈ ఎన్నికల్లో 73 శాతానికి పైగా పోలింగ్ నమోదు కాగా, శుక్రవారం ఓట్ల లెక్కింపు ప్రక్రియను పూర్తిచేశారు.

## కుట్రలు చేస్తే... మీ అందరినీ రాజకీయ సమాధి చేస్తా

హైదరాబాద్: కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం మూడు పార్టీలు ఒకటేనని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ విమర్శించారు. ఆ మూడు పార్టీలకు ప్రేమికుల రోజు శుభాకాంక్షలు అని వ్యగ్యంగా అన్నారు.

కరీంనగర్ లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నాయని మండిపడ్డారు. కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీకి ఎక్కువ స్థానాలు వచ్చినప్పటికీ... మేయర్ పీఠం దక్కించుకుంటామని కాంగ్రెస్, బీఆర్ఎస్ చెబుతున్నాయని... ఏ విధంగా దక్కించుకుంటాయో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ రెండు పార్టీలు ఒకటే అనే విషయం కరీంనగర్ వేదికగా బయటపడుతోందని చెప్పారు. కరీంనగర్ మేయర్ పీఠం తమదేనని బండి సంజయ్ అన్నారు. ఈ విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ కుట్రలు చేస్తే... కరీంనగర్ నుంచే యుద్ధాన్ని ప్రారంభిస్తానని హెచ్చరించారు. వారందరినీ రాజకీయ సమాధి చేస్తానని సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. బీజేపీ కార్యకర్తల శక్తి, దమ్ము మీకు తెలియదు అని అన్నారు. కరీంనగర్ కార్పొరేషన్లో బీజేపీకి కేవలం 13 సీట్లే వస్తాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇంటెలిజెన్స్ విభాగం నివేదిక ఇచ్చిందని సంజయ్ తెలిపారు. అందుకే, ఈ విజయాన్ని ఇంటెలిజెన్స్ కే అంకితమిస్తున్నామని అన్నారు. మేయర్ పదవి కోసం గుంటనక్కలన్నీ ఏకమయ్యాయని మండిపడ్డారు. బీజేపీ సింహమని, సింగిల్ గానే వస్తుందని చెప్పారు. మరోవైపు, కరీంనగర్ కార్పొరేషన్లో మొత్తం 66 డివిజన్లు ఉండగా... బీజేపీ 30 డివిజన్లలో జయకేతనం ఎగురవేసింది. కాంగ్రెస్ 14, బీఆర్ఎస్ 9 స్థానాలకే పరిమితమయ్యాయి. ఈ నెల 16న కార్పొరేటర్ల ప్రమాణస్వీకారం ఉంటుంది.

## ఇది ట్రైలర్ మాత్రమే.. అసలు సినిమా ముందుంది

### బీఆర్ఎస్ పార్టీకి కవిత హెచ్చరిక

హైదరాబాద్: తమ సంస్థ రాజకీయ పార్టీగా మారబోతుందని ప్రకటించగానే బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారు తమను ట్రోలింగ్ చేశారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. కానీ తమను లక్ష్యంగా చేసుకున్న వారికి ఒకటే విషయం చెబుతున్నానని, ఇది కేవలం ట్రైలర్ మాత్రమేనని, అసలు సినిమా ముందుందని హెచ్చరించారు. ఇప్పుడే తొందరపడి మాట జారవద్దని, తమపై కారుకూతలు కూయవద్దని బీఆర్ఎస్ వారిని హెచ్చరించారు. ఇప్పటికైనా మీ తప్పులను సరిదిద్దుకోవాలని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు వారు ఉద్యమకారులను కూడా పట్టించుకోలేదని ఆరోపించారు. జూబ్లీహిల్స్‌లోని జాగృతి కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ, గతంలో 90 శాతం మున్సిపాలిటీలను గెలుచుకున్న బీఆర్ఎస్ ఈసారి 16 స్థానాలకే పరిమితమైందని కవిత గుర్తు చేశారు. ప్రజల మద్దతును ఎందుకు కోల్పోయామో బీఆర్ఎస్ ఆలోచించాలని సూచించారు. ఉత్తర తెలంగాణలో బీజేపీ గెలుపు కోసం బీఆర్ఎస్ పనిచేసిందని కవిత ఆరోపించారు. ఆ రెండు పార్టీల పొత్తుకు ఇది తొలి మెట్టు అన్నారు. కాంగ్రెస్ పార్టీతో మిలాఖత్ అయిన సీపీఐకి కొత్తగూడంలో బీఆర్ఎస్ పార్టీ మద్దతివ్వడం విడ్డూరంగా ఉందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కేసీఆర్‌పై సాంబశివరావు చేసిన ఆరోపణలను అంగీకరిస్తున్నారా అని బీఆర్ఎస్‌ను ప్రశ్నించారు. తెలంగాణలో ప్రత్యామ్నాయం లేకపోవడం వల్లే కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఓటు వేశారని అన్నారు. ఆ లోటును తెలంగాణ జాగృతి భర్తీ చేస్తుందని కవిత పేర్కొన్నారు. బీజేపీ కరీంనగర్‌లో తప్ప ఎక్కడా గెలవలేదని ఎద్దేవా చేశారు. బండి సంజయ్ రూ.30 కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. తమకు 17 స్థానాలు రావడమే చాలా ఎక్కువ అన్నట్లుగా కేటీఆర్ మాట్లాడటం విచిత్రమని కవిత అన్నారు. గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిబంధనలను ఉల్లంఘించారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని సూచించారు. జాగృతి రాజకీయ పార్టీగా మారబోతుందని ప్రకటించిన తర్వాత తమ పార్టీకి చెందిన నాయకులు మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించారని అన్నారు. తక్కువ సమయంలోనే ప్రజలు తమను ఆదరించారని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణ జాగృతి, ఆలిండియా ఫార్వార్డ్ బ్లాక్ కలిసి పోటీ చేసి అద్భుత విజయాన్ని సాధించాయని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో తాము 40 వార్డులు గెలుచుకున్నామని అన్నారు. అధికారికంగా 33 స్థానాల్లో తమ అభ్యర్థులు విజయం సాధించారని, మరో 7చోట్ల సాంకేతిక కారణాల వల్ల స్వతంత్రులుగా గెలిచారని వెల్లడించారు. ముఖ్యంగా వడ్డేపల్లి మున్సిపాలిటీలో తమకు స్పష్టమైన మెజారిటీ వచ్చిందని కవిత వెల్లడించారు. తమ విజయంలో తెలంగాణ జాగృతి ప్రమేయం లేదని ఏఐఎఫ్‌బీ నాయకుడు వడ్డేపల్లి శ్రీనివాసులు నిన్న ప్రకటించారు. అయితే ఈరోజు కవిత ఆలిండియా ఫార్వార్డ్ బ్లాక్ రాష్ట్ర కార్యదర్శి అంబటి బోజిరెడ్డి, హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్‌లతో కలిసి మీడియా సమావేశం నిర్వహించడం గమనార్హం. వడ్డేపల్లి మున్సిపాలిటీలో తెలంగాణ జాగృతి, ఏఐఎఫ్‌బీ కలిసి కైవసం చేసుకున్నాయని కవిత స్పష్టం చేశారు.

## ప్రస్తుత పరిస్థితుల్లో మెరుగైన బడ్జెట్ ఇది

మొదటి పేజి తరువాయి

వైకాపా విధ్వంసం నుంచి కోలుకోవడానికి ఇంకా సమయం పడుతుందని చెప్పారు. రాష్ట్ర బడ్జెట్‌పై ఆయన స్పందిస్తూ.. ఇబ్బందులు అధిగమించి ఇప్పుడిప్పుడే ట్రాక్ ఎక్కుతున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో సమస్యలు ఇంకా చాలా ఉన్నాయని చెప్పారు. "ఆదాయం తక్కువ - ఖర్చులు ఎక్కువ అనేది వారసత్వంగా వచ్చింది. కేంద్ర సహకారంతో మేనేజ్ చేసుకుంటూ వస్తున్నాం. వ్యవసాయం, సేవారంగాల నుంచి ఎక్కువ ఆదాయం రావాలి. రెండుమూడేళ్లలో అమరావతికి ఒక రూపు వస్తుంది. అక్కడి రోడ్లను జాతీయ రహదారికి అనుసంధానిస్తున్నాం. అమరావతికి రాకపోకలు పెరిగి ఆదాయమూ వస్తుంది. అమరావతికి పశ్చిమ బైపాస్‌తో యాక్సెస్ పెరిగింది. ఇన్నర్, ఔటర్ రింగురోడ్డుతో మరింత పెరుగుతుంది. హార్టీకల్చర్ హబ్‌కు రూ.30వేల కోట్లు కేటాయించడం బాగుంది. రాయలసీమలో ఒకప్పుడు పశువులకు నీరు కూడా దొరికేది కాదు. 2014-19 మధ్య కూడా రెయిన్ గన్స్‌తో పంటలు కాపాడే పరిస్థితి ఉండేది. అప్పుడే హంద్రీనీవాను సీరియస్‌గా తీసుకున్నాం. రాయలసీమ ముఖచిత్రం మార్చింది మేమే. దేశంలోనే నాణ్యమైన పండ్లు రాయలసీమ నుంచి వస్తున్నాయి. ఇక్కడ పండే దానిమ్మకు మంచి డిమాండ్ ఉంది. ఎమ్మెల్యేలకు సీల్డ్ కవర్‌లో ఇచ్చే నివేదిక వారి పనితీరుకు నిలువుటద్దం. నేను గతంలో ఉన్నట్లు నిక్కచ్చిగానే ఉంటా. మారకపోతే వాళ్లకే నష్టం. మొత్తం 9 పారామీటర్లలో సర్వే చేయించి వారికి నివేదిక ఇస్తున్నా. వారికి తెలియని ఇంకొన్ని పారామీటర్లు కూడా నా వద్ద ఉన్నాయి. లోకేశ్ తన పని తాను చేస్తున్నాడు. నా పని నేను చేస్తున్నా. నేతలతో మానవీయ సంబంధం, మోటివేషన్.. భయం-భక్తిలా ఉండాలి. మంగళగిరి చీరలకు లోకేశ్ బాగా బ్రాండింగ్ కల్పిస్తున్నారు" అని చంద్రబాబు తెలిపారు.

## బల్దియా ఎన్నికలు జూన్‌లో?

హైదరాబాద్: రాష్ట్ర వ్యాప్తంగా పుర పోరు ఫలితాలతో జోష్‌లో ఉన్న అధికార కాంగ్రెస్.. మహా నగరంలోనూ వీలైనంత త్వరగా ఎన్నికలకు వెళ్లాలనే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. తద్వారా ఇదే ఊపుతో విజయం సాధించవచ్చనే ఆలోచన చేస్తున్నట్లు నగర కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. ఎంత తొందరగా ఎన్నికలు నిర్వహించాలనుకున్నా కనీసం ఐదారు నెలలు ఆగక తప్పని పరిస్థితులున్నాయి. అందుకు తగిన కారణాలున్నాయి. జీహెచ్ఎంసీ పాలకమండలి గడువు ముగియగానే, కొత్తగా రెండు మున్సిపల్ కార్పొరేషన్లు ఏర్పడటంతో అవి కుదురుకునేందుకు ఆర్నెల్లు పట్టవచ్చని అధికారులు భావిస్తున్నారు. ఎంత త్వరపడినా కనీసం మే నెల వరకైతే ఎన్నికలకు వెళ్లలేని పరిస్థితులున్నాయి. కాంగ్రెస్ ఎంత తొందర పడినా.. ఎన్నికల నిర్వహణకు ముందు ప్రీఎలక్షన్ పనులు పూర్తి చేయాల్సి ఉంది. అందుకు దాదాపు మూడు నెలలు పట్టనుంది. మహా నగరంలోని 300 వార్డులు మూడు కార్పొరేషన్లుగా మారడంతో.. తిరిగి వార్డు నంబర్లు మారనున్నాయి. ఈ ప్రక్రియ పూర్తయ్యాక వార్డుల వారీగా జనాభా, రిజర్వేషన్లు, తాజా ఓటరు జాబితా తదితర పనులు చేయాల్సి ఉంది. కొన్ని వార్డుల సరిహద్దులకు సంబంధించి మార్పు చేర్పులు జరిగే అవకాశాలు కూడా ఉంటాయని మున్సిపల్ నిపుణులు చెబుతున్నారు. ఇవన్నీ పూర్తిచేసి, ఎన్నికల నోటిఫికేషన్ నుంచి పోలింగ్ రోజు వరకు వివిధ అంశాలను బేరీజు వేస్తే ఎంత త్వరగా చేసినా మే ఆఖరు వరకు సమయం పడుతుంది. మరోవైపు.. కొత్త మున్సిపల్ కార్పొరేషన్లు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ), మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంసీఎం) బాలారిష్టాల్లో ఉన్నాయి. ఇంకా వాటి కార్యాలయాల పనులు, సిబ్బంది నియామకాలే పూర్తికాలేదు. చేయాల్సిన మౌలిక సదుపాయాల పనులు చాలా ఉన్నాయి. కొత్త కార్పొరేషన్లు జీతాలకు సైతం ప్రస్తుతం జీహెచ్ఎంసీ నిధులపైనే ఆధారపడ్డాయి. ఎన్నికలు ఆలస్యమయ్యేకొద్దీ, ప్రజలు ఆశించిన సదుపాయాలు అందుబాటులోకి రాక, వ్యతిరేకత పెరిగేందుకు అవకాశముంటుంది. త్వరితంగా ఎన్నికలు జరిగితే కనీసం చెప్పుకునేందుకు అవకాశం ఉంటుంది కనుక.. బహుశా జూన్‌లో నగరంలోని మూడు బల్దియాలకు సంబంధించిన ప్రకటన వెలువడవచ్చని పరిశీలకులు భావిస్తున్నారు. జూన్ రెండో వారం వరకు పాఠశాలలకు సెలవులుంటాయి. సాధ్యమైనంత వరకు ఆలోగా ఎన్నికలకు వెళ్లే యోచనలో అధికార పార్టీ ఉన్నట్లు తెలుస్తోంది.

## తెలంగాణలో రెండు చోట్ల గెలవడంపై స్పందించిన జనసేన పార్టీ

హైదరాబాద్: తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల్లో రెండు చోట్ల గెలవడం సంతోషకరమని, జీహెచ్ఎంసీ ఎన్నికల్లోనూ పోటీ చేస్తామని జనసేన పార్టీ తెలంగాణ విభాగం ప్రకటించింది. మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల ఫలితాల్లో జనసేన ఉనికిని చాటుకున్న విషయం తెలిసిందే. ఆ పార్టీ రెండు చోట్ల విజయం సాధించింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొంగునూరి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికలలో 330 పైగా అభ్యర్థులు పోటీలో నిలిచారని తెలిపారు. మంచిర్యాల్ కార్పొరేషన్‌లో 34వ డివిజన్ నుండి జనసేన కార్పొరేటర్ అభ్యర్థి అగ్గు సాగర్ 31 ఓట్ల మెజార్టీతో, సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మున్సిపాలిటీలో 14వ వార్డు నుండి 29 ఓట్ల మెజారిటీతో ఆరూరి విజయలక్ష్మి నాగేశ్వరరావు విజయం సాధించారని తెలిపారు. మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలలో పార్టీకి ఓటేసిన ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ ఎన్నికల కోసం పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు, వీర మహిళలు అందరూ ఎంతో కష్టపడి పనిచేశారని అన్నారు. తక్కువ సమయంలోనే పార్టీ గెలుపు కోసం ఎంతో శ్రమించిన వారందరికీ ఆయన పవన్ కల్యాణ్ తరఫున, రాష్ట్ర నాయకుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ పార్టీ ఇన్‌ఛార్జ్ నేమూరి శంకర్ గౌడ్ మాట్లాడుతూ, రెండు చోట్ల గెలవడం సంతోషకరమని అన్నారు. ఇదే స్ఫూర్తితో రాబోయే ఎన్నికల్లోనూ పోటీ చేస్తామని తెలిపారు. తెలంగాణ ఉద్యమం స్ఫూర్తితో పవన్ కల్యాణ్ పార్టీని స్థాపించారని పార్టీ రాష్ట్ర నాయకులు రాజలింగం అన్నారు. పవన్ కల్యాణ్ ఆశయాలను, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు. పార్టీని మరింత బలోపేతం చేస్తామని సీనియర్ నాయకుడు ఆర్కే సాగర్ అన్నారు. తెలంగాణలో జనసేన బోణీ కొట్టిందని మరో నాయకుడు ప్రేమ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో మరింత ఉత్సాహంగా పనిచేస్తామని అన్నారు.

## ఎమ్మెల్యే కు వినతిమిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ బీసీ మహిళ కి కేటాయించాలి

### బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్



మిర్యాలగూడ ఫిబ్రవరి 14 (లోకల్ గైడ్ తెలంగాణ )మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ జనరల్ మహిళకు రిజర్వు అయినా సందర్భంగా బీసీ మహిళలకు కేటాయించాలని కోరుతూ మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి కి వినతి పత్రం అందజేస్తున్న బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ పీఠం నేటి వరకు బీసీలకు దక్కకపోవడం బాధాకరం మిర్యాలగూడ నియోజకవర్గంలో అత్యధిక జనాభా కలిగిన బీసీలకు సముచిత స్థానం దక్కడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు కాబట్టి ఈసారి మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ పీఠం బీసీలకు కేటాయించాలని ఎమ్మెల్యే ని కోరడం జరిగిందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పోలగాని వెంకటేష్ గౌడ్, బోయపల్లి రవీందర్ గౌడ్, ఎర్రబెల్లి గంగాధర్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ గాబీసీ మహిళకు అవకాశం కల్పించాలి

### ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ని కలిసి విజ్ఞప్తి చేసిన...

### బీసీ జేఏసీ మిర్యాలగూడ పట్టణ అధ్యక్షులు.

### బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్



మిర్యాలగూడ ఫిబ్రవరి 14 (లోకల్ గైడ్, తెలంగాణ )మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ జనరల్ మహిళకు రిజర్వేషన్ అయినందున జనరల్ స్థానంలో బీసీ మహిళకు కేటాయించి బీసీలకు న్యాయం చేయాలని, గతంలో కూడా టిఆర్ఎస్ ప్రభుత్వం జనరల్ స్థానంలో అగ్రవర్ణాలకే మున్సిపల్ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ రెండింటిని అగ్రవర్ణాలకే కేటాయించి బీసీలను మోసం చేశారని కావున జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు న్యాయం జరగాలంటే బీసీలకే మున్సిపల్ చైర్మన్ ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాం, మిర్యాలగూడ మున్సిపల్ పరిధిలో 48 వార్డులలో సగానికి పైగా బీసీలు గెలుపొందారని కావున అ జనాభా దామాషా ప్రకారం బీసీలకు మున్సిపల్ చైర్మన్ ఇవ్వాల్సిందేనని విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు గత మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ప్రస్తుత ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బీసీలకు చైర్మన్ అవకాశం కల్పిస్తానని హామీ ఇచ్చారన్నారు.ఆ హామీని ఇప్పుడు నిలబెట్టుకోవాలన్నారు నలగొండ జిల్లాలో కేవలం ఒకే సామాజిక వర్గానికి చెందినవారు అన్ని పదవులు ఎమ్మెల్యే ఎంపీ మంత్రి పదవులు అనుభవిస్తున్నారని కనీసం చైర్మన్ లాంటి పదవులు అయినా బీసీలకు ఇచ్చి సామాజిక న్యాయం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో బిసి యువజన సంఘం పట్టణ కార్యదర్శి దోనేటి శేఖర్,బీసీ యువజన నాయకులు ఎస్పీ నాయుడు, రామకృష్ణ,నరేష్, రోహిత్,రవి, గోపాల్, వెంకటేష్, లవన్, క్రాంతి, శేఖర్, రమేష్, రాములు, సురేందర్,లక్ష్మీ,సుధా, అనురాధ, జ్యోతి,శ్వేత, రాధా, మహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల ఆత్మవిశ్వాసం, స్వయం ఉపాధి ,సామాజిక భాగస్వామి పెంపొందించటకు ఈ భవనాలు దోహదపడతాయి .

### నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం.





నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఫిబ్రవరి 14. (లోకల్ గైడ్ )కేతేపల్లి మండలంలోని ఇనుపాముల, బండపాలెం, కొండకిందిగూడెం గ్రామాల్లో నూతనంగా నిర్మించనున్న మహిళా సమాఖ్య సంఘ భవనాల నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గౌరవ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని శంకుస్థాపన చేశారు. మహిళా సంఘాల ఆత్మవిశ్వాసం, స్వయం ఉపాధి, సామాజిక భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు ఈ భవనాలు దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు.గ్రామాల్లో మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, మహిళా సమాఖ్య సంఘాలకు అన్ని విధాలా సహకారం అందిస్తామని ఎమ్మెల్యే వేముల వీరేశం హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వంగూరి వాచకం -నవరత్నాలు



1. కత్తులు దూసేవాడికైనా
విత్తులు వేసేవాడి మెతుకులే
ఎత్తులు వేసేవాడికైనా
పొత్తులు కలిపేసిన అతుకులే .

2.నీవు నవ్వినా ఏడ్చినా
వచ్చేది కంటనీరు
నన్ను నాటినా పూడ్చినా
ఇచ్చేది పంట చేను .

3.ఎంతో సాధించానని
అంతగా ఎగిసిపడతావు ఎందుకు
నింగికెగిసిన మేఘం
వంగి నేలపై
కొరియదా చివరకు.

4.కాకి రాకపోతే
లోకుల కూతలు
కాకి రాకతోనే
నోళ్లకు మూతలు.

5.కుంగుబాటుతో
లేనిదాన్ని
వల్లే వేస్తూ పడతావేల
బెంగ అందుబాటులో
ఉన్నదాన్ని అల్లుకుంటుంది
చూడు బీరతీగ .

7.పని చేసేవాడు
చేస్తాడు కొన్ని
పొరపాట్లు
పని చేయడు వాడు
చూస్తాడు కదా
పొరపాట్లు .

8.పన్నులు కట్టేవారు
అవుతున్నారు ఆపన్నులు
పన్నులు ఎగ్గొట్టేవారు
అవుతున్నారు సంపన్నులు .

9.అబద్ధాలు పచ్చిగా
ఎందుకుంటాయో
నిజాలు నిప్పులాగా
ఉన్నందుకేమో.

వంగూరి గంగిరెడ్డి
9652286270
షాద్ నగర్

## బాధితులకు భరోసా.. 110 ఖాతాలు డీఫ్రీజ్..డీసీపీ సాయి మనోహర్

### వ్యక్తం చేసిన ఖాతాదారులు




సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబర్ నేరాల దర్యాప్తులో భాగంగా బ్యాంక్ ఖాతాలు ఫ్రీజ్ అయిన నిజమైన ఖాతాదారులకు ఉపశమనం కల్పిస్తూ సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆడిటోరియంలో ప్రత్యేక “డీ-ఫ్రీజ్ ఖాతాల మేళా” నిర్వహించారు. ఈ సందర్భంగా 110 బ్యాంక్ ఖాతాలను డీ-ఫ్రీజ్ చేసి ఎన్ఓసీలు అందజేశారు.సైబరాబాద్ సైబర్ క్రైమ్స్ డీసీపీ టి.సాయి మనోహర్ మాట్లాడుతూ, ఎన్ సిఆర్ పి ద్వారా ఫ్రీజ్ చేసిన ఖాతాలను సవివరంగా పరిశీలించి, లావాదేవీల ధృవీకరణ అనంతరం నిజమైన ఖాతాదారులను గుర్తించి చట్టపరమైన విధానాల ప్రకారం డీ-ఫ్రీజ్ చేశామని తెలిపారు. ఖాతాదారులకు సురక్షిత బ్యాంకింగ్ పద్ధతులపై అవగాహన కల్పించామని, సైబర్ నేరస్తులపై కఠిన చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. సైబర్ మోసాల బాధితులు వెంటనే జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930 కు కాల్ చేయాలని లేదా జాతీయ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. ఫిర్యాదుల ఆధారంగా అనుమానిత ఖాతాలను తక్షణమే ఫ్రీజ్ చేసి నిధులను రక్షించే చర్యలు తీసుకుంటామ ని తెలిపారు. దర్యాప్తులో భాగంగా ముందస్తు చర్యగా ఫ్రీజ్ చేసిన కొన్ని ఖాతాలు మోసాలకు సంబంధం లేని వ్యక్తులవని గుర్తించి డీ-ఫ్రీజ్ చేసినట్లు వెల్లడించారు. ఎన్ఓసీలు అందుకున్న ఖాతాదారులు సంతోషం వ్యక్తం చేశారు. సైబర్ మోసం జరిగిన వెంటనే 1930 కు కాల్ చేయాలి. లో ఫిర్యాదు నమోదు చేయాలి. బ్యాంక్ ఖాతా వివరాలు, ఓటిపిలు అపరిచితు లతో పంచుకోవద్దు. అనుమానా స్పద కాల్స్, మెసేజ్‌లు, ఆన్‌లైన్ ఆఫర్లపై అప్రమత్తంగా ఉండాలి అని సైబరాబాద్ పోలీసులు సూచించారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్స్ ఏసీపీ రవీందర్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్లు విజయ్ కుమార్, శివప్రసాద్, దుర్గా రామలింగప్రసాద్, రామిరెడ్డి, రాఘవేందర్, మధు, సబ్‌ఇన్‌స్పెక్టర్లు చంద్రశేఖర్, శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## తప్పుడు కేసుల గతిశీలతపై జాతీయ సదస్సు

### -వేదిక కానున్న గీతం అనుబంధ కౌటిల్య స్కూల్ ఆఫ్ పబ్లిక్

### -పాలసీ పత్ర సమర్పణకు ఆహ్వానం

KAUTILYA SCHOOL OF PUBLIC POLICY

పతాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం అనుబంధ సంస్థ-కౌటిల్య స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ ‘తప్పుడు కేసుల గతిశీలత (డైనమిక్స్)’ అనే అంశంపై రెండు రోజుల జాతీయ సమావేశాన్ని ఈ ఏడాది ఆగస్టు 21, 22 తేదీలలో నిర్వహించను న్నట్టు శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సమావేశంలో పలువురు విద్యావేత్తలు, న్యాయ నిపుణులు, విధాన నిర్ణేతలు, పౌర సమాజ నిపుణులు కలిసి ‘తప్పుడు కేసులు’ అని పిలువబడే ఆరోపణల యొక్క చర్చ, చరిత్ర, అనుభవాలు, సామాజిక ప్రభావాన్ని పరిశీలించనున్నారు. ప్రత్యేకించి లింగం, చట్ట అమలు పద్ధతులు, ప్రజా అవగాహనలపై దృష్టి సారించనున్నట్టు వివరించారు. ఈ కార్యక్రమం చట్ట దుర్వినియోగం కథనం, న్యాయ వ్యవస్థలపై దాని ప్రభావాలు, దాని విస్తృత సామాజిక పరిణామాలపై ఆధారాల సహిత సంభాషణను పెంపొందించడం, ఇతర అధికార పరిధి నుంచి తులనాత్మక అంతర్దృష్టులను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ సమావేశంలో ఔత్సాహికులు పరిశోధనా పత్రాలను సమర్పించవచ్చని తెలియజేశారు. అమూర్త పత్రాలను (సారాంశాలను) ఫిబ్రవరి 20 లోగా సమర్పించాల ని, ఎంపిక చేసిన వాటిని మార్చి 5 నుంచి 14వ తేదీల మధ్య ఆన్ లైన్ ద్వారా ప్రదర్శించాలని, వాటిపై తుది అంగీకారాన్ని మార్చి 20 లోగా తెలియజేస్తా మన్నారు. ముసాయిదా (డ్రాఫ్ట్) పత్రాలను మే 15 లోగా సమర్పిస్తే, వాటిపై అభిప్రాయా న్ని జూన్ 15 లోగా తెలియజేస్తా మని, సవరించిన తుది పత్రాలను ఆగస్టు 1 లోగా సమర్పించాలని స్పష్టీకరించారు. ఈ సదస్సు హైదరాబాదులోని కౌటిల్య ప్రాంగణంలో జరుగుతుందన్నారు. భారతదేశం నుంచి పత్ర సమర్పణ చేసేవారు వ్యక్తిగతంగా పాల్గొనవచ్చని, అంతర్జాతీయ స్కాలర్లకు పరిమిత ఆన్ లైన్ భాగస్వామ్యం ఉంటుందని తెలిపారు. పరిశోధనా పత్రాలను ఎశీఅటవతీవఅఎవఏఎంజూజూ.వంబ.ఱఅ కు పంపవచ్చని, అదే మెయిలు ద్వారా ఇతర వివరాలు కూడా తెలుసుకోవచ్చని సూచించారు.

## బీరంగూడలో నూతన ‘సిల్వర్ బావర్చి’ రెస్టారెంట్ ప్రారంభం



పతాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): అమీన్పూర్ మండలం బీరంగూడలో నూతనంగా ఏర్పాటు చేసిన సిల్వర్ బావర్చి రెస్టారెంట్ ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పతాన్ చేరు నియోజకవర్గ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ అంజి రెడ్డి హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. వారితో పాటు అమీన్పూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. బీరంగూడ ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతున్నదని, ఇలాంటి ఆధునిక వసతులతో కూడిన రెస్టారెంట్లు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాయని అన్నారు. ఎమ్మెల్సీ అంజి రెడ్డి మాట్లాడుతూ..నాణ్యమైన ఆహారంతో ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుని ఈ మూడో బ్రాంచి “మూడు పువ్వులు ఆరు కాయలుగా” అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి మాట్లాడుతూ..వ్యాపార రంగంలో ముందుకు వస్తున్న యువ పారిశ్రామిక వేత్తలకు ప్రజాప్రతినిధుల ప్రోత్సాహం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. నూతనంగా ప్రారంభమైన ఈ రెస్టారెంట్ ప్రాంత ప్రజలకు రుచికరమైన శుభ్రమైన ఆహారాన్ని అందించడమే లక్ష్యంగా ప్రారంభించబడింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, సిల్వర్ బావర్చి నిర్వాహకులు, సిబ్బంది, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

## సైబరాబాద్‌లో ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శుక్రవారం నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రశాంత వాతావరణంలో విజయ వంతంగా ముగిసింది. అన్ని కౌంటింగ్ కేంద్రాలలో కట్టు దిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసు కోకుండా పోలీసులు సమర్ధవంతంగా విధులు నిర్వహించారు. కుత్బుల్లాపూర్ జోన్ పరిధిలోని ఎల్లంపేట మున్సిపాలిటీకి సంబంధించి డబీల్‌పూర్ భారత్ బైబిల్ కాలేజీ కౌంటింగ్ కేంద్రంలో, అలియాబాద్ మున్సిపాలిటీకి సంబంధించి మజీద్‌పూర్ టీ శ్రీ చైతన్య స్కూల్‌లో కౌంటింగ్ నిర్వహించారు. అలాగే శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని ఇస్నాపూర్ మున్సిపాలిటీకి సంబంధించి జెడ్పీహెచ్ఎస్ ఇస్నాపూర్ కౌంటింగ్ కేంద్రంలో గడ్డపోతారం మున్సిపాలిటీకి సంబంధించి గడ్డపోతారం జెడ్పీహెచ్ఎస్ కౌంటింగ్ కేంద్రంలో ఇంద్రేశం మున్సిపాలిటీ కి సంబంధించి పెదకంజర్ల సోషల్ వెల్ఫేర్ స్కూల్ హాల్ లో ఓట్ల లెక్కింపు నిర్వహించారు. అన్ని కేంద్రాలలో కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా పూర్తయ్యింది. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఈ నెల 16వ తేదీ వరకు అమలలో ఉంటుందని అధికారులు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల బందోబస్తు విధులలో నిబద్ధతతో పనిచేసిన పోలీస్ సిబ్బందిని సీపీ డాక్టర్ ఎం.రమేష్ అభినందించారు. ఎన్నికల ప్రక్రియను శాంతి యుతంగా పూర్తి చేయడంలో పోలీసుల పాత్ర కీలకమని ఆయన పేర్కొన్నారు.

## శేరిలింగంపల్లి అభివృద్ధికి పూర్తి సహకారం

### -సైబరాబాద్ తొలి మున్సిపల్ కమిషనర్ జి.సృజన హామీ



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ వెస్ట్ జోన్ స్టాఫ్ రిపోర్టర్ కృష్ణ): శేరిలింగంపల్లి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు సైబరాబాద్ మున్సిపల్ తొలి కమిషనర్ జి.సృజన ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఉపాధ్యక్షులు మిద్దెల మల్లారెడ్డి, కొండాపూర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ అల్లావుద్దీన్ పటేల్, చారి, లక్ష్మీ, కమల, రాము, షబ్బీర్, ముఖిద్ కలిసి పాల్గొన్నారు. ఈ భేటీలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుధ్యం, రోడ్లు, కాల్వలు, వీధి దీపాలు, పార్కులు వంటి అంశాలపై చర్చించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ ప్రాంతంలో ప్రజలకు మెరుగైన సదుపాయాలు అందించేందుకు మున్సిపల్ శాఖ చురుకైన చర్యలు తీసుకోవాలని ప్రతినిధులు కోరారు. దీనిపై స్పందించిన కమిషనర్ జి. సృజన శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి పరిపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రాధాన్యతా క్రమంలో సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా మిద్దెల మల్లారెడ్డి మాట్లాడుతూ..కమిషనర్ సానుకూల స్పందన ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు. ప్రభుత్వ, పార్టీ ప్రతినిధుల సమన్వయంతో శేరిలింగంపల్లి నియోజకవర్గం మరింత అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. శేరిలింగంపల్లి ప్రాంత అభివృద్ధికి దిశానిర్దేశం చేయడంతో పాటు ప్రజల సమస్యల పరిష్కారానికి మరింత వేగం చేకూర్చనుందని పార్టీ నాయకులు తెలిపారు.

## క్రమశిక్షణే విజయానికి తొలి మెట్టు. విద్యార్థులకు డి.ఎస్.పి కె. శివరామ్ రెడ్డి దిశానిర్దేశం.

### ఆర్ ఆర్ ఆర్ ఫౌండేషన్ అధినేత చలం పాండురంగ రావు ఆధ్వర్యంలో విద్యార్థినులకు స్టడీ మెటీరియల్ అందజేత



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 14 (లోకల్ గైడ్)స్థానిక ఏం జె పి రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును కాంక్షిస్తూ “క్రమశిక్షణ మరియు చదువు ద్వారా లక్ష్య సాధన“ అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డి.ఎస్.పి . కె. శివరాం రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ కీలక సూచనలు చేశారు:



### ముఖ్య అంశాలు:

క్రమశిక్షణ . జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి క్రమశిక్షణే పునాది అని, ముఖ్యంగా రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఉండే నియమబద్ధమైన జీవితం విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతుందని ఆయన పేర్కొన్నారు.

లక్ష్య సాధన విద్యార్థి దశ నుండే ఒక స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని, ఆ లక్ష్యం వైపు నిరంతరం శ్రమించాలని పిలుపునిచ్చారు. “కష్టపడి చదవడం కంటే, ఇష్టపడి చదవడం“ ద్వారా అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు.సమయ పాలన: సమయం చాలా విలువైనదని, గడిచిన కాలం తిరిగి రాదని గుర్తు చేస్తూ, ప్రతి నిమిషాన్ని జ్ఞాన సపార్జన కోసం వెచ్చించాలని సూచించారు.దురలవాట్లకు దూరం: నేటి కాలంలో విద్యార్థులు సోషల్ మీడియా , ఇతర వ్యసనాల పట్ల ఆకర్షితులవుతున్నారని, వాటికి దూరంగా ఉండి కేవలం చదువుపైనే దృష్టి సారించాలని హెచ్చరించారు.

### విద్యార్థులతో ముఖాముఖి:

ప్రసంగం అనంతరం డి.ఎస్.పి విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. సివిల్ సర్వీసెస్, పోలీస్ శాఖలో ఉద్యోగ అవకాశాల గురించి, పరీక్షల ఒత్తిడిని ఎలా అధిగమించాలనే విషయాలపై విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు ఆయన ఓపికగా సమాధానాలిచ్చారు.అలాగే విద్యార్థినులకు ఉపయోగపడే మెటీరియల్ అందజేసిన పాండురంగారావు ని అభినందించారు.ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సీఐ రాజ శేఖర్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ భవాని ఉపాధ్యాయ బృందం , విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఐటీ కారిడార్లో రోడ్ల విస్తరణకు కసరత్తు -అధికారుల సంయుక్త క్షేత్ర పరిశీలన



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): ఐటీ కారిడార్‌లో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని తగ్గించి, వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించడ మే లక్ష్యంగా వివిధ శాఖల అధికారులు సమన్వయంతో రోడ్డు విస్తరణ పనులపై దృష్టి సారించారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కీలక మార్గాలలో నెలకొన్న బాటిల్‌నెక్ లను తొలగించి, రోడ్డు భద్రతను మెరుగుపరచేందుకు శనివారం సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సృజన, జలమండలి అధికారి అశోక్ రెడ్డి, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కెడ్, సహదేవరావు, ట్రాఫిక్-1 డీసీపీ జె.రంజన్ రతన్ కుమార్‌తో పాటు టీజీఐఐసీ జోనల్ మేనేజర్ ఎం.కవిత తదితర ఉన్నతాధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముఖ్యంగా మాదాపూర్ లోని లెమన్ ట్రీ హోటల్ నుంచి సైబర్ టవర్స్ వరకు, అక్కడి నుంచి మెడికోవర్ ఆస్పత్రి వరకు ఉన్న రహదారులను అధికారులు పరిశీలించారు. మాదాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దుర్గం చెరువు, నెక్టర్ గార్డెన్ ప్రాంతాలలో ట్రాఫిక్ సాఫీగా సాగకుండా అడ్డుపడుతున్న సమస్యలను గుర్తించారు. రోడ్డు వెడల్పునకు ఆటంకంగా ఉన్న ఆక్రమణలు, విద్యుత్ స్తంభాలు, నీటి పైప్‌లైన్ల వంటి యుటిలిటీల మార్పుపై ఆయా శాఖల మధ్య సమన్వయం ఉండాలని అధికారులు ఆదేశించారు. పనుల సమయంలో వాహన దారులకు ఇబ్బంది కలగకుండా ప్రత్యేక ట్రాఫిక్ మార్గదర్శకాలు అమలు చేయాలని సూచించారు. ఈ రోడ్డు విస్తరణ పనుల ద్వారా ఐటీ కారిడార్‌లో మౌలిక సదుపాయాలు మెరుగు పడటమే కాకుండా, ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గి ప్రయాణికుల భద్రత పెరుగుతుందని అధికారులు వెల్లడించారు.

## జనగామ పట్టణంలో కార్పెంటర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



జనగామ టౌన్ ( లోకల్ గైడ్ ) :- జనగామ పట్టణ కార్పెంటర్స్ అసోసియేషన్ నూతన కమిటీని జిల్లా అధ్యక్షులు దీగోజు సాంబచారి మరియు గౌరవాధ్యక్షులు దీగోజు నరసింహ చారి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా బత్తోజు సిద్ధిరాములు చారి, ప్రధాన కార్యదర్శిగా సరబోజు రాజు చారి గౌరవాధ్యక్షులుగా పుట్కనూరి వీరస్వామి చారి ఉపాధ్యక్షులుగా పడకంటి చంద్రమౌళి చారి కోశాధికారిగా కాసోజు సంతోష్ చారి,సహాయ కార్యదర్శి గా ముమ్మడి. గణేష్ చారి మరియు కార్యవర్గ సభ్యులను ఎన్నుకోగా వారికి వారి వారి బాధ్యతలను తెలుపుతూ పట్టణ కార్పెంటర్లకు అందుబాటులో ఉంటూ సంఘ అభివృద్ధికి పాటుపడాలని సూచనలు చేసి శుభాకాంక్షలు తెలిపినారు ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సాతెల్లి రాజు, జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల మల్లేశం చారి జిల్లా సహాయ కార్యదర్శి మైలారం చంద్రశేఖర్ చారి మరియు సంఘ పెద్దలు మద్దోజు సిద్దయ్య చారి, పోలోజు బ్రహ్మచారి,పోలోజు. బాస్కర్, మందోజు నరసింహ చారి,వేమునూరి రాజేంద్రప్రసాద్, పోలోజు గోవింద చారి, రమేష్, పోలోజు సిద్దయ్య చారి, పోలోజు బాలకృష్ణ మొదలగు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు

## ఇంటర్మీడియట్ విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి తెలంగాణ ఆర్టీఐ మరియు మానవ హక్కుల సంఘం విజ్ఞప్తి ధారా మౌనిక



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 14 (లోకల్ గైడ్ ప్రతినిధి)రాష్ట్రంలోని ఇంటర్మీడియట్ విద్యార్థులపై పెరుగుతున్న ఒత్తిడి, మానసిక భారాన్ని తగ్గించడానికి తెలంగాణ ఆర్టీఐ మరియు మానవ హక్కుల కార్యకర్తల సంఘం ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరింది. విద్యార్థుల శ్రేయస్సు, భద్రతను కాపాడటమే కాకుండా, సురక్షితమైన విద్యా వాతావరణం ఏర్పరచడమే తమ లక్ష్యమని సంఘం ప్రతినిధులు తెలిపారు.సంఘం విడుదల చేసిన విజ్ఞప్తి పత్రంలో, విద్యార్థుల మానసిక ఆరోగ్య పరిరక్షణకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని కళాశాలల్లో "ఒత్తిడి లేని నిర్వహణ మండళ్లు" ఏర్పాటు చేయడం తప్పనిసరి చేయాలని సూచించారు. వీటి ద్వారా విద్యార్థుల కోసం సలహా కార్యక్రమాలు మరియు తల్లిదండ్రుల మార్గదర్శక సమావేశాలు నిర్వహించాలని పేర్కొన్నారు.అలాగే ఇంటర్మీడియట్ విద్యార్థులందరికీ ఉచిత బస్సు సేవలు అందించాలనీ, విద్యార్థి గుర్తింపు కార్డు ఆధారంగా రవాణా సౌకర్యం కల్పించాలి అని డిమాండ్ చేశారు. దీని వల్ల పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు కూడా సులభంగా కళాశాలలు చేరుకునే అవకాశం ఉంటుందని అన్నారు.ట్రాఫిక్ సమస్యల నివారణలో భాగంగా కళాశాల ఆవరణలో ప్రైవేట్ వాహనాల ప్రవేశంపై నిషేధం, పార్కింగ్ నిషేధం, హార్న్ నిషేధ ప్రాంతాల గుర్తింపు, అలాగే వాహన రహిత ప్రాంతాల ఏర్పాటు తప్పనిసరి చేయాలని విజ్ఞప్తి చేశారు.సంఘం ప్రతినిధులు తమ ప్రకటనలో, "విద్యార్థుల మానసిక ఒత్తిడి తగ్గి, సురక్షితమైన, ఆరోగ్యకరమైన విద్యా వాతావరణం ఏర్పడేలా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలి. ప్రతి విద్యార్థి శ్రేయస్సు, భద్రత రాష్ట్రానికి ప్రాధాన్యత కావాలి" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అజయ్ కుమార్ - చైర్మన్ దారా మౌనిక - అధ్యక్షురాలు వెంకట్ నరసింహ రెడ్డి - జనరల్ సెక్రటరీసాయి ప్రసాద్ రావు - అవేర్నెస్ ప్రోగ్రాం ఇన్చార్జి ,శ్రీనివాస్ - లీగల్ అడ్వైసర్ సాయి వెంకట్ రావు - కో- ఆర్డినేటర్ ,ప్రేమ్ కుమార్ - మెంబర్ తదితరులు పాల్గొన్నారు

## బాల్య వివాహ రహిత భారత్ అవేర్నెస్ కార్యక్రమం.




మిర్యాలగూడ ఫిబ్రవరి 14 (లోకల్ గైడ్ తెలంగాణ )మిర్యాలగూడ అర్బన్ సీడీపీఓ రేఖల మమత ఆదేశాల మేరకు శనివారం అవంతి పురం జంగాల కాలనీలి లొ తెలంగాణ మైనారిటీ రెసిడెన్సియల్ స్కూల్ మిర్యాలగూడ లొ అంకూర్ మీడియా వారి సమక్షంలో బాల్య వివాహ రహిత



భరత్100 రోజుల అవెర్నెస్ కార్యక్రమం నిర్యహించడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమానికి సి. డబ్ల్యూ.సి చైర్మన్ చింత కృష్ణయ్య మాట్లాడుతూ బాల్యం అనగా తల్లి గర్భం లొ శిశువు దశనుండి 18 సంవత్సరాలు నిండే వరకు భాల్యం అంటారు ఆ బాల్యం లొ పిల్లలు అందరూ చదువుపైనే శ్రద్ధ చూపాలని బాల్యవివాహలను హారికట్టాలి అంటే ఒకే ఒక్క ఆయుధం చదువే అని ఆడపిల్లలు అన్నిరంగాలలో ముందుండాలంటే చదువును మధ్యలో ఆపివేయొద్దని ఎక్కడైనా ఎవరికైనా బాల్యవివాహాలు జరిపిస్తున్నట్లు తెలిసి వెంటనే 1098 కు సమాచారం అందించాలని వివరించారుఈ కార్యక్రమంలోమైనారిటీ స్కూల్ ప్రిన్సిపల్ అరుణ కుమారి, అంకుర్ మీడియా కోఆర్డినేటర్ గౌరీ శంకర్,ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేస్ డిపార్ట్మెంట్ లీగల్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ వెంకన్న,అవంతి పురం సర్పంచ్ సుజాత సురేష్, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ నాగమణి, రాధిక, హెచ్ ఏ బి మహిళా శక్తి సాధికారత శ్రీదేవియువశక్తి యన్. జీ. ఓ ప్రసిడెంట్ మల్లేష్ యాదవ్, ఐసిపిఎస్ రమణి,అంగన్వాడీ టీచర్స్ సువర్ణ,వసుమతి, అంజలి,దేవి,సుజిత,మైనారిటీ స్కూల్ యాజమాన్యం స్కూల్ పిల్లలు పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నారాయణపేట లో ఫలించిన బిజెపి వ్యూహం...బెడిసికొట్టిన కాంగ్రెస్ వ్యూహం

### గతంలో కన్నా 3 సీట్లు ఎక్కువ గెలిచిన బిజెపి



నారాయణపేట ఫిబ్రవరి 14(లోకల్ గైడ్ తెలంగాణ )నారాయణపేట మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీ రచించిన వ్యూహం ఫలించింది.కాంగ్రెస్ వ్యూహం బెడిసి కొట్టింది.దాంతో ఈ ఎన్నికల్లో బిజెపి గతంలో కన్నా ముగ్గురు కౌన్సిలర్లను అధికంగా గెలుచుకుని మ్యాజిక్ ఫిగర్ కు ఒక్క సీటు దూరంలో ఉంది.ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కే.శివకుమార్ రెడ్డి ముందు గానే చైర్మెన్ అభ్యర్థిని సరిత బట్టాడ్ ను ప్రకటించి ఎన్నికల కు పోయింది.అయితే కాంగ్రెస్ వ్యూహాన్ని పసిగట్టిన బిజెపి ఎంపీ.డీకే.అరుణ,బిజెపి రాష్ట్ర సీనియర్ నేతలు నాగురావు నామాజీ,కే.రతంగ్ పాండురెడ్డి,జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్ బిజెపి చైర్మెన్ అభ్యర్థిని ప్రకటించకుండానే ఎన్నికలకు వెళ్లింది.దాంతో ఒకరి వ్యూహం బెడిసి కొత్తగా మరొకరి వ్యూహం ఫలవంతమైంది.కాంగ్రెస్ పార్టీ చైర్మెన్ అభ్యర్థిని ముందుగానే ప్రకటించడంతో కాంగ్రెస్ పార్టీలో చైర్మెన్ పదవిని ఆశిస్తున్న నాయకులు సదరు అభ్యర్థి అంటే గిట్టని వారు కాంగ్రెస్ పార్టీ చైర్మెన్ అభ్యర్థిని ఓడించడానికి ముందుగానే ప్రణాళికలు రూపొందించి విడగొట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి.కాగా బిజెపి లో చైర్మెన్ పదవిని ఆశిస్తున్న వారు ప్రధానంగా నలుగురు ఉండడంతో ఎవరికి వారు మెజార్టీ కౌన్సిలర్లను గెలిపించుకోవాలని ముమ్మర ప్రయత్నం చేసి గతంలో 9 మంది కౌన్సిలర్ల కన్నా అదనంగా మరో ఇద్దరిని అదనంగా గెలిపించుకున్నారు.దీనిని బట్టి చూస్తే బిజెపి వ్యూహం ఫలించిందని తెలుస్తోంది.కాగా బిజెపి నుంచి 10 వ వార్డులో బిజెపి చైర్మెన్ పదవిని ఆశించిన తాజా మాజీ కౌన్సిలర్ సిద్ది విశాలాక్షి వెంకట్రాములు వలస వచ్చి పోటీ చేయడంతో అవార్డు కార్యకర్తలు ఆగ్రహంతో బి.జయశ్రీ నీ బిజెపి రెబల్ గా పోటీకి దించి విజయం సాధించారు.విజయం సాధించిన జయశ్రీ శనివారం రాత్రికే బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు సమక్షంలో తిరిగి బిజెపి లో చేరారు.దాంతో కమలం గుర్తుతో గెలిచిన 11 మంది కౌన్సిలర్ల కు తోడుగా రెబల్ గా గెలిచిన జయశ్రీ బిజెపిలో చేరడంతో బిజెపి బలం 12కు చేరుకుంది.చైర్మెన్ పదవిని దక్కించుకునేందుకు ఒక్క ఓటుకు దూరంగా ఉంది.అయితే ఎంపీ డి కే అరుణ ఎక్స్ అఫిసియో ఓటుతో నారాయణపేట చైర్మెన్ పదవిని సునాయాసంగా దక్కించుకునే పరిస్థితి నెలకొంది.

## ఫిబ్రవరి 22న విజయవాడ లో బీసీల 'సింహ గర్జన' -విజయవంతం చేయాలి..బేరి రామచంద్ర యాదవ్ పిలుపు







శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): హైదరాబాద్ నగర నడిబొడ్డున ఉన్న బీసీవై పార్టీ కార్యాలయంలో జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 22న విజయవాడలో నిర్వహించనున్న బీసీల 'సింహ గర్జన' కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బృందంతో కలిసి హాజరై సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ..బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల ఐక్యంతో బహుజన రాజ్యాధికార సాధన కోసం ఈ 'సింహ గర్జన' పునాదిరాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుండి నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో విజయవాడలో జరిగే కార్యక్రమానికి హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు. తాను కూడా కార్యవర్గంతో కలిసి పాల్గొంటానని తెలిపారు. బోడె రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ..ఇరు రాష్ట్రాల బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ సింహ గర్జనను విజయవంతం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీవై పార్టీ తెలంగాణ రాష్ట్ర సెక్రటరీ ఓరుగంటి వెంకటేష్ యాదవ్, ఆర్గనైజర్ సెక్రటరీ హరి కృష్ణ చారి, ఉపాధ్యక్షులు ఈశ్వరన్న, ఆర్కే సాయన్న ముదిరాజ్, మేదరి మహేంద్ర సంఘం యువజన విభాగం అధ్యక్షులు సుమన్, గౌరవ సలహాదారులు పట్లూరి కృష్ణమోహన్, ఎర్రగుంట్ల వెంకటేష్ యాదవ్, సినిమా డైరెక్టర్ మురళి యాదవ్, శ్రీనివాస్ యాదవ్, శివకుమార్ యాదవ్, ఈశ్వరయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో గ్రామ గ్రామాన గ్రంథాలయాలు నెలకొల్పాలి. గ్రంథాలయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆచార్య లక్ష్మణరావు




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 14వ (లోకల్ గైడ్)తెలంగాణ గ్రామ గ్రామాన గ్రంథాలయాలు ఏర్పాటు మరియు అభివృద్ధి లో మేధావులు రచయితలు, సాహిత్య కారుల పాత్ర అనే అంశంపై తెలంగాణ గ్రంథాలయ సంఘం మరియుప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల నల్లగొండ గ్రంథాలయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో మహిళా డిగ్రీ కళాశాలలో ఒకరోజు సదస్సును నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రంథాలయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆచార్య లక్ష్మణరావు , గౌరవ అతిథి డాక్టర్ గోన రెడ్డి , మరొక అతిథి డాక్టర్ బెల్లి యాదయ్య , తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ సంఘం ప్రధాన కార్యదర్శి డా. రవికుమార్ చేగోని, గాద వినోద్ రెడ్డి, అతిథులు గా పాల్గొన్నారు. ఆచార్య లక్ష్మణరావు మాట్లాడుతూ తెలంగాణలో గ్రామ గ్రామాన గ్రంథాలయాలు నెలకొల్పాలని, గ్రామాలలో వసూలు చేస్తున్న గ్రంథాలయ పన్నును విధిగా గ్రంథాలయానికి కేటాయించాలని, రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వాలు గ్రామాలలో గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలని, స్వచ్ఛందంగా గ్రంథాలయాలు ఏర్పాటు చేస్తే తగిన సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. డాక్టర్ గోనారెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలంటే ప్రభుత్వ డాక్టర్సహాయ సహకారాలు కావాలని ప్రభుత్వాల నుంచి సహకారం అందిస్తేనే గ్రంథాలయాలు ఏర్పాటు చేయబడతాయని తెలుపుతూ కోమటిరెడ్డి ప్రతిక్ ఫౌండేషన్ తరపున గ్రంథాలలకు సహకారం అందిస్తామని తెలిపారు. నూతన జాతీయ విద్యా విధానం పాలసీలో చదివే అలవాటు పెంపొందింపజేయాలని నివేదిక తెలియజేసింది అన్నారు. ఆచార్య బెల్లి యాదయ్య మాట్లాడుతూ ఉన్నతుల సహకారంతో స్వచ్ఛంద గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలని, వీధి వీధినా గ్రంథాలయాలు, కమ్యూనిటీ గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలని గ్రంథాలయ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని కోరారు. గ్రంథాలయాలు నాలుగు కాలాలపాటు వర్ధిల్లాలి అంటే పాఠశాలలలో పౌర గ్రంథాలయాలలో క్రింద పాలకుల నియామకం చేపట్టాలి. డా. రవి కుమార్ చేగొని మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతం చైతన్యవంతమైనదని ఈ ప్రాంతంలో గ్రంథాలయాలు స్వాతంత్రానికి ముందు ఏర్పాటు చేయబడ్డమని అలాంటి గ్రంథాలయాల ఏర్పాటు సంస్కృతి ఇప్పుడు పునర్వికాసం చెందాలని కోరారు. కళాశాల గ్రంథాలయ శాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ రాజారామ్ మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థినీలలో తరచుగా గ్రంథాలయాల వినియోగం చేసుకోవాలని తద్వారా తమ యొక్క జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, తెలంగాణలో గ్రంథాలయ ఉద్యమం బలోపేతం అవుతున్నదని దానికి కావలసిన సహాయ సహకారాలు అందిస్తామని, పాఠశాలల్లో కళాశాలలో గ్రంథాలయాలు ఏర్పాటు చేస్తూ యువతలో పుస్తక పటనాన్ని పెంపొందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కవి మూనాస వెంకట్, సుధారాణి, బైరెడ్డి కృష్ణారెడ్డి, మే రెడ్డి యాదగిరి రెడ్డి, ఎలికట్ట శంకర్, డాక్టర్ హస్సేనా, అంబటి వెంకన్న, కస్తూరి ప్రభాకర్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి వట్టికూటి వెంకటేశ్వర్లు, పగడాల నరేందర్, డాక్టర్ దుర్గాప్రసాద్, డాక్టర్ లక్పతి, మోత్కూరు శ్రీనివాస్, పడిశాల నాగరాజు, బుచ్చిరాములు, రాజగౌడ్ , పల్లె సతీష్, డా. బేబీ కుంజ, భావన ఋషి రచయితలు కవులు , కళాకారులు గ్రంథ పాలకులు, గ్రంథాలయ శాస్త్ర విద్యార్థులు, పరిశోధకులు పాల్గొన్నారు.

## సులేమాన్ నగర్ లో అడ్వకేట్ మహమ్మద్ ఖదీర్ దారుణ హత్య.



రాజేంద్ర నగర్ ఫిబ్రవరి 14, ( లోకల్ గైడ్ ): గ్రేటర్ హైదరాబాద్ సులేమాన్ నగర్లో ఓ న్యాయవాది పట్టపగలే దారుణ హత్యకు గురయ్యాడు. ఈ ఘటన శనివారం అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం... చింతల్ మెట్ సులేమాన్ నగర్ లో నివాసం ఉండే న్యాయవాది మహమ్మద్ ఖదీర్ను మధ్యాహ్నం తన ఆఫీసులో వివిధ కేసులకు సంబంధించిన అంశాలపై నిమగ్నమయ్యాడు. అదే సమయంలో ఇద్దరూ గుర్తుతెలియని దుండగులు న్యాయవాది ఆఫీసులోకి చొరబడి కత్తులతో దారుణంగా హత్య చేశారు. పలుమార్లు కత్తితో కడుపులో, ఎదపై గాయపరచడంతో ఖదీర్ అక్కడికక్కడే రక్తపు మడుగులో ప్రాణాలు విడిచాడు. ఈ దాడి అనంతరం నిందితులు ఘటన స్థలం నుంచి పరారయ్యారు. ఈ ఘటనను చూసిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఈ సమాచారంతో వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న అత్తాపూర్ పోలీసులు, క్లూస్ టీమ్ తో ఘటన హత్యకు సంబంధించిన ఆధారాలు సేకరించారు. ప్రాథమిక దర్యాప్తులో కుటుంబ విభేదాలతోనే సొంత బామ్మర్దులపై అనుమానం వ్యక్తమవుతోందని పోలీసులు తెలిపారు. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా నిందితులను గుర్తించేందుకు ప్రత్యేక పోలీసు బృందాలతో గాలింపు చర్యలు చేపట్టి నట్లు రాజేంద్రనగర్ ఎసిపి శ్రీనివాస్, అత్తాపూర్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావులు తెలిపారు.

## రామన్నగూడెం ఆదివాసీల ఆత్మగౌరవ గర్జన! పరిష్కరించకపోతే కలెక్టరేట్ ముట్టడి తప్పదు!

### మార్చి 16 నుండి 'నిరవధిక నిరాహార దీక్ష'కు పిలుపు



అశ్వారావుపేట, లోకల్ గైడ్ :తరతరాలుగా భూమినే నమ్ముకుని బతుకుతున్న ఆదివాసీల ఆవేదన అరణ్య రోదనగానే మిగిలిపోతుందా? పాలకుల హామీలు, అధికారుల చుట్టూ తిరిగినా వినతులు బుట్టదాఖలు కావాల్సిందేనా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది రామన్నగూడెం గ్రామస్తుల ఆగ్రహం చూస్తుంటే. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం రామన్నగూడెం గ్రామ పంచాయతీలో ఏళ్ల తరబడి పెండింగ్లో ఉన్న భూసమస్యపై ఆదివాసీలు ఇప్పుడు మరో పోరాటానికి సిద్ధమయ్యారు. శనివారం గ్రామంలో అత్యవసరంగా సమావేశమైన గ్రామస్తులు, తమ భూమి హక్కుల కోసం భవిష్యత్ కార్యాచరణను ప్రకటించారు. ఈ నెల 23వ తేదీన జిల్లా కలెక్టర్ నుంచి మొదలుకొని, ఐటీడీఏ పీవో, ఎమ్మెల్యే, అటవీ శాఖ ఉన్నతాధికారుల వరకు అందరికీ వినతి పత్రాలు సమర్పించాలని నిర్ణయించారు. రెవెన్యూ, అటవీ శాఖల మధ్య నలుగుతున్న తమ భూములకు శాశ్వత పరిష్కారం చూపాలని వారు డిమాండ్ చేస్తున్నారు. వినతి పత్రాలు ఇచ్చిన తర్వాత మార్చి 15 వరకు ప్రభుత్వానికి సమయం ఇస్తున్నట్లు గ్రామస్తులు స్పష్టం చేశారు. మా భూమి మాకు దక్కాలి, మా హక్కులు మాకు కావాలి అనే నినాదంతో, ఒకవేళ గడువులోగా అధికారులు స్పందించకపోతే ఉగ్రరూపం దాల్చక తప్పదని హెచ్చరించారు. ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యం వీడకపోతే మార్చి 16 నుండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట రామన్నగూడెం గ్రామ పంచాయతీ ఆదివాసీల ఆత్మగౌరవ నిరవధిక నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు గ్రామసభ ఏకగ్రీవంగా తీర్మానించింది. ఎన్ని ప్రభుత్వాలు మారినా మా బతుకులు మారడం లేదని, కాగితాల మీద హామీలు తప్ప, క్షేత్రస్థాయిలో మా భూములకు భరోసా లేదని అందుకే ఈసారి చావో రేవో తేల్చుకోవాలని నిర్ణయించుకున్నామన్నారు. తమ అస్తిత్వం కోసం, ఆత్మగౌరవం కోసం ఆదివాసీలు చేపడుతున్న ఈ పోరాటం ఇప్పుడు జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికైనా ప్రభుత్వం, యంత్రాంగం మేల్కొని ఈ తీవ్రతరమైన భూసమస్యకు ముగింపు పలుకుతారా? లేక ఆదివాసీలను రోడ్డెక్కేలా చేస్తారా? అన్నది వేచి చూడాలి.

## కొండాపూర్లో స్వీట్ షాప్ ప్రారంభం, సీసీ రోడ్ల పనులను

### -పరిశీలించిన..కార్పొరేటర్ హమీద్ పటేల్





శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): కొండాపూర్ డివిజన్ పరిధిలో కార్పొరేటర్ హమీద్ పటేల్ రెండు కార్యక్రమాలలో పాల్గొన్నారు. సిద్ధిక్ నగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన "అన్నపూర్ణ స్వీట్ హౌస్" షాపును ప్రారంభించి, యాజమాన్యం హనుమాన్కు శుభాకాంక్షలు తెలిపారు. కస్టమర్ల విశ్వాసం పొందుతూ వ్యాపారం మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. అనంతరం శ్రీరామ్ నగర్ కాలనీ ఏ బ్లాక్లో రూ.46 లక్షల అంచనా వ్యయంతో వేస్తున్న సీసీ రోడ్ల పనులను స్థానిక నాయకులతో కలిసి పర్యవేక్షించారు. పనులు నాణ్యత ప్రమాణాలతో కొనసాగాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని కాంట్రాక్టర్కు సూచించారు. రోడ్లు పూర్తి కాకముందే భవన యజమానులు డ్రైనేజీ లైన్లు కలుపుకోవాలని తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సిద్దిక్ నగర్ కాలనీ అధ్యక్షులు బుడుగు తిరుపతి రెడ్డి, మాజీ అధ్యక్షులు కాలే బసవరాజు, సీనియర్ నాయకులు నందు, యాదయ్య గౌడ్, గువ్వల రమేష్, సాగర్ చౌదరి, గణపతి, లక్ష్మి బాయి, సరోజ రెడ్డి, రవి, ఆనంద్ చౌదరి, శివ కుమార్, దిలీప్, కె.శివకుమార్, తిరుపతి యాదవ్, టి.వి.రమణ, ఏం. ప్రసాద్ రావు, నర్సింహారెడ్డి, దీపక్, కాశీ, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అత్తాపూర్ పోలీసులు ప్రజలకు అవగాహన




రాజేంద్రనగర్ ఫిబ్రవరి 14, ( లోకల్ గైడ్): అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మారుతి నగర్లో సైబర్ నేరాలపై ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఇంటింటికి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలు ఓటీపీ మోసాలు,నకిలీ కాల్స్,ఆన్లైన్ ఫ్రాడ్లపై జాగ్రత్తలను తెలియజేప్పారు. అనుమానాస్పద లింకులు ఓపెన్ చేయొద్దని, అలాంటి లింక్ లను ఓపెన్ చేస్తే అనవసరమైన సైబర్ నేరాల్లో చిక్కుకొంటారన్నారు. అదేవిధంగా అనుమానస్పదంగా ఎవరైనా కాలనీలో సంచరిస్తున్నా, అనుమానాస్పద వాహనాలు తిరుగుతున్న వెంటనే 100 నెంబర్ కు ఫోన్ చేయడంతో పాటు 1930 హెల్ప్లైన్కు సమాచారం అందించాలని సూచించారు. ఎలాంటి నేరాలనైనా అదుపు చేసేందుకు, ప్రజలకు సహకరించేందుకు పోలీసు అధికారులు సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు.

# పేట బల్దియా పీఠం దక్కెదెవరికో...?

### పోటీ పడుతున్న బిజెపి కాంగ్రెస్ మ్యాజిక్ ఫిగర్ కు దగ్గరగా బిజెపి కాంగ్రెస్ దూరంగా ఉన్నా ఆశలు ఆసక్తిగా మారిన చైర్మెన్ ఎన్నిక




నారాయణపేట ఫిబ్రవరి 14(లోకల్ గైడ్ తెలంగాణ )నారాయణపేట మున్సిపాలిటీ చైర్మెన్ ఎన్నిక ఏ పార్టీకి మ్యాజిక్ ఫిగర్ రాకపోవడంతో చైర్మన్ ఎన్నిక ఆసక్తికరంగా మారింది.మున్సిపాలిటీ లోని మొత్తం 24 వార్డులకు గాను బిజెపి 11 వార్డులో విజయం సాధించి అతిపెద్ద పార్టీగా అవతరించింది.అధికార పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీ కేవలం 7 వార్డులకు పరిమితం అయింది.ఒక బిజెపి రెబల్ అభ్యర్థి గెలువగా,కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి విజయం సాధించారు.గతం పాలకవర్గంలో ఉన్న బి ఆర్ ఎస్ రెండు వార్డులకు,ఎం. ఐ ఎం రెండు వార్డులకు మాత్రమే పరిమితం అయ్యాయి.దీంతో కాంగ్రెస్ పార్టీ చైర్మెన్ పదవిని పొందడానికి చాలా దూరంగా ఉన్నా ఆశలు చంపుకోలేదు.కాంగ్రెస్ ఇద్దరు స్వతంత్రులు,ఎం ఐ ఎం ఇద్దరితో కలిపితే 11 మంది కౌన్సిలర్ల బలం చేకూరుతుంది.అంతే కాకుండా బి ఆర్ ఎస్ ఇద్దరు కౌన్సిలర్ల మద్దతు కాంగ్రెస్ కే నని చెప్పుకుంటున్నారు.దాంతో కాంగ్రెస్ చైర్మెన్ కావడం ఖాయమని ఆశలు పెట్టుకున్నారు.అయితే బిజెపి రెబల్ అభ్యర్థి గెలిచిన కొన్ని గంటల్లోనే బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు సమక్షంలో తిరిగి బిజెపి లో చేరారు.దాంతో బిజెపి బలం 12కు చేరుకుంది.కాంగ్రెస్ బలం కాంగ్రెస్ రెబల్ కౌన్సిలర్ ,ఎం ఐ ఎం ఇద్దరు మద్దతు ఇస్తే 10కి చేరుకుంటుంది.కాంగ్రెస్ ఆశలు మొత్తం ఇద్దరు బి ఆర్ ఎస్ కౌన్సిలర్ల మద్దతు పైనే ఆధారపడి ఉంది.అందుకోసం కాంగ్రెస్ మున్సిపల్ చైర్మెన్ పదవిని బి ఆర్ ఎస్ కు ఎరగా వేసినట్లు తెలుస్తోంది.తాము చైర్మెన్ కాకపోయినా బిజెపి కావద్దన్న ఫార్ములాతో కాంగ్రెస్ నాయకులు వ్యూహ రచన చేస్తున్నారని అంటున్నారు.ఒకవేళ బి ఆర్ ఎస్ కాంగ్రెస్ కు మద్దతు ఇస్తే కాంగ్రెస్ బలం 12కు చేరుతుంది.అయినా ఎంపీ ఓటుతో చైర్మెన్ పదవిని బిజెపి కైవసం చేసుకుంటామని బిజెపి నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.కాగా బిజెపిలో చైర్మెన్ పదవికి ముగ్గురు పోటీ పడుతూనే అధిష్టానం నిర్ణయానికి వదిలేశారు.బిజెపి నుంచి బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్ సతీమణి కే.శ్వేత,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రఘు రామయ్య గౌడ్ సతీమణి కే.కల్పన,జి.రాఘవేంద్రరెడ్డి సతీమణి మంజుల ప్రధానంగా ఆశిస్తున్నారు.మరి అధిష్టానం దయ ఎవరికి ఉంటుందో వేచి చూడాలి.

## విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణించాలి:
# ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.





రాజేంద్రనగర్ ఫిబ్రవరి 14 (లోకల్ గైడ్): నేటి ఆధునిక యుగంలో శాస్త్ర సాంకేతిక రంగాలకు ఎంతో ప్రాధాన్యత ఉందని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ అన్నారు. శనివారం నియోజకవర్గం మైలార్దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని కాటేదాన్ సాయి మోడల్ స్కూల్ లో నిర్వహించిన "రోబోటిక్స్ సైన్స్ ఫెయిర్"ప్రదర్శనను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన వివిధ రకాల రోబోటిక్ నమూనాలను, సైన్స్ ప్రాజెక్టులను ఆయన ఆసక్తిగా తిలకించి, వాటి పనితీరును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూనేటి ఆధునిక యుగంలో శాస్త్ర సాంకేతిక రంగాలకు ఎంతో ప్రాధాన్యత ఉందని, విద్యార్థులు చిన్నతనం నుంచే ఇటువంటి నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడంలో సైన్స్ ఫెయిర్‌లు ఎంతగానో దోహదపడతాయన్నారు. విద్యార్థులు కేవలం పుస్తక విజ్ఞానానికే పరిమితం కాకుండా, ప్రయోగాత్మక విద్యపై అవగాహన పెంచుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఇంతటి చక్కని ప్రదర్శనను ఏర్పాటు చేసిన పాఠశాల యాజమాన్యాన్ని, ఉపాధ్యాయులను అద్భుతమైన ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, స్థానిక నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## లింగయ్య గుడిలో ప్రత్యేక పూజలు
### మహా అన్నదానం



నారాయణపేట ఫిబ్రవరి 14 (లోకల్ గైడ్ )శివరాత్రి సందర్భంగా శ్రీశైలం బయలు దేరిన సందర్భంగా శనివారం నారాయణపేట జిల్లా కేంద్రంలో నీ లింగయ్య ఆలయంలో కాకర్ల నారాయణమ్మ భీమయ్య కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి అభిషేకం బిల్వార్చన నిర్వహించి పూజలు నిర్వహించారు .శ్రీశైలం బయలు దేరిన శివ స్వాములు ఇరుముడి కట్టుకున్నారు. ఇరుముడితో శ్రీశైలం మల్లన్న ను దర్శించుకుని ఇరుముడి సమర్పించేందుకు బయలు దేరారు. అంతకుముందు కాకర్ల నారాయణమ్మ భీమయ్య కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు.

## చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆత్మహత్య ఘటన



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): చందనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం తెల్లవారుజామున ఒక ఆత్మహత్య ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి, గోపీనగర్‌లోని బీసీ హాస్టల్ ఎదురుగా ఉన్న ఇంటిలో నివసిస్తున్న గురువయ్య అలియాస్ ఆనంద్ (37), వృత్తి: కూలీ, శుక్రవారం అర్ధరాత్రి సుమారు 12.30 గంటల సమయంలో తన సోదరుడు పోలయ్య అలియాస్ యేసుతో వాగ్వాదానికి దిగాడు. వివాదం తీవ్రరూపం దాల్చడంతో కుటుంబ సభ్యులు 100కు కాల్ చేయగా, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఇరువురిని శాంతింపజేసి అక్కడి నుండి వెళ్లిపోయారు. అయితే రాత్రి సుమారు 1.00 గంటల సమయంలో మద్యం మత్తులో ఉన్న గురువయ్య కుటుంబ సభ్యులను భయపెట్టే ఉద్దేశంతో ఇంట్లో ఉరేసుకున్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు తలుపు బద్దలు కొట్టి వెంటనే అతడిని కొండాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కొండాపూర్ ప్రభుత్వ ఆసుపత్రి లో వైద్యులు పరీక్షించి చికిత్స చేసినప్పటికీ, అప్పటికే అతడు మృతి చెందినట్లు ప్రకటించారు. ఈ ఘటనపై ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## కే ముత్తయ్య బేడా బుడగ జంగాల హక్కుల దండు ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో మున్సిపల్ ఎలక్షన్లలో

కాంగ్రెస్ పార్టీ అత్యధిక సీట్లు గెలుపొందిన సందర్భంగా గాంధీభవన్లో బాణాసంచి కాల్చి సంబరాలు జరిపారు




కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 14( లోకల్ గైడ్ ప్రతినిధి) గాంధీభవన్లో కె ముత్తయ్య బేడ బుడగ జంగాల హక్కుల దండు ప్రెసిడెంట్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి సత్తా. మరొకసారి రుజువైందని అని అన్నారు ముఖ్యమంత్రి రేవంత రెడ్డి ఇంకా పది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పదవి కాలంలో ఉంటారని ధీమా వక్తం చేశారు రాబోయే కార్పొరేటర్ ఎలక్షన్లలో కూడా విజయటంక మోగిస్తుందని ఆయన ఈ సందర్భంగా అన్నారు గాంధీభవన్లో కార్యకర్తలు సీనియర్ నాయకులు పాల్గొని స్వీట్లు పంచుకొని బాణాసంచలు పేల్చి సంబరాలు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# బెల్లంపల్లి చైర్ పర్సన్ పదవి ఎవరికో?

7,28 వార్డుల అభ్యర్థుల మధ్య పోటీ...

తారుమారు అవుతున్న అంచనాలు..

### చైర్ పర్సన్ పదవి బిఆర్ఎస్ కా కాంగ్రెస్ కా




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మున్సిపల్ చైర్మన్ పదవి ఎవరిని వరిస్తుందోనని నియోజకవర్గ ప్రజలు ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నారు. 7వ వార్డు కౌన్సిలర్ గా గెలుపొందిన దావ స్వాతి,28వ వార్డు నుండి గెలుపొందిన చిప్ప అర్చన మధ్య గట్టి పోటీ నెలకొంది ఉందని ఆసక్తికర వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. అయితే గెలుపొందిన ఇద్దరు అభ్యర్థుల భర్తలుకు బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ తో ఎంతో అవినాభావ సంబంధాలు ఉన్నాయని ఈ ఇద్దరు ఎవరికీ చైర్మన్ పీఠం దగ్గర ఆయన వ్యవహరిస్తారో అధిష్టానం నుండి వచ్చే ఆదేశాల కోసం ఎదురు చూస్తున్నట్లు సమాచారం. అయితే కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థులు14మంది గెలుపొందగా,బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థులు సైతం14మంది గెలుపొందారు. అదేవిధంగా 5గురు స్వతంత్ర అభ్యర్థులు,బిజెపి నుండి ఒకరు గెలుపొందడంతో చైర్మన్ పదవి ఎవరిని వరిస్తుందని జిల్లా వ్యాప్తంగా ఆసక్తికర చర్చలు మొదలయ్యాయి. రెండు పార్టీలు సమాన సీట్లు గెలవడంతో ఇరు పార్టీల అధిష్టానాలు తమ పార్టీ అభ్యర్థిని చైర్పర్సన్ గా నిలబెట్టాలని ఎవరికి వారే వారి అభ్యర్థులను ప్రత్యేకంగా క్యాంపులకు తరలించారు. దీంతో స్వతంత్ర అభ్యర్థులు ఎవరికి మద్దతు తెలిపితే వారు తమకు అడిగినంత ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. మద్దతు తెలిపిన వారికి సుమారు 25లక్షల వరకు ఇవ్వాల్సిందేనని తేల్చి చెబుతున్నట్లు తెలుస్తుంది. తమకు ఏ పార్టీ టికెట్ ఇవ్వకపోయినా తమ సొంత బలంతో ఎంతో ఖర్చు పెట్టుకుని గెలుపొందామని ఆ ఖర్చులు ఖచ్చితంగా ఇవ్వాల్సిందేనని వారిని సంప్రదిస్తున్న ఇరు పార్టీలను డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తుంది. దీంతో చేసేదేమీ లేక చైర్ పర్సన్ పదవి ఆశించే అభ్యర్థులు వారికి అడిగినంత ఇవ్వడానికి ఒప్పుకుని ఒప్పందం కుదుర్చుకున్నట్లు చర్చలు నడుస్తున్నాయి. అయితే కాంగ్రెస్ అధిష్టానం మాత్రం ఖచ్చితంగా చైర్ పర్సన్ పదవిని చేజార్చుకునేందుకు సుముఖంగా లేదని ఖచ్చితంగా చైర్ పర్సన్ పీఠంపై తమ పార్టీ అభ్యర్థినే కూర్చోబెట్టేందుకు ప్రత్యేక వ్యూహ రచనలు చేస్తున్నట్లు సమాచారం. అయితే రాష్ట్రంలో పలు మున్సిపాలిటీలలో బిఆర్ఎస్ అభ్యర్థులే అధికంగా గెలుపొంది అధికార పార్టీని కొంచెం ఆశ్చర్యానికి గురి చేసింది. దీంతో ఖంగుతిన్న అధికార పార్టీ అధిష్టానం రాష్ట్రంలోని ఏ మున్సిపాలిటీలోనైనా కాంగ్రెస్ అభ్యర్థినే చైర్ పర్సన్ పీఠంపై కూర్చోబెట్టేందుకు సామ దాన భేద దండోపాయాలను ఉపయోగిస్తుంది. బెల్లంపల్లిలో అధికార పార్టీ నుండి చైర్ పర్సన్ పదవిని ఆశిస్తు బరిలోకి దిగిన ముగ్గురు అభ్యర్థులలో బండి ఉమాదేవిని నమ్మినవారే ఓడగొట్టేందుకు ప్రయత్నించి ఆమెను ఓడగొట్టినట్లు ఎక్కడ చూసినా పట్టణంలో చర్చలు సాగుతున్నాయి. మిగిలిన ఇద్దరు అభ్యర్థులు ఖచ్చితంగా చైర్ పర్సన్ పదవి దక్కించుకోవాలని వారికి ఉన్న బలాన్ని అధికారాన్ని శక్తి సామర్థ్యాలు అన్నీ కూడగట్టుకుని విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో ఇండిపెండెంట్లు,ఇతర పార్టీల నుండి గెలుపొందిన అభ్యర్థుల పాత్ర కీలకమైంది. ఏది ఏమైనా బెల్లంపల్లి చైర్ పర్సన్ పదవి ఎవరిని వరిస్తోందని రోజు రోజుకు ఉత్కంఠ పెరిగిపోతుండడంతో పాటు జిల్లా వ్యాప్తంగానే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా కూడా ప్రజలు,మేధావులు,రాజకీయ విశ్లేషకులు బెల్లంపల్లి వైపే చూస్తున్నారు. బెల్లంపల్లి చైర్ పర్సన్ పీఠం ఎవరికి దక్కుతుందో తెలియాలంటే మరో 2రోజులు వేచి చూడాల్సిందే.

## గొలుసుకట్టు వ్యాపారాల జోలికి వెళ్ళవద్దు

జిల్లా ఎస్పీ డాక్టర్.వినీత్



నారాయణపేట ఫిబ్రవరి 14: (లోకల్ గైడ్ : ప్రజల సొమ్ము దోచుకోనేందు కు సైబర్ నేరగాళ్ళు రోజు, రోజుకి కొత్త కొత్త పోకడలతో ప్రజల బలహీనతలను పెట్టు బడిగాచేసుకోనేందుకు సైబర్ నేరగాళ్లు కొత్త పంథాలను ప్రయోగిస్తున్నారనీ నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ అన్నారు. మోస లపూరిత వాగ్దానాలు, ప్రకటనలతో మోసాలకు పాల్పడుతున్న మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీముల పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండా లని ప్రజలకు ఒక ప్రకటనలో సూచించారు. గొలుసుకట్టు వ్యాపారాలు చేస్తూ ప్రజలను మోసం చేసే మల్టిలెవెల్ వ్యాపారాలు పెరుగుతు న్నాయన్నారు. మీ క్రింద ఎక్కువ మంది ఏజెంట్లను చేర్పించి తక్కువ కాలంలో ఎక్కువ లాభాలు పొందండి అనే వాటిని నమ్మవద్దు అని ఎస్పీ అన్నారు. ఇలాంటి మల్టీలెవల్ వ్యాపారం చేస్తూ ప్రజల నుండి డబ్బులు సేకరించి ఆర్దికంగా మోసం చేస్తూ చైన్ సిస్టం మార్కెటింగ్ వ్యాపారాల ద్వారా ఆర్థిక పరమైన మోసాలు జరుగు తున్నాయని ప్రజలు గుర్తించా లని కోరారు. ఎక్కువమంది ఏజెంట్లను చేర్పిస్తే రివార్డులు, పాయింట్లు లభిస్తాయని కేటుగాళ్లు ఆశ చూపుతారు. ఇలాంటి వారి మాయమా టలు నమ్మి అత్యాశకు పోతే భారీగా ఆర్థిక నష్టం జరుగు తుంది అన్నారు. సైబర్ మోస గాళ్ళు కొత్త పద్ధతుల్లో మోసాలకు పాల్పడుతు న్నారు. సైబర్ మోసాల పట్ల ప్రజల్లో అవగాహన పెర గడంతో సైబర్ మోసగాళ్లు మల్టీలెవెల్ మార్కెటింగ్ పై దృష్టి సారించి గొలుసుకట్టు వ్యాపారాల పేరుతో వాట్సప్, టెలిగ్రామ్, ఫేస్బుక్ లాంటి సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రకటనలు చేసి అమాయకులను ఆకర్షించి మోసగించి ఆర్థిక నష్టాన్ని కలగజేస్తారు. మల్టీ లెవెల్ మార్కెటింగ్ ను చాలామంది విదేశాల్లో ఉండి ఒక రాకెట్ లా నడుపుతారు భారీ లాభాలు తోపాటు లగ్జరీ కార్లు, ఫారిన్ టూర్ల పేరిట తమ ముఠాలతో అమాయ కులకు వలపన్నుతారని ఎలాంటి మాయ మాటలు నమ్మరాదు అని ఎస్పీ తెలి పారు. అతి తక్కువ కాలంలో అధిక లాభాలు వస్తాయని ఎవరైనా చెప్తే అది మోసమని గ్రహించాలి, లేదంటే ప్రజల్ని మాయలోకి దింపి డబ్బులు కొల్లగొడతారు, అత్యాశకు పోతే మోసపోవడం ఖాయం. గొలుసుకట్టు మార్కెటింగ్ లో ముందుగా చేరిన వారికి లాభాలు వస్తాయి ఆ తర్వాత చేరిన వారంతా తీవ్రంగా నష్టపోవాల్సిందే. ఇలాంటి నెట్వర్క్ లో ఎవరు చేరొద్దు ఆయా సంస్థల నిర్వా హకులు, కంపెనీలు పెట్టే సభలు, సమావేశాలకు ఎవరు వెళ్ళవద్దు. సోషల్ మీడియాలో వచ్చే అబద్ధపు ప్రకటన పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలి, అనుమానాస్పద ప్రకటనలు, వెబ్ లింకులు, ఏపీకె ఫైల్స్ లాంటివి డౌన్లోడ్ చేయవద్దు అని సూచించారు. మోస పూరిత ప్రకటనలపై, ఆర్థిక మోసాలపై వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కు ఫిర్యాదు చేయండి అని ఎస్పీ తెలిపారు.

## ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల (డైట్) నల్లగొండ యందు

స్వపరిపాలన దినోత్సవం



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఫిబ్రవరి 14. (లోకల్ గైడ్)ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల (డైట్) నల్లగొండ యందు "స్వపరిపాలన" దినోత్సవాన్ని చాలా సంబరంగా, ఘనంగా నిర్వహించుకోవడం జరిగినది. విద్యార్థులే ఉపాధ్యాయులై పాఠశాల నిర్వహణ చేస్తూ, ఎంతో క్రమశిక్షణాయుతంగా విద్యార్థులకు విద్యాబోధన కార్యక్రమాన్ని నిర్వహించారు. జీవితంలో ఉపాధ్యాయులు కావడం మా ధ్యేయం, మా లక్ష్యం అని విద్యార్థులన్నారు. ఈ ఒక్కరోజు ఉపాధ్యాయ అనుభవం మా జీవితంలో ఎంతో మార్పు తో పాటు మాకు ఎంతో సంతోషాన్నిచ్చిందని, శనివారం కలెక్టర్ గా బాధ్యతలు నిర్వహించిన ఎండి అఖిల్ అన్నారు. డీఈవో గా ప్రియాన్సీ, ఎంఈఓ గా మలిహ, ప్రధానోపాధ్యాయులుగా జి మనీశ్వర్ తమ బాధ్యతలను చక్కగా నిర్వహించారు. ఈ పూర్తి కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోలే వెంకటయ్య పర్యవేక్షణ చేయగా ఉపాధ్యాయులు పి. ఝాన్సీ లక్ష్మి, పి. వెంకటేశ్వర్లు, నసీమా బేగం , షాజియా తబస్సుమ్ , మేకల ప్రశాంతి , మాంద్ర శివప్రసాద్ , తదితరులు కార్యక్రమాన్ని దివ్యంగా నడిపించారు.

# పాలమూరు కార్పొరేషన్ లో క్యాంపు రాజకీయాలు మొదలు..!

- కాంగ్రెస్ కార్పొరేటర్ లను ఆంధ్రప్రదేశ్లోని చీరాలకు తరలించిన నాయకులు
- అంతర్గతంగా కాంగ్రెస్ పార్టీలో మొదలైన మేయర్ అభ్యర్థి ఎన్నిక ప్రక్రియ
- ఎవరికివారు అంచనాల్లో నిమగ్నమైన మేయర్ ఆశావహులు
- తమ ప్లాన్లలో తాము నిమగ్నమైన బిఆర్ఎస్ పార్టీ నాయకులు




మహబూబ్ నగర్ ఫిబ్రవరి 14 (లోకల్ గైడ్ ప్రతినిధి వెంకటేష్ గౌడ్) కార్పొరేషన్ ఎన్నికల ఫలితాల ప్రక్రియ ముగిసింది. ఇక పాలమూరు కార్పొరేషన్ లో క్యాంపు రాజకీయాలకు తెరలేచింది. విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు మహబూబ్నగర్ కార్పొరేషన్ లో కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచిన 29 మంది అభ్యర్థులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చీరాలకు నేటి ఉదయం తరలించారు. 16వ తేదీన జరిగే మేయర్ ఎన్నిక వరకు వారు అక్కడే ఉండనున్నారు. 16వ తేదీన అధికారికంగా మేయర్ ను ఎన్నుకొని ఉన్నారు. మేయర్ పదవి కోసం కాంగ్రెస్ పార్టీ నుండి ప్రసన్న ఆనంద్ కుమార్ గౌడ్ సిరాజ్ ఖాద్రి,అమర్ కుటుంబం తదితరులు పోటీలో ఉన్నారు. ఈ సందర్భంలో మేయర్ ఎన్నిక కత్తి మీద సాములా మారింది. ఇక డిప్యూటీ మేయర్ ఎన్నిక కూడా అదే విధంగా తయారయింది. పాలమూరులో క్యాంపు రాజకీయాలకు తెరలేవడంతో కార్పొరేషన్ లోని ప్రజలు ఉత్కంఠ గా ఏం జరుగుతుందోనని ఎదురుచూస్తున్నారు. ఇక వివిధ పార్టీల బలబలాలను పరిశీలిస్తే కాంగ్రెస్ పార్టీ 29 చోట్ల,బిఆర్ఎస్ 16 చోట్ల, భారతీయ జనతా పార్టీ ఎనిమిది చోట్ల, ఇండిపెండెంట్ లో నలుగురు, ఎంఐఎం ముగ్గురు గెలుపొందారు. ఇక మేయర్ అభ్యర్థి ఎన్నిక ఎలా ఉండబోతుందోనన్న ప్రజల్లో నెలకొని ఉంది. ఈ ఉత్కంఠకు తెర పడాలంటే పడాలంటే 16వ తేదీ వరకు వేచి చూడాల్సిందే.

# ప్రిన్సిపాల్ పొక్కుల సదానందం ఆధ్వర్యంలో ఘనంగా స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెలబ్రేషన్స్..

అనవసర ప్రేమలు వద్దు తల్లిదండ్రులను మాత్రమే ప్రేమించండి..

ప్రతిది పాజిటివ్ గా ఆలోచిస్తేనే విజయం సాధ్యం.. విశిష్ట అతిది ప్రముఖ సైకాలజిస్ట్ గుడిబోయిన పూర్ణచందర్



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 14( లోకల్ గైడ్ ప్రతినిధి)ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల మహబూబాబాద్ నందు స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెలబ్రేషన్స్ కళాశాల ప్రిన్సిపాల్ పొక్కుల సదానందం అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగ ప్రిన్సిపల్ మాట్లాడుతూ కళాశాలలో 2025 26 సంవత్స సంవత్సరంలో దాదాపు 560 మంది విద్యార్థులతో విద్యా సంవత్సరం ఏ విధమైన ఒడిదుడుకులు లేకుండా అనేక వసతులు కల్పించి ప్రతిరోజు ఉదయం సాయంత్రం స్టడీ అవర్స్ నిర్వహిస్తూ ఆల్మానిక్ ఆధారంగా తరగతుల బోధన నిర్వహిస్తూ, అన్ని రకాల పరీక్షలలో విద్యార్థులు రాణించేలా సంసిద్ధం చేశామని, గత సంవత్సరంలో కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి మార్కులు సాధించార ని ఈ సంవత్సరం కూడా అన్ని గ్రూపులలోని విద్యార్థులు ర్యాంకులను సాధిస్తారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన డి.ఐ ఈ.ఓ సిహెచ్ మదర్ గౌడ్ మాట్లాడుతూ మహబూబాద్ జిల్లాలోని ఒక గౌరవప్రదమైన విద్యార్థుల సంఖ్యతో అత్యుత్తమ ఫలితాలతో ముందున్న కళాశాల ఈ బాలికల కళాశాలని, దీనికోసం కఠోరంగా శ్రమిస్తున్న ప్రిన్సిపల్ బొగ్గుల సదానందాన్ని, అధ్యాపక బృందాన్ని అభినందించారు, వారు చేస్తున్న కృషికి మీరు మంచి రిజల్ట్ తీసుకొస్తేనే సార్ధకత ఉంటుందని ఉన్న సమయాన్ని వృధా చేయకుండా మంచిగా చదువుకొని పరీక్షల్లో ఇబ్బందులు పడకుండా విజయం సాధించాలని ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన ప్రముఖ సైకాలజిస్ట్ గుడిబోయిన పూర్ణచందర్ మాట్లాడుతూ విద్యార్థులు మానసికంగా దృఢంగా ఉన్నప్పుడే ఏ లక్ష్యాన్నైనా సులభంగా సాధిస్తారని ,అందులో ఆడవాళ్లు మానసికంగా చాలా స్ట్రాంగ్ అని, ఎటువంటి పరిస్థితుల్లోనైనా ధైర్యంగా ఎదుర్కొని ముందుకు వెళ్తారని, వెళ్లాలని సూచిస్తూ ప్రతి విద్యార్థి తనను తానే ప్రేమించుకుంటూనే , తల్లిదండ్రులను మాత్రమే ప్రేమించాలని , సంబంధం లేని వ్యక్తులు ప్రేమ చూపినట్లు మాత్రమే నటిస్తారని , అది నిజమైన ప్రేమ కాదని, ప్రేమల వల్ల జీవితాన్ని ఆగం చేసుకోవద్దని సూచించారు. విద్యార్థులందరూ పాజిటివ్గా ఆలోచించాలని, మన ఆలోచనలన్నీ పాజిటివ్గా మొలచుకొని జీవితంలో రాణించాలని, ప్రపంచంలో విజేతలుగా నిలిచిన వారందరూ హారోరశ్రమ ద్వారా మాత్రమే విజేతలుగా నిలిచారని ,వారిని ఆదర్శంగా తీసుకొని ,అనవసర విషయాల జోలికి పోకుండా స్వీయ క్రమశిక్షణను పాటించి తల్లిదండ్రుల కలలను సహకారం చేయాలని తెలిపారు. ఇక్కడ ఉన్నత స్థాయిలో ఉన్న వాళ్ళందరూ కూడా గతంలో అనేక ఇబ్బందులకు ఎదురోడ్డు, పోరాడి, గౌరవమైన స్థాయిలో ఇక్కడ మీ ముందు ఉన్నారని, ఒక విజయం వెనుక ఎన్నో పరాజయాల అనుభవాలు ఉన్నాయని, మీరు ఆ విధంగా శ్రమిస్తే భవిష్యత్తులో ఉన్నత స్థితిలో ఉండవచ్చని అన్నారు, ఇంటర్మీ డియట్ స్థాయిలో సరైన మానసిక మరి పక్వత లేక విద్యార్థిని లు ప్రేమ అనే మాయలో చిక్కుకొని జీవితంలో ఘర్షణ వాతావరణం కొని తెచ్చుకుంటారని అలా కాకుండా స్పష్టమైన లక్ష్యాన్ని ఏర్పరచుకొని మంచి అవగాహనతో కష్టపడి విజయం సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు కుమార్, గణేష్, సాదికలి ,చొప్పరి శ్రీనివాస్, రియాజ్ రవి కిరణ్, కిరణ్ కుమార్, స్వాతి, భార్గవి, సరిత ,కిరణ్ కుమార్, సురేందర్, నవీన్, స్వరూప సృజన , పూర్ణిమ, శ్రవణ్ కుమార్, భాగ్యలక్ష్మి, లక్ష్మి, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు..

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనైతిక రాజకీయాలపై ప్రజలు పోరాడాలి

-ఎంసిపిఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్

-మద్దికాయల అశోక్ ఓంకార్ పిలుపు




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): ఎంసిపిఐ(యు) పొలిట్ బ్యూరో సభ్యులు, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి అమరజీవి కామ్రేడ్ తాండ్ర కుమార్ 4వ వర్ధంతి సందర్భంగా మియాపూర్‌లో రాజకీయాలు ప్రజల-కర్తవ్యం కార్యక్రమం జరిగింది. మియాపూర్ క్రాస్ రోడ్డులో తాండ్ర కుమార్ స్తూపానికి నివాళు లర్పించి, ముజాఫర్ అహ్మద్ నగర్ కార్యాలయంలో సభ నిర్వహించారు. ముఖ్య అతిథి ఎంసిపిఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మద్దికాయల అశోక్ ఓంకార్ మాట్లాడుతూ..కేంద్ర, రాష్ట్ర పాలక పార్టీల అనైతిక రాజకీయాలపై ప్రజలు ప్రశ్నించి పోరాడాలని పిలుపునిచ్చారు. బిజెపి ప్రజాస్వామ్య సంస్థలను బలహీనపరుస్తోందని విమర్శించారు. తాండ్ర కుమార్ కూడు, గూడు, విద్య, వైద్యం కోసం జీవితాంతం పోరాడారని గుర్తుచేశారు. రాజకీయ విలువల కోసం ప్రజల కర్తవ్యం పెరగాలి, ఎంసిపిఐ(యు) పొలిట్ బ్యూరో సభ్యులు వల్లేపు ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ.. అవకాశ వాద రాజకీయాలు విలువలను దెబ్బతీస్తున్నాయ ని, కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా పోరాడాలని అన్నారు. తాండ్ర కుమార్ భూ, సామాజిక పోరాటాలు పేదలకు ప్రయోజనం చేకూర్చాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి తుడుం అనిల్ కుమార్ అధ్యక్షత వహించగా వనం సుధాకర్, కుంభం సుకన్య, వి తుకారం నాయక్, మైదం శెట్టి రమేష్, తాండ్ర కళావతి, పుష్ప, కర్ర దానయ్య, ఇస్లావత్ దశరథ్ నాయక్, పల్లె మురళి, యల్ రాజు, యం.యాదగిరి, కన్నా శ్రీనివాస్, మధుసూదన్, లక్ష్మణ్ రంగస్వామి, శ్యామ్ సుందర్, విమల, సిపిఎం కె క్రిష్ణ, సిపిఐ చందు యాదవ్, శివాని, జి లలిత, ఎం.డి సుల్తానా బేగం, దొడ్డిరేణుక, గూడ లావణ్య, బి అరుణ, డి నర్సింహా, వి అనిత, నాగభూషణం, యం.రాణి శ్రీనివాస్, భూసాని రవి, యం.వై కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## సప్తగిరి స్కూల్ ఇంగ్లీష్ మీడియం ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఫిబ్రవరి 14. (లోకల్ గైడ్)..నల్లగొండ పట్టణంలోని కేంద్రంలోని సప్తగిరి స్కూల్ ఇంగ్లీష్ మీడియం శనివారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు చెప్పడంతో పాటు, కలెక్టర్, డీఈవో, ఎంఈవోలు పాఠశాలకు రావడం పలువురిని ఆకట్టుకుంది. విద్యార్థులే ఉపాధ్యాయులుగా చక్కటి పాఠశాలను బోధించారు.విద్యాశాఖ మంత్రి నేహా శ్రీ ,ఎమ్మెల్యేలు కే మోహన్, సాయి తరుణ్, సాయికిరణ్, భీమ్, జిల్లా కలెక్టర్ పూజ, జిల్లా ఎస్పీ వంశీ, డీఈవో రామ్ చరణ్, ఎంఈవో ప్రసన్న పాఠశాలను సందర్శించి పరిశీలించడం, తనిఖీలు చేయడం ఆకట్టుకుంది. అలాగే పాఠశాల హెచ్ఎం తో పాటు ఉపాధ్యాయులుగా ఇతర విద్యార్థులు వ్యవహరించారు. హెచ్ఎం విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ మరియు కరస్పాండెంట్ సైదులు, ఉపాధ్యాయులు మూర్తి, నరసింహ, శంకర్, గౌస్, శ్రీకాంత్, ఫాహిమా, సరిత, ధనలక్ష్మి, కళ్యాణి, నాగమణి విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరాడంబరతకు గౌరవ పట్టాభిషేకం

## ప్రజా యోధుడు గుమ్మడి నరసయ్యకు గౌరవ డాక్టరేట్!

ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచినా మారని సామాన్య జీవనం

నిస్వార్థ సేవకు దక్కిన అంతర్జాతీయ గుర్తింపు




భద్రాద్రి కొత్తగూడెం, లోకల్ గైడ్ : పదవులు మనుషులకు అహంకారాన్ని ఇస్తాయి కానీ ఆయనకు మాత్రం బాధ్యతను ఇచ్చాయి. అధికారం ఉంటే కార్ల కాన్వాయ్లు, గన్‌మెన్ల హడావిడి కనిపిస్తుంది కానీ ఆయనకు మాత్రం పాత సైకిల్, ఆర్టీసీ బస్సు ప్రయాణమే తోడయ్యాయి. ఆయనే ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే, పీడిత ప్రజల గొంతుక గుమ్మడి నరసయ్య. నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, నిరాడంబరతకు నిలువుటద్దంగా నిలిచిన ఈ ప్రజా యోధుడికి అరుదైన గౌరవం దక్కింది. చెన్నైకి చెందిన అంతర్జాతీయ సంస్థ గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ వారు ఆయన నిస్వార్థ సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్ ప్రకటించడం పట్ల సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. పురస్కారానికే దక్కిన గౌరవం!నేటి రాజకీయాల్లో పదవి వస్తే కోట్లు గడించే వారున్న తరుణంలో ఐదు సార్లు ఎమ్మెల్యేగా పనిచేసినా ఇప్పటికీ ఒక సామాన్య రైతులా, సామాన్య ప్రయాణికుడిలా జీవిస్తున్న నరసయ్య గారి జీవనశైలి ప్రపంచానికే ఒక పాఠం. రాజకీయాల్లో నిజాయితీ అనే పదానికి ఆయన ఒక నిఘంటువులా నిలిచారు. ఆయన చేసిన ప్రజా పోరాటాలు, గిరిజన హక్కుల కోసం సాగించిన పోరు నేటికీ ఉద్యమకారులకు స్ఫూర్తిదాయకం. ఈ డాక్టరేట్ రావడం ఆయనకే కాదు, ఆయనను ప్రేమించే ప్రతి పేదవాడికి దక్కిన గౌరవంగా ఇల్లెందు ప్రజలు భావిస్తున్నారు. పదవులు రావచ్చు పోవచ్చు కానీ ప్రజల గుండెల్లో సంపాదించుకున్న స్థానం శాశ్వతం అని నిరూపించిన నాయకుడు గుమ్మడి నరసయ్య. అసెంబ్లీలో ప్రజా సమస్యలపై ఆయన గర్జించినా, బయట జనంతో కలిసి సామాన్యుడిలా నడిచినా అది ఆయనకే చెల్లింది. అభివృద్ధి ధ్యేయంగా, ప్రజా క్షేమమే ప్రాణంగా శ్రమిస్తున్న ఈ పెద్దాయనకు దక్కిన ఈ గౌరవం, ఆ పురస్కారానికే వన్నె తెచ్చిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.గుమ్మడి నరసయ్యకు డాక్టరేట్ ప్రకటించిన వార్త తెలియగానే ఇల్లెందు నియోజకవర్గంతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా సంబరాలు మిన్నంటాయి. సోషల్ మీడియా వేదికగా, వ్యక్తిగతంగా అభిమానులు, రాజకీయ నాయకులు, మేధావులు ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నారు. నిజాయితీకి పట్టాభిషేకం జరిగిందని, ఒక ప్రజా యోధుడికి దక్కిన ఈ గౌరవం పట్ల అందరూ గర్వపడుతున్నారు.

# కోర్కెలు తీర్చే నైనక్షేత్రంలో బుగ్గ దేవాలయం...

భక్తుల కోర్కెలు తీర్చే దేవుడిగా శివుడి దేవాలయం...

రెండు కొండల నడుమ బుగ్గ దేవాలయం..



బెల్లంపల్లి (లోకల్ గైడ్)ఇది ఒక అద్భుతమైన శైవక్షేత్రం. కోరిన కోరికలు తీర్చే బోలా శంకరుడి నిలయం.తెలంగాణలో 2వ వేములవాడగా ప్రసిద్ధి చెందిన దేవాలయం.భక్తజనుల హృదయాల్లో కొలువై ఉన్న శ్రీ బుగ్గ రాజన్న ఆలయం మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలోని దట్టమైన కన్నాల కీకారణ్యంలో ఈ పురాతన శైవ క్షేత్రం వెలసి ఉంది.నిత్యం భక్తజనుల నీరాజనాలందుకుంటున్నది. స్వయంభుగా వెలసిన ఈ పురాతన మహిమాన్వితమైన శివలింగంపై నిత్యం జలధార ప్రవహిస్తు ఉంటుంది.తెలంగాణలోనే ఇటువంటి అద్భుతమైన సన్నివేశం మరే శైవ క్షేత్రంలోను కనిపించదు.బుగ్గ గర్భగుడిలో దర్శనమిచ్చే ఈ అద్భుత మహిమను కన్నుల నిండా వీక్షించాలన్న కోరికతో భక్తులు ఇక్కడికి కుటుంబాలతో సహా తరలివస్తారు.

### గర్భగుడిలో స్వయంభుగా వెలసిన రాతి శివలింగం...

కీకారణ్యంలో ఉన్న ఈ బుగ్గ రాజన్న ఆలయాన్ని గతంలో మహాశివరాత్రి పర్వదినాన మాత్రమే భక్తులు సందర్శించి మొక్కులు చెల్లించుకునేవారు.బెల్లంపల్లి మండలంలోని కన్నాల గ్రామం నుంచి 4కిలో మీటర్ల పొడవున ఉన్న దట్టమైన అటవీ ప్రాంతంలో శివుడు



వెలిశాడు.అయితే అటవీ జంతువుల భయంతో భక్తులు శివరాత్రి ఉత్సవాలకే పరిమితమయ్యేవారు.ఇక్కడకు వచ్చే భక్తుల కోర్కెలు నెరవేరుతుండటంతో ఇప్పుడు ప్రతిరోజు వందల సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటున్నారు.

### బుగ్గ దేవాలయం ప్రత్యేకతలు

తెలంగాణ ప్రాంతంలో శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి శైవక్షేత్రాన్ని రెండవ వేములవాడగా భక్తులు కొలుస్తున్నారు.కాకతీయుల కాలంనాటి ఈ శైవ క్షేత్రం స్వయంభూ గా బుగ్గ ప్రాంతంలో వెలసిందని ప్రచారంలో ఉంది.కాకతీయ రాజులు ఈ శైవ క్షేత్రాన్ని తరచు సందర్శిస్తు అభివృద్ధిపరిచారని చరిత్ర చెపుతున్నది.అత్యంత మహిమలతో కూడిన ఈ శివాలయాన్ని దర్శించి ఇక్కడ కొద్దిసేపు సేద తీరితే మనస్సుకు ఎంతో ప్రశాంతత కలుగుతుందన్న భావన భక్తజనుల హృదయాల్లో నిండుకున్నది.పురాతనమైన శైవ క్షేత్రాల్లో ఒకటిగా ప్రసిద్ధిగాంచిన ఈ శివాలయంలోని గర్భగుడిలో వెలసిన శివలింగంపై త్రిభువనధారిణి అయిన గంగ నిత్యం అభిషేకిస్తు దైవలీలను కళ్లకు కట్టినట్లు చూపిస్తున్నది.నిత్యం బ్రహ్మ ముహూర్తంలో నాగిని దేవతార్చనలు జరుగుతాయని పూర్వకాలం నుంచి ఇక్కడికి వచ్చే భక్తులు ప్రగాఢంగా నమ్ముతారు.

### రకాల వంటకాలు,నైవేద్యాలతో మొక్కులు

రాజరాజేశ్వరుడిని మదినిండా తలిస్తే ఇట్టే కోరికలు తీరుస్తాడన్న ప్రగాఢ విశ్వాసాన్ని విశ్వాసాన్ని నింపుకొని భక్తులు వివిధ రకాల వంటకాలు,నైవేద్యాలతో ఇక్కడ మొక్కులు తీర్చుకుంటారు.ఏటా మహాశివరాత్రికి 3రోజుల పాటు జరిగే శివపార్వతుల కళ్యాణ మహోత్సవానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తారు.బెల్లంపల్లి మండలంలోని 7మండలాల భక్తులే కాకుండా మంచిర్యాల,చెన్నూరు,కొమురం భీం ఆసిఫాబాద్,సిర్పూర్ నియోజకవర్గాలతో పాటు కరీంనగర్,వరంగల్,హైదరాబాద్, మహారాష్ట్ర,చత్తీస్ గడ్ ప్రాంతాల నుండి కూడా ఈ శైవ క్షేత్రంని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తుంటారు.

# పురపోరులో 'పొంగులేటి' మ్యాజిక్

- 10 రోజుల్లో.. 249 వార్డుల్లో ప్రచారం

- 70 శాతం సక్సెస్ రేటుతో 174 వార్డుల్లో గెలుపు

- శీనన్న వ్యూహంతో ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి వరంగల్ పురపాలికల్లో హస్తం ప్రభంజనం!

ఖమ్మం:లోకల్ గైడ్:ఖమ్మం : మున్సిపల్ ఎన్నికల కురుక్షేత్రంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి (శీనన్న) ఒక అజేయ శక్తిగా నిలిచారు. ముఖ్యమంత్రి రేవంతన్న అప్పగించిన బాధ్యతను సవాలుగా తీసుకున్న ఆయన, తన వ్యూహ చతురతతో ఫలితాలను తలకిందులు చేశారు. కేవలం అంకెలే కాదు.. ఆ అంకెల వెనుక ఉన్న ఆయన కష్టం, ప్రచారం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. కేవలం 10 రోజుల్లోనే అసాధ్యమనుకున్న సమీకరణాలను సుసాధ్యం చేసి చూపారు.

### ఉమ్మడి ఖమ్మం జిల్లా : శీనన్న అడ్డాలో తిరుగులేని హవా!

తన సొంత గడ్డపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గాలివాటం కాదు.. సునామీ సృష్టించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని మున్సిపాలిటీల్లో ఆయన అడుగుపెట్టిన ప్రతిచోటా కాంగ్రెస్ జెండా రెపరెపలాడింది.ఏదులాపురం : 32 వార్డుల్లో ఏకంగా 24 చోట్ల జయకేతనం ఎగురవేసి సత్తా చాటారు.కొత్తగూడెం కార్పొరేషన్ : సింగరేణి హృదయంలో 22 స్థానాలను కైవసం చేసుకున్నారు.కల్లూరు & సత్తుపల్లి: కల్లూరులో 12, సత్తుపల్లిలో 17 వార్డులను హస్తం ఖాతాలో వేశారు.ఇల్లందు&అశ్వారావుపేట : ఇక్కడ కూడా ఇల్లందులో 19, అశ్వారావుపేటలో 17 స్థానాల్లో గెలిచి తన పట్టును నిరూపించుకున్నారు.



### ఓరుగల్లు కోటపై హస్తం జైత్రయాత్ర!

రేవంతన్న ఆశీస్సులతో ఉమ్మడి వరంగల్ జిల్లా బాధ్యతలను స్వీకరించిన శీనన్న, అక్కడ కూడా ప్రత్యర్థుల కోటలను బద్దలు కొట్టారు.భూపాలపల్లి : అత్యంత కీలకమైన ఈ మున్సిపాలిటీలో 16 వార్డులను గెలుచుకుని పట్టు సాధించారు.పరకాల & స్టేషన్ ఘన్‌పూర్ : పరకాలలో 13, స్టేషన్ ఘన్‌పూర్‌లో 13 స్థానాలను గెలిపించి జిల్లాలో కాంగ్రెస్ ప్రాభవాన్ని చాటారు.

### గణాంకాలే సాక్ష్యం : 249 వార్డుల ప్రచారం.. 174 స్థానాల్లో విజయం!

మొత్తంగా మంత్రి పొంగులేటి ప్రచారం నిర్వహించిన 249 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ 174 స్థానాలను గెలుచుకుంది. అంటే సుమారు 70 శాతం గెలుపు రేటుతో ఆయన 'మోస్ట్ సక్సెస్‌ఫుల్' లీడర్‌గా నిలిచారు. పగలు రేయి ఏకంచేసి ఆయన సాగించిన సుడిగాలి పర్యటనలు, రేవంతన్న సంక్షేమ పథకాలపై ప్రజలకు కల్పించిన భరోసా ఓట్ల వర్షంగా కురిసింది. మాట ఇస్తే తప్పని నైజంతో, అభివృద్ధిపై ఉన్న నిబద్ధతతో శీనన్న ప్రజాప్రభుత్వంలో తన మార్క్ రాజకీయాలను మరోసారి చాటిచెప్పారు.

## సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలలో పాల్గొన్న డాక్టర్ శ్రీ తుమ్మల యుగంధర్



ఖమ్మం:లోకల్ గైడ్:ఖమ్మం : సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతి సందర్భంగా స్థానిక పాండురంగాపురం సేవాలాల్ మహారాజ్ ఆలయం నందు ఆలయ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ శ్రీ తుమ్మల యుగంధర్ పాల్గొని మాట్లాడారు . లంబాడీల్లో జ్ఞానజ్యోతిని వెలిగించిన గొప్ప ఆధ్యాత్మిక గురువు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ . ప్రజల మేలు కోసం ఆయన అనేక ఉద్యమాలు చేశారు . బంజారాల సంస్కృతికి ఆధ్యాత్మికతను జోడిస్తూ దేశమంతా సంచరిస్తూ హితబోధ చేశారు . ఊరికి దూరంగా అడవిలో స్థిరమైన తండా వ్యవస్థను పటిష్ఠంగా నిర్మాణం చేసి జాతి ఐక్యత కోసం ఎంతో కృషి చేశారు . మూఢనమ్మకాలు , మాంసాహారం మద్యం వంటివి దూరంగా ఉండాలని పశుసంపదను అభివృద్ధి చేయాలని తోటి వారిని గౌరవిస్తూ ఆరోగ్యంగా ఉండాలని సమాజంలో గిరిజన జాతికి ఒక గౌరవం వన్నె తీసుకొచ్చిన మహనీయుడు సేవాలాల్ మహారాజ్ అని కొనియాడారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు దీపక్ చౌదరి , మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు , ఆత్మ కమిటీ చైర్మన దిరిశాల వెంకటేశ్వరరావు , నాలుగో డివిజన్ కార్పొరేటర్ దండ జ్యోతి రెడ్డి , ఆలయ నిర్వహణ కమిటీ అధ్యక్షులు మూడు బాల్ సింగ్ , ప్రధాన కార్యదర్శి మంగ్య నాయక్ , చక్రవర్తి నాయక్ , హతిరాం నాయక్ , మంగీలాల్ జాదవ్ , ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి బిక్షపతి రాథోడ్ , ఉపాధ్యాయ సంఘాల రాష్ట్రనాయకులు బానోత్ వీరు నాయక్ , ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ , రామారావు , పాపాలాల్ , సీతారాం , దేవ్ సింగ్ , బాలాజీ కిషన్ రాథోడ్ , బన్సీలాల్ , వీరన్న తదితరులు పాల్గొన్నారు .

## ఘనంగా శివ స్వాముల మహా పడిపూజ వెలుగొముల గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం



మిడ్జిల్ ఫిబ్రవరి 14: (లోకల్ గైడ్): మిడ్జిలు మండల పరిధిలోని వెలుగోముల గ్రామంలో శనివారం ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో శివ స్వాముల మహా పడిపూజ కార్యక్రమాన్ని గ్రామ ప్రజల సమిష్టి సహకారంతో శివ స్వాముల మహా పడిపూజ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు భారీ సంఖ్యలో భక్తులు హాజరై భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఉదయం వేద మంత్రోచ్చారణల మధ్య కార్యక్రమం ప్రారంభమైంది. ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి, భక్తులకు ఆశీర్వచనాలు అందించారు. ఆలయ ప్రాంగణం మొత్తం పుష్పాలతో అందంగా అలంకరించబడింది. భక్తులు శివనామస్మరణతో, భజనలతో ఆధ్యాత్మిక వాతావరనం నెలకొన్నది .శివ స్వాముల మహా పడిపూజలో భాగంగా ప్రత్యేక , అర్చనలు నిర్వహించారు. భక్తులు క్రమశిక్షణతో పూజా కార్యక్రమాలలో పాల్గొని తమ కోరికలను స్వామివారికి సమర్పించారు. మహిళలు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొనగా, యువత సేవా కార్యక్రమాలలో చురుకుగా వ్యవహరించారు. కార్యక్రమం అనంతరం గ్రామ చెన్నకేశవ ఆలయ కమిటీ మాజీ చైర్మన్ పోలేపల్లి నాగేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వందలాది మంది భక్తులకు రుచికరమైన ప్రసాద విందు ఏర్పాటు చేసి, సేవా భావంతో అన్నదానం చేశారు. అన్నదానంలో భాగంగా అన్నం, పులిహోర, కూరలు, చట్నీలు, స్వీట్లు వడ్డించారు. భక్తులు ఆనందంతో ప్రసాదాన్ని స్వీకరించారు ఈ కార్యక్రమంలో గురుస్వాములు వెంకటేష్ మధు మహేష్ సర్పంచ్ సువర్ణ ఆలయ మాజీ చైర్మన్లు లక్ష్మారెడ్డి విజయజి రవీందర్ రెడ్డి సాయిలు గ్రామస్తులు వీరాజీ పరమేశ్వర్ గౌడ్ పరమేశ్వర్ గారు రామకృష్ణ వెంకటయ్య గౌడ్ శివకుమార్ గౌడ్ జంగయ్య లతోపాటు తదితరులు పాల్గొన్నారు



# సాగు భూములన్నిటికి రైతు భరోసా ఇవ్వాలి

బిసామాజిక కార్యకర్త నర్సింహా



నారాయణపేట ఫిబ్రవరి 14(లోకల్ గైడ్) సాగు భూములన్నింటికి ప్రభుత్వం రైతు భరోసా డబ్బులు ఇవ్వాలని సామా జిక కార్యకర్త నర్సింహ డిమాండ్ చేశారు.తెలంగాణ ప్రభుత్వం ఖరీఫ్,రబీ సీజన్ అనకుండా సకాలంలో రైతు లకు పెట్టు బడి సాయం రైతు భరోసా డబ్బులు వారి బ్యాంక్ ఖాతాలలో జమ చేయాలని సామాజిక కార్యకర్త హెచ్.నర్సింహా,కూలీలు రోష న్ బీ,చిన్న కిష్టమ్మ,శశికళ, ఎల్లమ్మ,నిర్మల తదితరులు కోరారు.ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం ఎకరాలు 15 వేలు ఇవ్వాలి కానీ 12 వేలు మాత్రమే ఇస్తున్నారాని అన్నారు..అప్పుడు అలా మోసం చేసి 3వేలు తక్కుచేస్తే ఇప్పుడు కొత్తగా యాసంగిలో పంటలు వేసిన వారికి శాటి లైట్ ఆధారంగా మాత్రంగానే రైతు భరోసా ఇస్తాం అనడం రైతులకు తీరని అన్యాయం చేయడమేనని అన్నారు. పంటలు సాగు చేసే భూము లన్నిటికి రైతు భరోసా ఇవ్వా లని డిమాండ్ చేశారు. ఇప్పటికే చాలా ఆలస్యం అయ్యిందనీ వెంటనే రైతుల ఖాతాలలో డబ్బులు జమ చేసి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# గడ్డి మందు తాగినవారిని...

45 గంటల్లోపూ ఆసుపత్రికి తీసుకువస్తే బతికించవచ్చు

మెడికవర్ నెఫ్రాలజిస్టు రాంచందర్...




పెద్దపల్లి , ఫిబ్రవరి 14: (లోకల్ గైడ్)పారాకుట్ (గడ్డిమందు) తాగిన వారిని 45 గంటల్లోపు ఆసుపత్రికి తీసుకురాగలిగితే వారిని బతికించే అవకాశం ఎక్కువగా ఉంటుందని కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి నెఫ్రాలజిస్టు డాక్టర్ రాంచందర్ అన్నారు. శనివారం పెద్దపల్లి పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో ఎక్కువగా ఎండోసల్ఫాన్ మందు తీసుకునే వారని దానికి విరుగుడు ఉండడంతో దాదాపుగా అందరిని కాపాడగలిగామన్నారు. ఇటీవల ఆత్మహత్యలన్నీ గడ్డి మందుతోనే జరుగుతున్నాయన్నారు. విరుగుడు లేకపోవడం వల్ల చనిపోయే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. కానీ గడ్డి మందు తాగిన వారిని 4 నుంచి 5 గంటల్లోపు ఆసుపత్రికి తీసుకురాగలిగితే.. ఏయే సమయంలో ఏ ట్రీట్‌మెంట్ ఇవ్వాలి, ఏ మందులు ఇవ్వాలనేది సరిఅయెన సమయంలో ఇచ్చి ఐదారు దశల్లో చికిత్స అందిస్తూ బ్రతికించగలుగుతున్నామని తెలిపారు. ఇదే 56 సంవత్సరాల క్రితం గడ్డి మందు తాగితే 100 శాతం చనిపోయే పరిస్థితి నుంచి 25 శాతం బతికించే పరిస్థితికి తీసుకువచ్చామన్నారు. ఇప్పటి వరకు మెడికవర్‌లో గడ్డి మందు తాగిన 200 మంది షెపెంట్లను ట్రీట్ చేసి 52 మంది దాకా బతికించ గలిగామని వెల్లడించారు. స్పెషల్ ఫిల్టర్లు, అధునాతన చికిత్స సహాయంతో ఇది సాధ్యపడుతుందన్నారు. గడ్డిమందు తాగిన పేషెంట్‌ను తరలించేటప్పుడు ఆక్సిజన్‌ను పెట్టకూడదని తెలిపారు. ఆక్సిజన్‌తో లంగ్స్‌లోకి వెళ్లే ప్రమాదముందన్నారు. ఇక స్టోన్‌బెల్ట్‌గా పేరున్న ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రాంతాల్లో కిడ్నీల్లో రాళ్లు ఎక్కువగా వస్తాయన్నారు. ముఖ్యంగా షుగర్, బీపీ ఉన్న వాళ్లు స్టోన్స్‌ని సరిగా పట్టించుకోకపోవడం, కొంతమంది మామూలు నడుం నొప్పిగా భావించి పేయిన్ కిల్లర్స్ వాడడం అలవాటుగా మారిందని తెలిపారు. దీంతో కిడ్నీలు ఎక్కువగా డ్యామేజ్ అవుతున్నాయన్నారు. తగిన జాగ్రత్తలు తీసుకుంటే కిడ్నీ సమస్యల నుంచి బయటపడవచ్చని తెలిపారు.మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ విలేకరుల సమావేశంలో ఆసుపత్రి జనరల్ ఫిజీషియన్ డాక్టర్ నాగరాజు, క్రిటికట్‌కేర్ నిపుణులు డాక్టర్ ఉపేందర్‌రెడ్డి, మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, దాసరి చంద్రశేఖర్, బొంగోని హరీష్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న డాక్టర్ కోట నీలిమ



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 14 (లోకల్ గైడ్ ప్రతినిధి) హైదరాబాద్, ఎస్ఆర్ నగర్ డివిజన్ (బాపునగర్):నందుపీసీసీ వైస్ ప్రెసిడెంట్ మరియు సనత్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ కోట నీలిమ గారు శనివారం ఎస్ఆర్ నగర్ డివిజన్ బాపునగర్‌లో నిర్వహించిన సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు.రవి కిరణ్ , బాలు నాయక్, తరుణ్ జాదవ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా సంత్ సేవాలాల్ మహరాజ్ చిత్రపటానికి ఆమె పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, యావత్ భారతదేశం గర్వించదగ్గ ఆధ్యాత్మికవేత్త సంత్ సేవాలాల్ మహరాజ్ అని పేర్కొన్నారు. సమాజానికి ఆయన అందించిన సేవలను కొనియాడారు. గిరిజనుల సంక్షేమం మరియు అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అమీర్‌పేట్ డివిజన్ ప్రెసిడెంట్ ఎస్.ఎస్. రావు, శ్రీకాంత్ యాదవ్, పద్మావతి, పింకీ భాయ్, మదన్ సింగ్, ప్రతాప్ నాయక్, కృష్ణ కుమార్, అర్ఫాట్, మహేష్, వినోద్ , అనిత , రాజేష్, సునీత, అండలు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ మహానంద చౌదరి ఔదార్యం స్ఫూర్తిదాయకం

రంజాన్ పండుగ సందర్భంగా పలు ముస్లిం కుటుంబాలకు కిట్లు పంపిణీ హామీద్ షేక్




మిర్యాలగూడ ఫిబ్రవరి 14 (లోకల్ గైడ్,తెలంగాణ )చమిర్యాలగూడ పట్టణానికి చెందిన కృష్ణ సాయి హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ మహానంద చౌదరీ ఔదార్యం స్ఫూర్తిదాయకం, అభినందనీయమని నల్లగొండ జిల్లా ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్, హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్ పేర్కొన్నారు. వచ్చేవారం నుంచి రంజాన్ ఉపవాసదీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా పలు ముస్లిం కుటుంబాలకు రంజాన్ కిట్లు పంపిణీ చేసేందుకు డాక్టర్ మహానంద చౌదరీ ముందుకొచ్చారు. శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో రంజాన్ కిట్ల పంపిణీ కార్యక్రమంలో హమీద్ షేక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన



మాట్లాడారు. ప్రతి ఏడాది పవిత్ర రంజాన్ మాసంలో పలు ముస్లిం కుటుంబాలకు రంజాన్ కిట్లను అందజేస్తున్న డాక్టర్ మహానంద చౌదరీ సేవలు అద్వితీయమని హమీద్ షేక్ కొనియాడారు. రంజాన్ ఉపవాస దీక్షలను ముస్లిం సోదరసోదరీమణులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించుకొవాలని, ప్రతీ ఒక్కరిపై అల్లా అనుగ్రహం ఉండాలని ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీను,వహీద్, నర్సింహా, జయేష్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట; ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.



శంషాబాద్ ఫిబ్రవరి 9 (లోకల్ గైడ్); శంషాబాద్ మండలం పాల్మకూల్ గ్రామంలో సోమవారం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. గ్రామంలోని మహిళా సంఘాలు మరియు స్థానిక అవసరాల కోసం కేటాయించిన నిధులతో నిర్మించనున్న భవనాలకు ఆయన భూమి పూజ నిర్వహించారు. ఉపాధి హామీ పథకం ఎన్.ఆర్ఇజిఎస్ కింద మంజూరైన నిధులతో గ్రామ 3 (వివో) భవన నిర్మాణానికి 30 లక్షల రూపాయలతో శంకుస్థాపన చేశారు.15వ ఆర్థిక సంఘం నిధుల నుండి కేటాయించిన 20 లక్షల రూపాయలతో నిర్మించనున్న పల్లె దావకాన భవనానికి కూడా భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు.మహిళా సంఘాల బలోపేతానికి వివో భవనం ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. నిర్ణీత కాలపరిమితిలోగా నాణ్యతతో ఈ భవన నిర్మాణాలను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కట్కూరి కోటేశ్వర్ గౌడ్,డిప్యూటీ సర్పంచ్ గూడెపు కుమార్ మరియు వార్డు సభ్యులు ఎంపీడీఓ మున్ని , జిల్లా వైద్యాధికారి లలితా దేవి , వివిధ గ్రామాల సర్పంచులు, మండల కాంగ్రెస్ నాయకులు ,పాలమాకుల గ్రామ కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# సోషల్ మీడియాలో నాపై దుష్ప్రచారం

-పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటా

-నిరాధార ఆరోపణలపై చట్టపరంగా ముందుకెళ్తా...దొడ్ల ఈశ్వర్ రెడ్డి



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా :నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ ఎన్నికల్లో 19వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థికి వ్యతిరేకంగా తాను వ్యవహరించారని సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవం. నాకు 18వ వార్డు ఇన్చార్జిగా కాంగ్రెస్ పార్టీ బాధ్యతలు అప్పగించింది. నేను ఈ వార్డులో కాంగ్రెస్ పార్టీని గెలిపించడంతో పాటుగా ఇతర వార్డుల్లోనూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం నా వంతుగా ప్రయత్నించాను. ఇందులో భాగంగా 19 వ వార్డులోనూ కొందరికి నేను ఫోన్ చేయగా అందులో కొందరు ఓటర్లు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయము, బీఆర్ఎస్ పార్టీకే వేస్తామని చెప్పారని, అయితే ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న పార్టీకి ఓట్లు వేస్తే కాంగ్రెస్ పార్టీకి నష్టం జరుగుతుందనే ఉద్దేశంతో బిజెపి పార్టీకి వేయాలని వ్యూహాత్మకంగా మాత్రమే తాను చెప్పాను. ఇందులో నేను మాట్లాడిన పూర్తి మాటలు లేకుండా కొద్దిగా మాత్రమే కట్ చేసి ఆడియో రూపంలో సోషల్ మీడియాలో ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టను, నా వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీసే ఉద్దేశంతోనే కొందరు ఈ కుట్రలకు పాల్పడుతున్నారు. ఈ విషయంలో పార్టీ నిర్ణయమే అంతిమంగా ఉంటుంది. ఈ విషయంలో నేను పార్టీకి అంతర్గతంగా సమాధానం ఇస్తాను. రాజకీయంగా నా శత్రువులు చేసే ఈ చర్యలను నేను చాలానే చూశాను. పార్టీ ఈ విషయంలో ఎలాంటి చర్య తీసుకున్న నేను సమాధానం చెప్పి కట్టుబడి ఉంటాను. వ్యక్తిగతంగా, రాజకీయ నాయకునిగా నా నిజాయితీ, క్రమశిక్షణ సుదీర్ఘ ప్రయణంలో నాతోపాటు కలిసి పని చేసిన నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసు. ఇంకా ఎవరైనా సోషల్ మీడియాలో ఇలాంటి చీఫ్ ట్రిక్స్ కు పాల్పడితే సహించను. చట్ట ప్రకారం చర్యలకు సిద్ధం కావాల్సి ఉంటుంది.

# ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు

శంషాబాద్ , ఫిబ్రవరి 14; ( లోకల్ గైడ్);డిల్లి -హైదరాబాద్ ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు మెయిల్ ఘటన శనివారం శంషాబాద్ ఎయిర్పోర్టులో వెలుగు చూసింది. వెంటనే భద్రత అధికారులు అప్రమత్తమై శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో విమానాన్ని సేఫ్‌గా ల్యాండింగ్ చేశారు. వెంటనే తనిఖీలు చేయగా విమానంలో అనుమానిత బోమ్మ లభ్యం అయ్యింది. ఓ విమానయాన ప్రయాణికుడు మర్చిపోయిన బోమ్మగా సెక్యూరిటీ అధికారులు తేల్చేశారు.బాంబు బెదిరింపు ఫెక్‌గా తేల్చిన అనంతరము ఊపిరిపీల్చుకున్నారు.

# ప్రజల వద్దకే కౌన్సిలర్ కార్యక్రమానికి శ్రీకారం చుడుతా ప్రజా సమస్యల పరిష్కారానికి అధికార పార్టీని ప్రశ్నిస్తా

19 వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ మురళి



వనపర్తి జిల్లా ఫిబ్రవరి 14 (లోకల్ గ్రేడ్) తనపై నమ్మకంతో ప్రజలు భారీ మెజార్టీతో కౌన్సిలర్గా గెలిపించినందున వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఇంటింటికి కౌన్సిలర్ కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నట్లు 19వ వార్డ్ బీఆర్ఎస్ కౌన్సిలర్ మురళి తెలిపారు. శనివారం ఆంధ్రప్రభ ప్రతినిధితో ఆయన మాట్లాడుతూ కౌన్సిలర్ గా గెలవడం ప్రజలు ఇచ్చిన గొప్ప బాధ్యతని దాన్ని సక్రమంగా నిర్వర్తించాలంటే ప్రజలు కౌన్సిలర్ దగ్గరికి వచ్చి చెప్పుకునే పరిస్థితి ఉండదని దీనిని అధిగమించేందుకు తానే మార్నింగ్ వాక్ పెట్టుకొని వార్డులోని ప్రతి కాలనీలో ప్రజల దగ్గరికి వెళ్లి సమస్యల ను నోట్ బుక్ లో రాసుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అధికార పక్ష పాలకులను నిలదీస్తానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వార్డుల్లో ఒక్క అభివృద్ధి కూడా జరగలేదని విమర్శించారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు మాత్రమే కొనసాగాయని,మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ముందు చూపుతో వనపర్తికి కోట్లాది రూపాయల అభివృద్ధి పనులతో పాటు సంక్షేమ పథకాలు మంజూరు చేయించారని వివరించారు. వనపర్తి లో ప్రమాదాల నివారణ కోసం తాను ఓడిపోయిన పరవాలేదు కానీ రోడ్లను మాత్రం విస్తరించాలన్న సంకల్పం నెరవేర్చిన ఘనత నిరంజన్ రెడ్డికి దక్కుతుందని దాంతోపాటు బైపాస్ ఔటర్ రింగ్ రోడ్డును కూడా తీసుకురావడం జరిగిందని తెలిపారు. విద్యాపరంగా వనపర్తిలో అధునాతన కళాశాలలను ఏర్పాటు చేసిన ఘనత నిరంజన్ రెడ్డికి దక్కుతుందన్నారు. తన వార్డులో గత కౌన్సిలర్ హయాంలో డబల్ బెడ్ రూమ్ లలో కానీ, ఇతరత్రా పథకాల అమలులో అవకతవకలు జరిగాయని ఆరోపించారు. తన హయాంలో వార్డులో అవినీతి అక్రమాలకు అవకతవకలకు తావు లేకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తానని తెలిపారు. 2015లో టిఆర్ఎస్ లో తాను చేరిన నాటి నుంచి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి సహకారంతో వార్డులో అనేక పనులు చేయించానాని చెప్పారు. 200కు పైగా కొత్త రేషన్ కార్డులు ఇప్పించానాని,120 పైగా ఉజ్వల పథకం కింద సిలిండర్లు ఇప్పించానాని,గత మూడు దశాబ్దాలుగా ఎవరూ చేయని ఇండ్లపై విద్యుత్ వైర్లను తొలగింపజేసి కొత్తగా 50 విద్యుత్ స్తంభాలను వేయించి వీధిలైట్లు వెలిగేలా చేశానని వివరించారు. తనపై నమ్మకంతో వార్డు ప్రజలు కౌన్సిలర్ గా గెలిపించినందున వార్డు కూడలిలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తానని, ఇండ్లు లేనివారికి ఇల్లు ఇప్పిస్తానని సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందించేలా కృషి చేస్తానని తెలిపారు.

# ముసంపల్లి గ్రామానికి చెందిన కుడుదల కోటిరెడ్డికనపడుటలేదు.

కనిపిస్తే వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సెల్ నెంబర్ 8712 667670 ఎస్సై గోపాలరావు సెల్ నెంబర్ 949417506 కి సమాచారం ఇవ్వగలరు



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 14 ( లోకల్ గైడ్)నల్గొండ మండలం ముశం పల్లి గ్రామానికి చెందిన కుదుడుల కోటి రెడ్డి తండ్రి లింగా రెడ్డి, వయస్సు 58 సం,, ఇంటి నుండి కూలి పని నిమిత్తం నల్గొండ పట్టణంలోని భాస్కర్ థియేటర్ దగ్గరకి వచ్చి మళ్ళీ ఇంటికి తిరిగిరాలేదు. అడ్డా దగ్గర విచారించగా చండూర్ గ్రామానికి కూలి పని నిమిత్తం వెళ్ళినట్లు గా చెప్పినారు. ఇట్టి వ్యక్తి గురించిన ఎటువంటి సమాచారం తెలిసిన నల్గొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్, సెల్: 8712667670, ఎస్. ఐ గోపాల్ రావు సెల్: 9490417506 ని సంప్రదించగలరు

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎందుకు నెరవేర్చట్లేదు ఎందుకు..?

భద్రాద్రి జిల్లా, చర్ల : లోకల్ గైడ్ :చర్ల మండలం కేంద్రంలోని బీ ఎస్ పీ మండల కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షులు పాయల మోహన్ రావు అధ్యక్షతన సెక్టార్ల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బిఎస్పీ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి గుర్రాల దుర్గాభవాని హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం చర్ల మండలంలో ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని, అధికారంలో ఉన్నప్పటికీ ఎందుకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని, ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. నాడు ఎన్నికల సమయంలో చర్ల మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేస్తామని, వద్దిపేట చెక్కు డ్యామ్ ని నిర్మిస్తామని, వరద బాధితులకు మేరక ప్రాంతంలో 5 సెంట్ల ఇంటి స్థలం ఇస్తామని, మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేస్తామని ఎన్నో ప్రగల్ బాలు పలికి ఇప్పటివరకు ఈ ప్రాంత అభివృద్ధి ఇచ్చిన హామీలలో కాంగ్రెస్ పార్టీ




నాయకత్వం ఒక్కటి కూడా చేసిన పరిస్థితి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి, టిఆర్ఎస్ పార్టీకి గాని భద్రాచలం నియోజకవర్గం ప్రాంతాన్ని ప్రజలను అభివృద్ధి చేసి ఆలోచన ఏమాత్రం లేదని విమర్శించారు. ఈ సమావేశంలో పార్టీ నియోజకవర్గ అసెంబ్లీ అధ్యక్షులు, కొండా చరణ్,నియోజకవర్గ అసెంబ్లీ ఉపాధ్యక్షులు పడగల వెంకట్ , అసెంబ్లీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సామల ప్రవీణ్, పార్టీ దుమ్ముగూడం మాజీ మండల అధ్యక్షులు కొండా ప్రమోద్, దుమ్ముగూడెం మండలం ప్రధాన కార్యదర్శి జక్కా వెంకటేశ్వర్లు, దుమ్ముగూడెం మండల కార్యదర్శి కొప్పుల జయసింహ, చర్ల మండల ఉపాధ్యక్షులు ఎస్కే జహీరుద్దీన్ భాష ,చర్ల మండల ప్రధాన కార్యదర్శి



చాప భాస్కర్, పార్టీ మండల కోశాధికారి పంబి కుమారి, పార్టీ మండల ఈసీ మెంబర్ చిట్టిమల్ల సుజాత, సెక్టార్ నాయకులు సోలం శ్రీమూర్తులు, ఉప్పరగూడెం ఉపసర్పంచ్ సోలం మంగతాయి, ఉప్పరగూడెం పంచాయతీ వార్డు మెంబర్ పాయల ప్రమీల, పార్టీ నాయకులు వెంకటలక్ష్మి, కాక నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ పోలీస్ స్టేషన్‌లో సిటీ సిపి సజ్జనార్ ఆకస్మిక తనిఖీ






శంషాబాద్, ఫిబ్రవరి 14;(లోకల్ గైడ్ లోకల్ గైడ్) : హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ శ్రీ వి.సి. సజ్జనార్, ఐపిఎస్ గారు శుక్రవారం శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం లోని పోలీస్ అవుట్‌పోస్ట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన స్టేషన్‌లోని జనరల్ డైరీ, రిసెప్షన్ రిజిస్టర్లు, పెండింగ్‌లో ఉన్న పిటిషన్లు మరియు విచారణ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు.స్టేషన్ పనితీరును సమీక్షించిన అనంతరం, సమర్థతను మరియు సమన్వయాన్ని పెంచేందుకు సిబ్బందికి కమిషనర్ గారు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు త్వరితగతిన ఫిర్యాదుల పరిష్కారం: బాధితుల నుండి వచ్చే ప్రతి పిటిషన్‌పై విచారణాధికారులు సమగ్ర నివేదికలు రూపొందించాలని, ఫిర్యాదులను నిర్ణీత సమయంలో పరిష్కరించి బాధితులకు సత్వర న్యాయం అందించాలని ఆదేశించారు.అంతర్రాష్ట్ర సమన్వయం: ఇతర రాష్ట్రాలకు సంబంధించిన కేసుల్లో వేగంగా స్పందించేందుకు వీలుగా, దేశవ్యాప్తంగా ఉన్న అన్ని విమానాశ్రయాల ఎస్‌హెచ్‌ఓల తాజా సంప్రదింపు వివరాలను స్టేషన్‌లో అందుబాటులో ఉంచాలని సూచించారు.

### మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం:

డ్రగ్స్ సరఫరా మరియు సంబంధిత నేరాలను అరికట్టేందుకు నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని, పక్కా సమాచారంతో నిందితులను పట్టుకోవాలని స్పష్టం చేశారు.

### ప్రయాణికుల భద్రత - క్రమశిక్షణ:

విమానాశ్రయంలో మద్యం మత్తులో హల్చల్ చేసేవారు, మహిళా ప్రయాణికుల పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అటువంటి వ్యక్తులను ‘బ్లాక్ లిస్ట్‘లో పెట్టేందుకు బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకోవాలని తెలిపారు.

### పోలీస్ హెల్ప్ డెస్క్:

విమానాశ్రయానికి వచ్చే ప్రయాణికులకు అవసరమైన సహాయం అందించేందుకు అరైవల్ ఏరియాలో ప్రత్యేకంగా ‘పోలీస్ హెల్ప్ డెస్క్‘ ఏర్పాటు చేయాలని కమిషనర్ సూచించారు.

### నేరస్తులపై నిఘా:

విమానాశ్రయ పరిసరాల్లో నేరాలను అదుపు చేసేందుకు, అంతర్రాష్ట్ర దొంగలు మరియు పాత నేరస్తుల పూర్తి సమాచారంతో కూడిన డేటాబేస్‌ను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని ఆదేశించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో శంషాబాద్ డిసిపి శ్రీ.బి. రాజేష్, ఏసిపి శ్రీ. శ్రీకాంత్ గౌడ్ మరియు ఇన్ స్పెక్టర్ శ్రీ. కనకయ్య సంపతి తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణ భారత కన్వీనర్‌గా యర్రం శ్రీరాంరెడ్డి నియామకం




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): భారతదేశంలో ప్రముఖ ప్రజాస్వామ్య రైతు సంస్థగా పేరొందిన భారతీయ కిసాన్ సంగతన్ (బీకేఎస్) దక్షిణ భారత కన్వీనర్‌గా యర్రం శ్రీరాం రెడ్డిని నియమించింది. రైతుల సమగ్ర అభివృద్ధి, స్వావలంబన, ప్రభుత్వ పథకాల అమలు బలోపేతం దిశగా ఈ నియామకం కీలకంగా భావిస్తున్నారు. దక్షిణ భారత రాష్ట్రాలలో వ్యవసాయ నూతన సాంకేతికత, రైతు సంక్షేమం, ప్రభుత్వ పథకాల లబ్ధి రైతులకు చేరేలా సమన్వయం చేయడం తన ప్రధాన లక్ష్యమని శ్రీరాం రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పంట బీమా పథకాలు సమర్థంగా అమలు చేయడం, అన్ని పంటలకు కనీస మద్దతు ధరలు (ఏంఎస్ పి) హామీ ఇవ్వడం, సాగునీటి ప్రాజెక్టులను వేగవంతం చేయడం, అప్పుల బారిన పడిన రైతులకు ఉపశమనం కల్పించడం వంటి అంశాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రైతులు దేశానికి వెన్నెముక మాత్రమే కాక జీవనాడి అని పేర్కొన్నారు. తనపై నమ్మకం ఉంచిన బీకేఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కమ్ జాతీయ కన్వీనర్ యర్రం వెంకటరెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పీఎం కిసాన్ సమాన్ నిధి, కిసాన్ క్రెడిట్ కార్డు వంటి ప్రభుత్వ పథకాలు గ్రామీణ ప్రాంతాల చివరి రైతు వరకు చేరేలా కృషి చేస్తానని తెలిపారు.

# నేడు స్థానిక 22వ డివిజన్ సంభాని నగర్ ప్రాంతంలో జన శిక్షణ్ సంస్థాన్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ (టైలరింగ్, బ్యూటీషన్)



ఖమ్మం నియోజకవర్గం:- (ఖమ్మం లోకల్ గైడ్,) నేర్చుకున్న అభ్యర్థులకు సర్టిఫికెట్ అందించుటకు ముఖ్య అతిథిగా హాజరై, అభ్యర్థులకు సర్టిఫికెట్లు అందించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ శ్రీ తుమ్మల యుగంధర్ గారు, పాల్గొన్న స్థానిక కార్పొరేటర్ చామకూరి వెంకన్న గారు, జిల్లా నాయకులు కమర్తపు మురళీ గారు,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు గారు,నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి గారు, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# అత్తాపూర్ చిన్న అనంతగిరి శివాలయంలో మూడు రోజులపాటు శివరాత్రి మహోత్సవాలు.



రాజేంద్రనగర్ ఫిబ్రవరి 14, (లోకల్ గైడ్ ): చిన్న అనంతగిరి శివాలయంలో శ్రీ ప్రణవ భక్త సమాజము ఆధ్వర్యంలో 14వ తేదీ నుంచి 16 వ తేదీ వరకు మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా మహాశివరాత్రి మహోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ప్రణవభక్త సమాజం అధ్యక్షులు మొండ్రా నర్సింహా, ప్రధాన కార్యదర్శి పుస్తకాల అశోక్ లు తెలిపారు. శనివారం ఉదయం 4:00 గంటలకు సుప్రభాత సేవ, గణపతి, ఆంజనేయస్వామి, పరమ శివునికి అభిషేకము, ఉమామహేశ్వరి అమ్మ వారికి అభిషేకము, కుంకుమార్చన, గణపతి హోమము, నవగ్రహ విశేష పూజలు శ్రీ ప్రణవ భక్త సమాజం అధ్యక్షులు మొండ్ర నర్సింహా ఆధ్వర్యంలో ప్రారంభమైంది. గణపతి హోమము తర్వాత పూర్ణాహుతి అన్న ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో కోశాధికారి స్తోత్ర భాష్యం హరినాథ్, కార్యదర్శులు కొండమీది హరినాథ్, రావుల గండయ్య, , ముఖ్య సలహాదారులు నారగూడెం మల్లారెడ్డి, కొలన్ సుభాష్ రెడ్డి, మ్యాడం రామేశ్వర్ రావు, మొండ్ర కొమురయ్య,మ్యాడం మధుసూదన్, ఎస్. జయానంద్ రెడ్డి, హోమం లో పాల్గొన్న దంపతులు ప్రచార కార్యదర్శులు సాబాద స్వప్న విజయ్ కుమార్, సింగాపురం శృతి మహేశ్వర్ రెడ్డి, మొండ్ర అయిలయ్య, పెంటల సుధాకర్ రెడ్డి, మ్యాడం రాము, కే. కిరణ్ చారి, కాకులారం కృష్ణ చెట్టిగారి చిన్న నరేందర్, సులిగే వెంకటేష్, కాడెం నర్సింగ్ రావు, కొంగళ్ల ప్రసాద్, సత్యనారాయణ రెడ్డి, సహదేవ రెడ్డి, సులిగే రమేష్, తుల్జగారి లలిత శ్రీరాములు, ఎల్. వెంకటేష్, కైల రవీందర్ రెడ్డి, గొరిగి రాజు, బంగి శ్రీనివాస్, పాత్లావత్ రమేష్ నాయక్, మొండ్ర రాజు, యం. బాలసుబ్రమణ్యం, యూ. శ్రీకాంత్, సోమవారం సురేందర్, తాటి రాజు, పవన్ భారతి చంద్రశేఖర్ దంపతులు, భక్తులు పాల్గొన్నారు.

# కోటిలింగాల జాతరకు సర్వం సిద్ధం




ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఫిబ్రవరి 14 : సింగరేణి మండలం పోలంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీ కోటిలింగాల దేవాలయంలో మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించనున్న జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా సర్పంచ్ హేమలత బాలాజీ, మండల పంచాయతీ అధికారి మల్లెల రవీంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా సహా పరిసర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉన్నందున ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జాతర ప్రాంగణంలో పారిశుద్ధ్య పనుల కోసం ఆరు బృందాలను నియమించినట్లు వెల్లడించారు. అలాగే వివిధ శాఖల సమన్వయంతో స్వామివారి దర్శనం సాఫీగా జరిగేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. భక్తుల సౌకర్యార్థం తాగునీరు, విద్యుత్, రవాణా తదితర సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఆలం వెంకటేశ్వర్లు, భాగ్యనగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ హిరాలాల్, గ్రామపంచాయతీ కార్యదర్శులు అనిల్, నెహ్రూ, నిరంజన్ కుమార్, సంతోష్ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఓంకారేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



మిడ్జిల్ ఫిబ్రవరి 14:(లోకల్ గైడ్):మిడ్జిల్ మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో ఓంకారేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.బ్రహ్మోత్సవాల సందర్భంగా ట్రాక్టర్ ట్రాలీ రివర్స్ పోటీలను నిర్వహించారు. పోటీలకు మంచి స్పందన లభించింది. మొదటి బహుమతిగా రూ.2,000, రెండో బహుమతిగా రూ.1,000, మూడో బహుమతిగా రూ.500 నగదు బహుమతులను ప్రకటించారు. మొదటి బహుమతి సత్తి, రెండో బహుమతి వెంకీ నరసింహ, మూడో బహుమతి సంజీవలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాములు, ఉపసర్పంచ్ అర్జున్, హరికృష్ణ, రఘు, దామోదర్, గణపతి రెడ్డి, సంజీవ, మధు, శరన్, యాదయ్య, రాజన్న, నాగమైసయ్య, నరసింహ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# ప్రభుత్వం గుర్తించే వరకు శివపార్వతుల కళ్యాణం జరిపిస్తాము

## సోమన్న సన్నిధిలో శివపార్వతుల కల్యాణం చూతుము రండి

## శరవేగంగా పనులు పూర్తి చేస్తున్న శివయ్య భక్తులు

## స్వచ్ఛందంగా ముందుకు వస్తున్న మూడు తండా యువత




భద్రాద్రి జిల్లా, జూలూరుపాడు : లోకల్ గైడ్ : జూలూరుపాడు మండలం బేతాళ పాడు పంచాయతీ లో మూడు తండా లకు అతి సమీపం లో ఉన్న సోమన్న ఆలయ సన్నిధి (సోమన్న గుట్ట) లో మహాశివరాత్రి సందర్భంగా ప్రతి సంవత్సరం లాగానే అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం జరిపించుటకు మూడు తండాల యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కళ్యాణం జరిపించుటకు పనులు శరవేగంగా పూర్తి చేశారు. అక్కడక్కడ కొన్ని అనివార్య కారణాలవల్ల కొందరు కళ్యాణ పనులకు దూరంగా ఉండవలసి వచ్చిన, శివపార్వతుల కళ్యాణం జరిపిస్తాం అని బేతాళ పాడు గ్రామ పంచాయతీ పీక్ల తండా పంతులు తండా టాఖ్యా తండ మూడు తండాల యువత వారం రోజులు శ్రమించి శివ పార్వతి ల కళ్యాణం పనులు పూర్తి చేశారు. కళ్యాణ మహోత్సవం వీక్షించేందుకు వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు భక్తులకు అసంఘటిత సమస్యలు లేవనెత్తకుండా సకల సౌకర్యాలతో కళ్యాణ మండపం ఏర్పాటు చేసినట్లు వివరించారు. మహాశివరాత్రి రోజున రాత్రి 12 గంటల 30 నిమిషాలకు స్వామివారి కల్యాణం వేడుకలు జరుగుతాయి తెల్లవారి ఉదయం నుండి స్వామివారి దర్శనం అనంతరం స్వామి వారి నైవేద్య తీర్థ ప్రసాదాల తో స్వామివారి ఆశీస్సులు కు అందుకొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని స్వచ్ఛందంగా ఆలయ కళ్యాణ పనులు చేస్తున్న శివ భక్తులు వివరిస్తున్నారు. ఈ కళ్యాణ మహోత్సవానికి కొత్తగూడెం సుజాతనగర్ జూలూరుపాడు మండల ప్రజలు ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు పాల్గొని జయప్రదం చేయగలరు. సోమన్న ఆలయ అభివృద్ధి పనులు చేపట్టాలని , ప్రభుత్వం నుండి గుర్తింపు వచ్చిన రాకపోయినా ప్రభుత్వ అధికారులు చొరవ చూపి కనీస సౌకర్యాలు అయినటువంటి బోరు బావి ద్వారా మంచినీటి సదుపాయం తో పాటు కరెంటు సదుపాయం మంజూరు చేయాలని గ్రామ ప్రజలు కోరారు. గ్రామ పంచాయతీ ప్రజలకు పెద్ద మనసుపెట్టి ప్రతి ఒక్క మనిషి ఆర్థికంగా అభివృద్ధి పొంది ప్రతి ఒక్క శివ భక్తులు ఆలోచించి అభివృద్ధి వైపు అడుగులు వేయాలని శివపార్వతుల కళ్యాణ నిర్వహణ కమిటీ సభ్యులు స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమిష్టి కృషి ఫలితం వైరా మున్సిపాలిటీ గెలుపు.

## జూలూరుపాడు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంగీలాల్.



జూలూరుపాడు లోకల్ గైడ్ ఫిబ్రవరి 15 జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమిష్టిగా కలిసి పోరాడిన ఫలితమే వైరా మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కారణం,వైరా శాసనసభ్యులు మాలోతు రామదాసు నాయక్ ఆదేశాలను అనుసరిస్తూ జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ కమిటీకి వైరా మున్సిపాలిటీ బాధ్యత కట్టబెట్టిన మూడు వార్డుల కాంగ్రెస్ పార్టీ గెలుపుకై నాతోపాటు కాంగ్రెస్ పార్టీకి ఎన్నింటి ఉన్న ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు అభిమానులకు నా మాటకు విలువిస్తూ కాంగ్రెస్ పార్టీకి వెన్నంటి ఉన్న ప్రతి ఒక్కరికి పేరు పేరు కృతజ్ఞతాభినందనలు తెలిపిన జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంగీలాల్ నాయక్ మాట్లాడుతూ పరోక్షంగా ప్రత్యక్షంగా కాంగ్రెస్ పార్టీకి వెన్నంటి ఉన్న జూలూరుపాడు మండల ఉమ్మడి ఖమ్మం జిల్లా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, జిల్లా ఓ బి సి అధ్యక్షులు అల్లడి నరసింహారావు, జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు లచ్చు నాయక్, మండల ఓబీసీ అధ్యక్షులు ఆర్కే నాయుడు, జూలూరుపాడు మండల మహిళా అధ్యక్షురాలు గుగులోతు ప్రియాంక నాయక్, కాంగ్రెస్ నాయకులు గూగుల్ లోతు రాంబాబు నాయక్, కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు కు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# గెస్ట్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న బాటనీ ఇంగ్లీష్,తెలుగు,కామర్స్,కంప్యూటర్,జువాలజీ గెస్ట్ లెక్చరర్ పోస్టులలో ఆంగ్ల మాధ్యమంలో బోధించడానికి అర్హులైన అభ్యర్థులు ఈనెల18లోగా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు.సంబంధిత సబ్జెక్టులో పీజీలో 55శాతం మార్కులతో పాటు(ఎస్సీ,ఎస్టీలకు 50శాతం) పీహెచ్డీ అర్హత కలిగిన వారికి ప్రథమ ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు.పీహెచ్డీ లేనిపక్షంలో నెట్ అర్హత కలవారికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.నెట్ తర్వాత స్లెట్,సెట్ అర్హత గల వారిని తీసుకుంటామని తెలిపారు.పై అర్హతలు అభ్యర్థులు లేనిపక్షంలో సంబంధిత సబ్జెక్టులో పీజీ చేసిన వారిని పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు.డిగ్రీ స్థాయిలో బోధన అనుభవానికి ప్రాధాన్యం ఉంటుందని పేర్కొన్నారు.విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో బోధించవలసి ఉంటుందని స్పష్టం చేశారు.ఎంపికైన వారికి ఒక్కో పీరియడ్ కు 390రూపాయల చొప్పున రోజుకు గరిష్టంగా 4పీరియడ్లను ఇవ్వడం జరుగుతుందని,గరిష్టంగా నెలకు 72పీరియడ్లకు గాను 28,080 రూపాయల రెమ్యూనరేషన్ లభిస్తుందని వివరించారు.ఇంటర్వ్యూలు మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల జిల్లా ఐడి కళాశాలలో నిర్వహించినట్లు తెలిపారు.ఇంటర్వ్యూ నిర్వహించే తేదీ సమయం సమాచారం మీకు ప్రత్యక్షంగా ఫోన్ ద్వారా మెసేజ్ వాట్సాప్ ద్వారా తెలియజేయడం జరుగుతుందని ప్రిన్సిపాల్ తెలియజేశారు.దరఖాస్తుకు సర్టిఫికెట్లు జారీచేయాలని,గెస్ట్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలనుకునే అభ్యర్థులు1వ తరగతి నుంచి డిగ్రీ వరకు బోనఫైడ్ అండ్ కండక్ట్ సర్టిఫికెట్లతోపాటు టెన్త్,ఇంటర్,డిగ్రీ,పీజీ,పిహెచ్డి,నెట్, సెట్ తదితర ధ్రువీకరణ పత్రాల జిరాక్స్ లతోపాటు ఆధార్ కార్డు,లోకల్ సర్టిఫికెట్ జిరాక్స్ ప్రతులను దరఖాస్తుతో పాటు జత చేయాలని ప్రిన్సిపల్ తెలిపారు.దరఖాస్తులను బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని కార్యాలయంలో ఈనెల18న సాయంత్రం 4గంటల లోపు అందజేయాలని సూచించారు.వివరాలకు సందేహాలకు 9959269975 ఫోన్ నెంబర్ లో సంప్రదించాలని తెలిపారు.

# రోడ్డెప్పుడు వెస్తారు...! మహాప్రభో...!!

## ఇకనైనా రోడ్ల మరమ్మతులు చేయకపోతే బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో భారీ ధర్నాలు తప్పవుబీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు డిమాండ్



భద్రాద్రి జిల్లా, చర్ల : లోకల్ గైడ్ :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలో ఉన్న బస్టాండ్ నుండి తాలిపేరు ప్రాజెక్టు, సాయిబాబా మందిరంకు, ఏకలవ్య పాఠశాలకు, ప్రభుత్వ కాలేజీకి వేళ్ళే రోడ్డును ఎప్పుడు వేస్తారు మహాప్రభో అని చర్ల బీఆర్ యస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు డిమాండ్ చేశారు. ఈ రోడ్డు కోసం గతంలో 2 సార్లు బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నాలు చేసారని, అయినా అధికారులు, ప్రజాప్రతినిధులు కాని పట్టించుకునే నాథుడే లేరని, ఈ రోడ్డు 2025 జనవరిలో రూ 1 కోటి 10 లక్షలు మంజూరు చేశారని తెలిపారు. పంచాయతీ ఎన్నికలకు ముందు అడవుడిగా ఎమ్మెల్యే ఆగస్టులో శంఖుస్తాపన చేసి, ఈ రోడ్డు మంజూరు అయి 2 వ సంవత్సరాల్లో అడుగు పెట్టినా, ఈ రోడ్డు వేయించాలని ఆలోచన మర్చి పోయారని అన్నారు. ఈ రోడ్డు మీద అనేక గిరిజన గ్రామాల ప్రజలు ప్రయాణం చేస్తున్నారని, కాలేజీ విద్యార్థులు దేవాలయలకు వెళ్లే ప్రజలు లక్ష్మీకాలని, దేవనగరం, దోసిల్లపల్లి, పెద్దమిడిసిలేరు, తిప్పాపురం, గ్రామస్తులు ప్రయాణం చేస్తున్నారని, అడుగు గోతులతో పాడై టూ వీలర్స పై ప్రయాణం చేసే ప్రజలు క్రిందపడి గాయాల పాలవుతున్నారని, ఇది ఇలాగే ఉంటి ప్రాణాపాయం ఉందన్నారు. దీనికి తోడు గ్రావెల్ తోలే లారీల వల్ల ఈ రోడ్డు పాడవుతుందని, అక్కడ ప్రజలకు రాత్రులు నిద్ర పట్టక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, ఇప్పటికైనా భద్రాచలం నుండి చర్ల ప్రయాణంలో లారీల వలన గోతుల వలన దుమ్ము దూళీతో నిండి పోయిందని, అభివృద్ధి జరకపోగా రోగాలు దగ్గు, గొంతు ఇన్ఫెక్షన్ బాగ అభివృద్ధి చెందాయని అన్నారు. అనేక రోడ్డు ప్రమాదాలు, గత 4 రోజుల క్రితం గోతుల వలన లక్ష్మీనగరం వద్దు లారీ కింద పడి ఒక మహిళ మృతి చెందిందని, ఆదివారం రాత్రి శివరాత్రి సందర్భంగా గిరిజన గ్రామాల నుండి వేలమంది తేగడ చర్ల దేవాలయాలను సందర్శిస్తారని, ఈ గోతుల వలన లారీల వల్ల ప్రమాదాలు జరగవచ్చని, ఇకనైనా ఈ రోడ్డు వేయించి, భద్రాచలం నుంచి చర్ల వరకు గోతులు పూడ్పించాలని, లేనియెడల మరోసారి బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ధర్నా చేస్తామని తెలిపారు.

# భయపడకుండా చదవండి ఉత్తమ మార్కులు సాధించండి

## పాఠశాల భవనాన్ని త్వరగా నాణ్యతగా పూర్తి చేయండి

## అదనపు కలెక్టర్ రెవెన్యూ మధుసూదన్ నాయక్



మహబూమహబూబ్ నగర్ మండలం లోకల్ గైడ్ :రామిరెడ్డిగూడెం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను సందర్శించడం జరిగింది అక్కడ పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీలకు వచ్చిన ఎమ్మెల్యేలు జరుగుచున్న పరీక్షలకు ఏ విధంగా సిద్ధమవాలో వారికి తరగతి గదిలో కొన్ని సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది భయపడకుండా చదవడం అన్ని సబ్జెక్టుల్లో పట్టు సాధించడం సందేహాలు ఉంటే ఉపాధ్యాయునులతో ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకుని పరీక్షల్లో భయపడకుండా వ్రాయాలని విద్యార్థినిలకు సూచించడం జరిగింది. మరియు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది.జడ్చర్ల మండలం లో ఉదండాపూర్ వల్లూరు భూ నిర్వాసితుల కోసం ఒకే చోట నిర్మిస్తున్న ++2 అంతస్తుల భవనాలు ప్రాథమిక పాఠశాల, ఉన్నత ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల భవనాలను పరిశీలించడం జరిగింది నిర్మాణానికి సంబంధించిన ఏజెన్సీ వారిని నిర్మాణాన్ని నాణ్యతగా త్వరగా పూర్తి చేయాలని ఆదేశించడం జరిగింది మహబూఇందుకోసం 7 కోట్ల 55 లక్షల తో నిర్మిస్తున్న భవనాన్ని నిర్మాణ ని పర్యవేక్షణ చేయాలని ఈడబ్ల్యు ఐ డి సి అధికారులకు ఆదేశించడం జరిగింది

# ఘనంగా మెరీడియన్ స్కూల్ ప్రారంభోత్సవం.



హనుమకొండ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ విద్యార్థులకు నాణ్యమైన,ఉన్నత విద్యను అందించాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. విద్యారంగంలో కొత్త నిర్వచనాన్ని అందించేందుకు హనుమకొండ పరిసర ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్యాను అందించడం కోసం మెరీడియన్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆరెపల్లి లో శనివారం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్న ఈ తరుణంలో విద్యార్థులకు నాణ్యమైన,ఉన్నత విద్యను అందించాలనేటువంటి దృఢ సంకల్పంతో మెరీడియన్ పాఠశాలలను ఏర్పాటు చేసిన యాజమాన్యానికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఇంటర్నేషనల్ స్థాయి లో విద్యను హనుమకొండ పరిసర వాసులకు అందించాలనే అటువంటి వారి ఆలోచన విధానాన్ని ఈ సందర్భంగా అభినందించారు. రాష్ట్ర రాజధానిలో అనేక బ్రాంచులు కలిగిన మెరీడియన్ సంస్థ హనుమకొండ లో విద్యార్థులకు మంచి విద్యను అందించి ఉన్నత, ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని, అందుకు యాజమాన్యం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఇనుగాల వెంకటరామిరెడ్డి,హన్మకొండలోని ప్రైవేటు పాఠశాలల యజమాన్యాలు,రాజేష్,శ్రీకాంత్ రెడ్డి,జెన్నారెడ్డి,చంద్రశేఖర్,సతీష్, ప్రొఫెసర్ వడ్డే రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ కాలంలో ని శివాలయంను విద్యుత్ కాంతులతో అలంకరింపు



పెద్ద వంగర (లోకల్ గైడ్ ) మండలంలోని చిన్నవంగర గ్రామంలో కాకతీయుల కాలంలో నిర్మించిన అతి ప్రాచీన శివాలయం మహాశివరాత్రి సందర్భంగా విద్యుత్ కాంతులతో గుడి గోపురాన్ని అలంకరించారు.గ్రామ సర్పంచ్ ముస్కు పూలమ్మ ఉప సర్పంచ్ యాసారపు రవి, పాకనాటి అజిత్ రెడ్డి పాకనాటి సోమిరెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాకనాటి రామ్ రెడ్డి,గ్రామ ప్రజల అందరి సహకారంతో మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించుటకు ఏర్పాట్లు చేశారు.భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి అని గ్రామ సర్పంచ్ ముస్కు పూలమ్మ అన్నారు. మహాశివరాత్రి సందర్భంగా ఆదివారం రోజు మధ్యాహ్నం అన్న ప్రసాదం వితరణ ఏర్పాటు చేశారు.భక్తులందరూ పాల్గొని అన్న ప్రసాదమును స్వీకరించగలరు అని పాకనాటి అజిత్ రెడ్డి అన్నారు.

# రాష్ట్ర ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఫిబ్రవరి 14. (లోకల్ గైడ్).రాష్ట్ర రోడ్లు భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రాష్ట్ర ప్రజలందరికీ మహాశివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఆ భోళాశంకరుని ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు.శివయ్య అనుగ్రహంతో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, ముఖ్యంగా రాష్ట్ర మౌలిక సదుపాయాలు, రోడ్ల నెట్‌వర్క్ బలోపేతం కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు."లయకారుడైన ఆ పరమశివుడు అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, ఈ పవిత్ర లింగోద్భవ కాలం అందరికీ ప్రశాంతతను చేకూర్చాలని మనసారా కోరుకుంటున్నాను" అని మంత్రి పేర్కొన్నారు.మహాశివరాత్రి జరుపుకుంటున్న భక్తులందరికీ, ముఖ్యంగా ఆలయాలకు వెళ్లే ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రోడ్ల నిర్వహణపై అధికారులకు తగు సూచనలు చేశారు.

## మున్సిపల్ ఎన్నికల్లో తల్లీకూతుళ్ళ ఘన విజయం



వనపర్తి ఫిబ్రవరి (లోకల్ గైడ్).....14 వనపర్తి మున్సిపాలిటీలో శుక్రవారం నిర్వహించిన ఎన్నికల ఓట్ల లెక్కింపులో తల్లి కూతుర్లు భారీ మెజార్టీ సాధించి మున్సిపల్ కౌన్సిలర్ గా ఎన్నికయ్యారు. వేరువేరు వార్డులు, వేరువేరు పార్టీల నుంచి ఇద్దరు ఎన్నిక కావడం విశేషం. వనపర్తి పురపాలక సంఘ పట్టణంలోని 22వ వార్డు కు చెందిన ఏరువ అరుణ మెకానిక్ శ్రీనివాసులు, బిఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేసి విజయం సాధించింది. కాంగ్రెస్ అభ్యర్థి పై 255 ఓట్ల భారీ మెజార్టీతో ఆమె గెలుపొందారు. అదేవిధంగా 15వ వార్డుకు చెందిన ఏరువ సౌమ్య కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసి ఘన విజయం సాధించింది. తన సమీప బీఆర్ఎస్ ప్రత్యర్థి పై 521 ఓట్ల భారీ మెజార్టీతో విజయం సాధించింది. ఏరువ అరుణ, ఏరువ సౌమ్య ఇద్దరు కూడా తల్లి కూతుర్లు. అధికార పక్ష పార్టీకి చెందిన కూతురు, ప్రతిపక్ష పార్టీకి చెందిన తల్లి ఇద్దరు కూడా కౌన్సిలర్లుగా గెలుపొంది మున్సిపల్ కౌన్సిల్లో అడుగు పెట్టబోతుండడంతో ఆ కుటుంబాల్లో ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.



### షాద్‌నగర్ చైర్మన్ పీఠం అందే మోహన్‌కే..

## యూత్ కాంగ్రెస్ కోరారు

యువ నాయకుడు అందే మోహన్‌కు మున్సిపల్ చైర్మన్ అవకాశం..

యూత్ కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా సెక్రటరీ బి నరేంద్ర

షాద్ నగర్ చైర్మన్ పదవికి యువ నాయకుడు అందే మోహన్ కే ఇవ్వాలని యూత్ కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా సెక్రెటరీ బి.నరేందర్ కోరారు



లోకల్ గైడ్ న్యూస్ కొందుర్గు:షాద్ నగర్ మున్సిపల్ ఎన్నికలలో అత్యధిక సీట్లను గెలుచుకొని కాంగ్రెస్ మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకుంది. మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులు చైర్మన్ ను ఎన్నుకోవాల్సి ఉంటుంది. షాద్ నగర్ పట్టణ కాంగ్రెస్ లో యువ నాయకుడు అందేమోహన్ కీలక పాత్ర పోషిస్తున్నారు.ఎమ్మెల్యే శంకర్ వెంబడి ఉంటూ నిరంతరం అనునిత్యం ఉంటూ ఏ కార్యక్రమాలు ఏ ప్రజా సేవనైనా జరిగినా యువకులను భారీ మొత్తంలో చేర్చడంలో ముఖ్య పాత్ర పోషిస్తూ కార్యక్రమాలు విజయవంతం చేస్తున్నాడే. అదేవిధంగా మున్సిపల్ ఎన్నికల్లో 15 మంది గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థులో నుండి అత్యధిక మెజార్టీతో యువ నాయకుడు అందేమోహన్ సంచలనం సృష్టిస్తూ విజయం సాధించారు. మున్సిపల్ చైర్మన్ పదవి యువకులకే ఇవ్వాలని భారీ ఎత్తున యువకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, పట్టణ నాయకులు కోరారు చేస్తున్నారు.ప్రతి ఒక్కరూ అందే మోహన్ కె మున్సిపల్ చైర్మన్ పీఠం దక్కాలని కోరుకుంటున్నారు షాద్ నగర్ యువ నాయకులు,అభిమానుల అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

### షాద్‌నగర్ చైర్మన్ పీఠం అందే మోహన్‌కే..

## యూత్ కాంగ్రెస్ కోరారు

యువ నాయకుడు అందే మోహన్‌కు మున్సిపల్ చైర్మన్ అవకాశం..



లోకల్ గైడ్ న్యూస్ కొందుర్గులి:కొందుర్గ్ మండల్ మండల్ అద్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి షాద్ నగర్ చైర్మన్ పదవికి యువ నాయకుడు అందే మోహన్ కే ఇవ్వాలని యూత్ కాంగ్రెస్ కొందుర్గ్ మండల్ చీఖ× మండల్ అద్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి మున్సిపల్ ఎన్నికలలో అత్యధిక సీట్లను గెలుచుకొని కాంగ్రెస్ మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకుంది. మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులు చైర్మన్ ను ఎన్నుకోవాల్సి ఉంటుంది. షాద్ నగర్ పట్టణ కాంగ్రెస్ లో యువ నాయకుడు అందేమోహన్ కీలక పాత్ర పోషిస్తున్నారు.ఎమ్మెల్యే శంకర్ వెంబడి ఉంటూ నిరంతరం అనునిత్యం ఉంటూ ఏ కార్యక్రమాలు ఏ ప్రజా సేవనైనా జరిగినా యువకులను భారీ మొత్తంలో చేర్చడంలో ముఖ్య పాత్ర పోషిస్తూ కార్యక్రమాలు విజయవంతం చేస్తున్నాడే. అదేవిధంగా మున్సిపల్ ఎన్నికల్లో 15 మంది గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థులో నుండి అత్యధిక మెజార్టీతో యువ నాయకుడు అందేమోహన్ సంచలనం సృష్టిస్తూ విజయం సాధించారు. మున్సిపల్ చైర్మన్ పదవి యువకులకే ఇవ్వాలని భారీ ఎత్తున యువకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, పట్టణ నాయకులు కోరారు చేస్తున్నారు.

## బలివే మహా శివరాత్రి ఉత్సవాలను సమన్వయంతో విజయవంతం చెయ్యాలి

రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి,

జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశాలు బలివే( ముసునూరు):భక్తులు బలివే రామలింగేశ్వర స్వామిని సులువుగా దర్శించుకుని తిరిగి క్షేమంగా వెళ్ళేలా అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర సమాచార గృహ నిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్థసారధి, జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. బలివే ఆలయ ప్రాంగణంలో శుక్రవారం ఉత్సవాల ప్రత్యేకాధికారి, నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న అధ్యక్షతన మంత్రి, కలెక్టర్ సంయుక్తంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని చిన్న పొరపాటుకు కూడా తావు లేకుండా మహా శివరాత్రి ఉత్సవాలు కనుల పండువగా నిర్వహించాలన్నారు.ఆలయ పున: నిర్మాణానికి రూ. 2.50 కోట్లు మంజూరు చేస్తున్నామని మహాశివరాత్రి మహోత్సవాల తర్వాత పనులు ప్రారంభిస్తామని చెప్పారు. ఉత్సవాల్లో భక్తులకు సకల సౌకర్యాలు కల్పించి, కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు పూర్తి చెయ్యాలని శాఖల వారీగా కేటాయించిన పనులుపై సమీక్షించి, పలు సూచనలు జారీచేశారు. జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో పట్టిసీమ, బలివే రెండు చోట్ల మహాశివరాత్రి ఉత్సవాలకు భక్తులు, ప్రజలు ఎక్కువ సంఖ్యలో స్వామివారి దర్శనం చేసుకుంటారని, ఇప్పటికే పలుమార్లు అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించామని తెలిపారు. ఆలయం వద్ద, ప్రధాన రహదారుల్లో రాకపోకలకు అంతరాయం కలుగకుండా, తొక్కిసలాట జరుగకుండా ట్రాఫిక్ నియంత్రణ, బారికేడ్ల ఏర్పాట్లు పక్కాగా ఉండాలన్నారు.ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భక్తులు రద్దీకి తగ్గట్టుగా సిసి కెమెరాలు, డ్రోన్ల ద్వారా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు. ఉత్సవాలు సందర్భంగా ఆలయ పరిసరాల్లో పారిశుధ్య పనులను ప్రాధాన్యతతో నిర్వహించాలని, అలాగే త్రాగునీరు, ప్రథమ చికిత్స శిబిరాలు, నిర్వహించాలని,స్త్రీలు బట్టలు మార్చుకునే గదులు, చలువ పందిళ్లు, రాత్రి పూట ఆలయ ప్రాంగణాల్లో విద్యుత్ దీపాలు, సమాచార కేంద్రాలు, సిసి కెమెరాలతో పర్యవేక్షణ ఏర్పాటు చేయాలన్నారు. పెద్దఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉన్న దృష్ట్యా, భక్తులు సంఖ్యకు అనుగుణంగా ఆర్టీసీ బస్సులు నడపాలన్నారు.అనంతరం పుణ్యస్థానాల ఘాట్లను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. సమావేశంలో నూజివీడు డిఎస్పీ కె.వి.వి. యన్.వి.ప్రసాదు, సర్పంచ్ రావు ప్రవీణ సుధాకర్,ఆలయ కమిటీ చైర్మన్ బొమ్మకంటి శ్యామలరావు, ఈఓ పామర్తి సీతారామయ్య, వివిధ శాఖలు అధికారులు, పాలకవర్గ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం లో శరవేగంగా కొనసాగుతున్న అభివృద్ధి పనులు

ఏలూరు జిల్లా లింగపాలెం మండలం లింగపాలెం పంచాయతీ కళ్యాణ్ పాడు గ్రామంలో ఈరోజు కూటమి ప్రభుత్వంలో శరవేగంగా కొనసాగుతున్న అభివృద్ధి పనులు పంచాయతీలో డ్రైనేజీలు పనులు శంకుస్థాపనచేసి పనులు ప్రారంభించిన టిడిపి కూటమి నాయకులు ఈ కార్యక్రమంలో ఎక్స్ ఎం పి పి. సొసైటీ చైర్మన్ మొరంపూడి మల్లికార్జునరావు, లింగపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు తాతిన రమేష్, లింగపాలెం మండలం ఐటీడీపీ అధ్యక్షులు తాతిన రాధాకృష్ణ, టిడిపి సీనియర్ నాయకులు గంట శ్రీను, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ూ వెంకట నాగేశ్వరరావు, బిజెపి. మండల రైతు సంఘం అధ్యక్షులు తాతీన సత్యనారాయణ, పంచాయతీ సర్పంచ్ తగరం హేమలత, ఎంపీటీసీ. భీమిరెడ్డి ప్రభాకర్, టిడిపి మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి అసిలేటి అజయ్,గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి బుల్ల రవికుమార్, టిడిపి మండల పార్టీ కార్యదర్శి రాఘవులు, కంభం రవి, అసిలేటి రాజేష్, పొదిల శౌరి, తదితర నాయకులు పాల్గొన్నారు.

# చిన్న పత్రికలపై చిన్న చూపు తగదు

-- ఆర్ఎన్ఐ రిజిస్ట్రేషన్ ఉన్న అన్ని పత్రికలకు అక్రెడిటేషన్లు ఇవ్వాలి.

--టీడబ్ల్యూజేఎఫ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు అంబటి స్వామి డిమాండ్.

-- 17నఛలో సమాచార భవన్"కు పిలుపు.



వనపర్తి జిల్లా (లోకల్ గైడ్) ఫిబ్రవరి...14వనపర్తి ఫిబ్రవరి 14: కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆర్ఎన్ఐ, పీఆర్ జీఐ రిజిస్ట్రేషన్ ఉన్న అన్ని పత్రికలకు ఎంప్యానల్‌మెంట్ తో సంబంధం లేకుండా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 17వ తేదీన "ఛలో సమాచార భవన్" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) వనపర్తి జిల్లా అధ్యక్షులు అంబటి స్వామి తెలిపారు. ఈ నెల 17న 11 గంటలకు హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని రాష్ట్ర సమాచార పౌరసంబధాల కమిషనర్ కార్యాలయం(సమాచారభవన్) ఎదుట జరిగే జర్నలిస్టుల నిరసన కార్యక్రమంలో వివిధ పత్రికల నిర్వాహకులు, జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం 44 వేలకు పైగా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు ప్రకటించినప్పటికీ కేవలం ఎంపానల్మెంట్ అయిన కొన్ని పత్రికలకు, ఛానళ్ళకు మాత్రమే ఇస్తూ మిగతా పత్రికలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ఎంపానల్మెంట్ తో సంబంధం లేకుండా ఆర్ఎన్ఐ గుర్తింపు ఉన్న అన్ని పత్రికలకు ఆయా పత్రికల సర్క్యులేషన్ ఆధారంగా జర్నలిస్టులందరికి అక్రెడిటేషన్ కార్డులిచ్చే వారని, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఆ పద్ధతిని తుంగలో తొక్కి పత్రికలకు ఎంప్యానల్ ముసుగు తొడిగి, నిబంధనల పేరుతో చిన్న,మధ్య తరహా పత్రికలను పాతాళానికి తొక్కారని ఆయన ధ్వజమెత్తారు. తెలంగాణ స్వరాష్ట్రంలోనే చిన్న, మధ్య తరహా పత్రికలకు, వాటిలో పనిచేస్తున్న జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ తొలి ప్రభుత్వం జర్నలిస్టులకు చేసిన అన్యాయంపై ఆనాడు గొంతెత్తిన ఈనాటి పాలకులు అధికారంలోకి వచ్చి రెండేండ్ల యినా అనేక పత్రికలను ఎంపానల్మెంట్ చేయకుండా జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారనని ఆయన ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే జర్నలిస్టులందరికీ సరైన న్యాయం చేస్తామని నమ్మబలికిన పాలకులు మీడియా అక్రెడిటేషన్ ల విషయంలోనే వివక్ష చూపుతూ చిన్న మధ్య తరహా పత్రికలకు అన్యాయం చేస్తున్నారన్నా రు. కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన ఆర్ఎన్ఐ,పీఆర్జీఐ గుర్తింపు ఉన్న పత్రికలను ఎంప్యానల్ చేయకుండా రెండేళ్లుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని, కనీసం అక్రెడిటేషన్లు ఇవ్వకుండా అణిచివేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. మరోవైపు ఎంప్యానల్ లిస్టులో ఉన్న చాలా పత్రికలను ఆ జాబితా నుంచి తొలగించి జర్నలిస్టులను ఆందోళనకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సందర్భాన్ని బట్టి దరఖాస్తు చేసుకుంటే అడ్వర్టయిజ్మెంట్ తో పాటు అక్రెడిటేషన్ ఇచ్చే వారని, ప్రస్తుతం అడ్వర్టయిజ్మెంట్ల సంగతి దేవుడెరుగు గానీ...కనీసం అక్రెడిటేషన్ కార్డు ఇవ్వకపోవడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వ వివక్ష కారణంగా స్వరాష్ట్రంలో చిన్న పత్రికల మనుగడ ప్రశ్నార్ధకంగా మారుతుందని, దీని వల్ల ఎంతో మంది సీనియర్ జర్నలిస్టులకు పత్రికల నిర్వహణ భారమవుతుందన్నారు. దీనికి తోడు మూలిగే నక్కమీద తాటికాయపడ్డట్టు ఎంప్యానల్‌లో ఉన్న పత్రికలను ఆ జాబితా నుంచి తొలగించడం చాలా భాదాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పునరాలోచన చేసి ఆర్ఎన్ఐ,పీఆర్జీఐరిజిస్ట్రేషన్ కలిగి ఉన్న ప్రతి పత్రికకు అక్రెడిటేషన్ కార్డులు గతంలో మాదిరిగా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆయా పత్రికలకు ఎంప్యానల్‌తో సంబంధం లేకుండా నెలకు కనీసం ఒక అడ్వర్టయిజ్మెంట్ ఇవ్వాలని, ప్రింటింగ్ ప్రెస్ కోసం ఒక ఎకరం భూమిని ప్రభుత్వ నామినల్ ధరకు ఇచ్చి ప్రింటింగ్ ప్రెస్ ఏర్పాటుకు రుణ సదుపాయం కల్పించాలని కోరారు. జర్నలిస్టులకు అక్రెడిటేషన్ ఉన్న జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీలో ప్రయాణించేందుకు ఉచిత బస్ పాస్ ఇవ్వాలని, హెల్త్‌కార్డులు,భీమా సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

### కళ్యాణదుర్గంలో అగ్ని ప్రమాదం

## రెండు దుకాణాలు దగ్ధం..

:అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం పట్టణంలోని స్థానిక పాత బస్టాండ్‌లో మంగళవారం షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం సంభవించింది. బస్టాండ్ పరిసరాల్లో ఉన్న రెండు పెట్టెల దుకాణాల్లో ఒక్కసారిగా మంటలు చెలరేగి భయాందోళనకు గురిచేశాయి.సమాచారం అందుకున్న వెంటనే ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని వేగంగా మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ఘటనలో రెండు దుకాణాలు పూర్తిగా కాలిపోయినట్లు తెలుస్తోంది.అగ్ని ప్రమాదానికి షార్ట్ సర్క్యూట్‌నే కారణమని ప్రాథమికంగా భావిస్తున్నప్పటికీ, పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. అదృష్టవశాత్తు ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు

అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం ఎమ్మెల్యే కార్యాలయం ప్రజావేదిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సూచనల మేరకు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలను బంజారా సోదరులతో కలసి టీడీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు..ఈ సందర్భంగా టీడీపీ నాయకులు, బంజారా సోదరులు మాట్లాడుతూ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ హిందూధర్మం గొప్పతనాన్ని బంజారాలకే కాకుండా యావత్ ప్రజలకు తెలియజేస్తూ జీవించారని, అంతే కాకుండా హింస పాపమని, మత్తు, దూమపానం శాపమని హితువు పలికి బంజారా జాతినే కాకుండా యావత్తు ఇతర కులాలకు సైతం తెలియజెప్పిన ఆదర్శ ప్రాయుడు సేవాలాల్ మహారాజ్ ని, అహింసా సిద్దంతానికి పునాది వేసి చారించి చూపారని అలాంటి గొప్ప భక్తుడి జయంతి వేడుకలను మనం జరుపకోవడం మనందరి అదృష్టమన్నారు..కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తలారి గౌతమి సోమశేఖర్, మార్కెట్ యార్డు చైర్మన్ గోళ్ళ లక్ష్మీదేవి రమేష్, టీడీపీ పట్టణ పార్టీ అధ్యక్షులు మాదినేని మురళి, కళ్యాణదుర్గం రూరల్ అధ్యక్షులు గోళ్ళ వెంకటేషులు, మార్కెట్ యార్డు డైరెక్టర్ బంజారా సోదరుడు ధనునాయక్, జిల్లా పార్లమెంట్ కార్యదర్శి షామీర్, సింగిల్ విండో అధ్యక్షులు మల్లిపల్లి నారాయణ, మాజీ జడ్పీటీసీ కొల్లాపురప్ప, కురుబ సంఘం నాయకుడు కామక్కపల్లి నాగరాజు, క్లస్టర్ ఇంచార్జ్ భోగేష్ చౌదరి,సర్పంచ్ లాల్ కృష్ణ, భీమలింగ, రాజేష్, ప్రకాష్, లోకేష్, చంద్రమోహన్, కామక్కపల్లి చంద్ర, షేక్యానాయక్, గోళ్ళ చంద్రా నాయుడు, వాలేనాయక్, చంద్రా నాయక్, సుబ్బానాయక్, రాజునాయక్, రామునాయక్, వెంకటేష్ నాయక్, వన్నూనాయక్, సోమ్లానాయక్, మన్ను, రామునాయక్, బంజారా సోదరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆలూరు సాంబ శివారెడ్డి పుట్టినరోజు వేడుకలు.

వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు ఎన్ఆర్ఐ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి.పుట్టినరోజు పురస్కరించుకొని అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రి దగ్గర అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గార్లదిన్నె మండల వైఎస్సార్సీపీ సీనియర్ నాయకుడు నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.పుట్టినరోజు సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆస్పత్రికి వచ్చిన రోగులు, వారి బంధువులు మరియు అవసరమైన వారికి ఉచితంగా భోజనం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు మాట్లాడుతూ..ప్రజాసేవలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న ఆలూరు సాంబశివారెడ్డి రాజకీయాల్లో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు భాస్కర్ రెడ్డి,నరసింహ రెడ్డి,రంగారెడ్డి, నాగలింగా రెడ్డి,రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి నితిన్ రెడ్డి,సుధీర్ రెడ్డి ,రాము,వినోద్,అభిమానులు, పలువురు పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ తలారి రంగయ్య కు కృతజ్ఞతలు తెలిపిన దొడగట్ట నారాయణ, ములకనూరు తిమ్మరాయుడు

వైఎస్ఆర్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శులుగా ఇటీవలే నియమితులైన దోడగట్ట నారాయణ మరియు ములకనూరు తిమ్మరాయుడు కళ్యాణదుర్గం నియోజకవర్గ వైసీపీ కార్యాలయంలో మాజీ ఎంపీ, నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. తమకు ఈ పదవులు దక్కడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా తలారి రంగయ్య వారిద్దరినీ శాలువాలతో సత్కరించి, అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు, ప్రజా సమస్యలపై పోరాడేందుకు విస్తృతంగా కృషి చేయాలని నూతన కార్యదర్శులకు సూచించారు.నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నేతలు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బాధితులకు అందజేసిన నెల్లిమర్ల టీడీపీ ఇంచార్జ్ & ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు

పిబ్రవరి 14:భోగాపురం మండలం పోలిపల్లి గ్రామంలో నేడు గౌరవ నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వివిధ గ్రామాలకు చెందిన ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గౌరవ కర్రోతు బంగార్రాజు, నెల్లిమర్ల టీడీపీ ఇంచార్జ్ & ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్, నియోజకవర్గానికి చెందిన 5 మంది బాధితులకు మొత్తం రూ.3,06,635/- విలువైన ఐదు చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా బంగార్రాజు మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యం, సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అవసరంలో ఉన్నవారికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో భోగాపురం, పూసపాటిరేగ మండల పార్టీ అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ, మహంతి శంకర్రావు, పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఆకిరి ప్రసాద్, రాష్ట్ర మత్స్యకార సాధికార సమితి కన్వీనర్ మైలపల్లి సింహాచలం, తెలుగుయువత కార్యనిర్వహక కార్యదర్శి కర్రోతు రాజు, జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు రౌతు స్వామినాయుడు ,ఏ ఎమ్ సి డైరెక్టర్ గరి వెంకటరమణ, తెలుగురైతు అధ్యక్షులు రీసు రమణ, లీగల్ సెల్ అధ్యక్షులు గరికిన చిన్నారాములు, చందక కృష్ణ, ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**సహాయనిధి వివరాలు :**

భోగాపురం మండలం పోలిపల్లి గ్రామానికి చెందిన మామిడి అప్పలనరసయ్యమ్మకి రూ.1,49,051/- పూసపాటిరేగ మండలం చింతపల్లి గ్రామానికి చెందిన కొమర హరిబాబుకి రూ.37,300/- పూసపాటిరేగ మండలం చింతపల్లి గ్రామానికి చెందిన మైలపల్లి శ్రీనుకి

## భోగాపురం మండలం పోలిపల్లిలోప్రజా సమస్యలపై ప్రత్యక్ష వినతి ప్రజా దర్బార్ నిర్వహించిన కర్రోతు బంగార్రాజు

2026 పిబ్రవరి 14: వినతులలో భూ సమస్యలు,సిసి రోడ్లు, కాలువలు, ఎలక్ట్రికల్, గత ప్రభుత్వంలో ఉపాధి కోల్పోయిన బాధితుల సమస్యలు గ్రామాల్లో మౌలిక వసతుల సమస్యలు,గత ప్రభుత్వంలో రీ-సర్వే వలన జరిగిన పొరపాట్లు మరియు తూడెం గ్రామ రెవెన్యూ పరిధిలో భూ సేకరణ ఆపాలని గ్రామస్థుల సమస్యలు దరఖాస్తులు వినతుల్లో తెలుసుకున్నారు.ఈ సందర్భంగా బంగార్రాజు మాట్లాడుతూ " ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలనుసారం (ప్రజా దర్బార్ )నిర్వహిస్తున్నామని.అలాగే వారి సమస్యలను సంబంధిత అధికారులకు తెలియజేసి పరిష్కారం అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భోగాపురం, పూసపాటిరేగ మండల పార్టీ అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ, మహంతి శంకర్రావు,పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఆకిరి ప్రసాద్,రాష్ట్ర మత్స్యకార సాధికార సమితి కన్వీనర్ మైలపల్లి సింహాచలం, తెలుగుయువత కార్యనిర్వహక కార్యదర్శి కర్రోతు రాజు,జిల్లా సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు రౌతు స్వామినాయుడు,ఏ ఎమ్ సి డైరెక్టర్ గరి వెంకటరమణ, తెలుగురైతు అధ్యక్షులు రీసు రమణ,లీగల్ సెల్ అధ్యక్షులు గరికిన చిన్నారాములు మరియు ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వానికి మంచి బుద్ధి ప్రసాదించాలి..

ఆర్డిటి కి న్యాయం జరగాలి

తిమ్మప్ప కొండలో మాజీ ఎంపీ తలారి రంగయ్య ప్రత్యేక పూజలు పేదల పెన్నిధి ఆర్డిటి సంస్థను కాపాడుకునేందుకు మరో ఉద్యమానికైనా సిద్ధమని అనంతపురం మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం వైఎస్ఆర్సీపీ సమన్వయకర్త తలారి రంగయ్య స్పష్టం చేశారు. శనివారం ఆయన వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కాలినడకన బొమ్మగానిపల్లి తిమ్మప్ప కొండను అధిరోహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన, ఆర్డిటి సంస్థకు ఎఫ్.సి.ఆర్.ఏ అనుమతులు లభించేలా చూడాలని, కూటమి ప్రభుత్వానికి మంచి బుద్ధి ప్రసాదించాలని వేడుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ. దశాబ్దాలుగా పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ఆర్డిటి సంస్థపై రాజకీయ కక్షసాధింపులు సరికాదన్నారు. ఆ సంస్థను పరిరక్షించుకోవడానికి తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నామని, అవసరమైతే ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల కన్వీనర్లు, ఎంపీపీలు, జడ్పిటిసిలు, సర్పంచులు సీనియర్ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు ఆదేశాలతో

22వ వార్డు సమస్యల పరిష్కారమే ధ్యేయం మున్సిపల్ చైర్‌పర్సన్ తలారి గౌతమి సోమశేఖర్

కళ్యాణదుర్గం: పట్టణ 22వార్డు నుందు కొళాయిలు ఉండి నీరు రాక చాలా ఇబంది పడుతుంటే ప్రజలు టీడీపీ నాయకులు చొప్పడంతోవెంటనే స్పందించి తక్షణమే వారికీ నీరు వచ్చేలా చూడాలి అని ఆదేశించడం తో అనంతపురం జిల్లా పార్లమెంట్ కార్యదర్శి కొలిమి షామీర్ ఆధ్వర్యంలోనీటి కొళాయిలా సమస్యేను పరిష్కారచడం జరిగినది.వెంటనే స్పందించిన శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు మరియు మున్సిపల్ చైర్‌పర్సన్ తలారి గౌతమి సోమశేఖర్ మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ కి వార్డు నాయకులుమాజీ బి.సి సెల్ అధ్యక్షుడు ఇటుకల రామాంజినేయులు, 22వార్డు అధ్యక్షులు చంద్రశేఖర్ మాజీ 22వార్డు సి.ఓ అధ్యక్షుడు& మాజీ కో ఆప్షన్ అన్వర్ భాష,తలారి జయ ప్రకాష్,22 వార్డ్ సెక్రటరీ రామకృష్ణ 66బూత్ కన్వీనర్ రమేష్, మాజీ కో ఆప్షన్ మునీర్ ఖాన్ యూనిట్ ఇంచార్జ్ & స్టోర్ డీలర్ జీలన్ బాషా,22వార్డు సెక్రటరీ భార్గవ్, ,66బూత్ కో కన్వీనర్ చంద్రశేఖర్,వార్డు ప్రజలు ప్రతేక ధన్యవాదాలు తెలిపినారు

## భోగాపురం మండలంలో వై ఎస్ ఆర్ సిపి, సమావేశాలు దిశా నిర్దేశం చేసిన నెల్లిమర్ల సమన్వయకర్త బడ్డుకొండ అప్పలనాయుడు

2026 పిబ్రవరి 14: వై ఎస్ ఆర్ సిపి జాతీయ అధ్యక్షులు వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు మండల కమిటీలు, గ్రామ మరియు గ్రామ అనుబంధ విభాగాల కమిటీలు, అలాగే 20 మంది కంప్యూటర్ ఆపరేటర్ల ఏర్పాటు కార్యక్రమంలో భాగంగా నేడు భోగాపురం మండలంలో గ్రామాల వారీగా సమీక్షా సమావేశాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా నెల్లిమర్ల నియోజకవర్గం సమన్వయకర్త బడ్డుకొండ అప్పలనాయుడు ముంజేరు, పోలిపల్లి, లింగాలవలస గ్రామాల్లో పర్యటించి పార్టీ నిర్మాణంపై దిశా నిర్దేశం చేశారు. మండల, గ్రామ స్థాయి కమిటీల బలోపేతం, కార్యకర్తల సమన్వయం, ప్రజా సమస్యలపై సత్వర స్పందన వంటి అంశాలపై స్పష్టమైన సూచనలు అందించారు.ఈ సమీక్షా సమావేశాలలో భోగాపురం మండల పార్టీ అధ్యక్షులు మరియు ఎమ్‌పీపీ ప్రతినిధి ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి, రాష్ట్ర యువజన కార్యదర్శి సుందర హరీష్ , వైస్ ఎమ్‌పీపీ గురునాధ, భోగాపురం యువజన అధ్యక్షులు శీరపు గురునాధ్ రెడ్డి, సర్పంచ్‌లు, ఎమ్‌పీటీసీలు మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.పార్టీని గ్రామ స్థాయిలో మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాలు కొనసాగుతాయని నాయకులు పేర్కొన్నారు.

## 16 బోడబండ పకీరప్ప స్వామి రథోత్సవం...

ధర్మకర్త అప్పా వేణు

మండల పరిధిలోని గల ఉప్పర్ల గ్రామ సమీపంలోని గల బోడబండ పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీ పకీరప్ప గురు స్వాములు,శ్రీ యల్లప్ప గురుస్వాములు మరియు శ్రీ ఆంజనేయులు తాత వారి మహాశివరాత్రి ఉత్సవ వేడుకలు ఫిబ్రవరి 15 ఆదివారం జాగరణ, ఫిబ్రవరి 16న సోమవారం రథోత్సవం జరుగుతుందని, ఆలయ ధర్మకర్త అప్పా వేణు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తేదీ 15 తేదీ ఉదయం శ్రీ అప్పా చంద్రశేఖర్ గారి ఇంటి నుండి స్వామి వారి ఆభరణములు శ్రీ పక్కీరప్ప స్వామి దేవస్థానమునకు చేరుతాయని, సాయంత్రం శ్రీ బోడబండ పక్కీరప్ప స్వామి,శ్రీ యల్లప్ప స్వామి గారి ఉత్సవమూర్తులు అప్పాసంజీవులు,అప్పా రవి,అప్పా లక్ష్మీ నారాయణ గార్ల ఆధ్వర్యమున అప్పా వెంకటరాముని ఇంటి నుండి ఊరేగింపు జరిగినపిమ్మట బోడబండ దేవస్థానమునకు చేరుతాయనితెలియజేశారు. 16 వ తేదీ సోమవారం ఉదయం 8 గంటలకు శ్రీ పక్కీరప్ప స్వామి,శ్రీ యల్లప్ప స్వామి,శ్రీ ఆంజనేయులు తాత ఉత్సవమూర్తులు అప్పా నారాయణ స్వామి ఆధ్వర్యమున గంగా స్నానం నిర్వహిస్తారని,అనంతరం 11 గంలకు నుండి పెరవలి గ్రామము గవ్వల గురునాథము,మొగలగవెల్లి గ్రామ వాస్తవ్యులు శ్రీ రంగన్న తాత,శ్రీ పక్కీరప్ప తాత భక్తాదులు మరియు హైదరాబాద్ శ్రీరాములు గార్లచేత ప్రతి ఏటా అన్నదాన కార్యక్రమము జరుగునని, సోమవారం సాయంత్రం 5-00 గం.లకు శ్రీ పక్కీరప్ప స్వామి,శ్రీ యల్లప్ప స్వామి శ్రీ ఆంజనేయులు తాత

## ఉద్యోగాల క్యాలెండర్ ను ప్రభుత్వంప్రకటించాలి.

## కోదండరామ్ ను విమర్శించే స్థాయి కవిత కు లేదు..!

### టీజెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు.



పాలేరు ఫిబ్రవరి 14:తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ఉద్యోగాల క్యాలెండర్ ను వెంటనే ప్రకటించాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు సూచించారు. మండలం 'లోని కొత్తకొత్తూరు లో శనివారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన ఉద్యోగాల క్యాలెండర్ ను ప్రకటించి చిత్తశుద్ధి ని నిరూపించుకోవాలని సూచించారు. అదే విధంగా ఉద్యమకారుల సంక్షేమం కోసం ఇచ్చిన హామీలన్నింటిని వెంటనే ప్రకటించాలని కోరారు. ఈ రెండు వర్గాల అగ్రహానికి గురికావద్దని సూచించారు. పురపాలక ఎన్నికలలో కాంగ్రెస్ కు పట్టం కట్టారని పేర్కొన్నారు. తాముసంపూర్ణ మద్దతు ఇచ్చి గెలుపుకు సహకరించినట్లు తెలిపారు. ఎన్నికల ఫలితాలు రేవంత్రెడ్డి పాలన కు రెఫరెండం అన్నారు. బీఆర్ఎస్ కు గుణపాఠం చెప్పారని పేర్కొన్నారు. టీజెఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కోదండరామ్ పై మాజీ ఎమ్మెల్సీ కవిత అవాకులు, చివాకులు పేలటం మానుకోవాలని సూచించారు. కోదండరామ్ ను విమర్శించే స్థాయి ఆమె కు లేదన్నారు. తీరు మారకుంటే ప్రత్యక్ష ఆందోళన చేస్తామని హెచ్చరించారు. త్వరలోనే జిల్లాలలో అన్ని కమిటీలను ఏర్పాటు చేసి పార్టీ బలోపేతం చేయనున్నట్లు తెలిపారు. నేలకొండపల్లి లో జరిగినపాలేరు డివిజన్ సదస్సు ను విజయవంతం చేసినందుకు ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ విలేకర్ల సమావేశంలో జిల్లా నాయకులు బీ.రాజేందర్నాయక్, మాదాసు శ్రీనివాసరావు, గుగులోత్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అపరమేధావి గుగ్గిళ్ళ దివ్యమూర్తికి భక్త రామదాసు ప్రెస్ క్లబ్ సభ్యులచే ఘనంగా సన్మానం..



పాలేరు. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం కొత్తకొత్తూరు గ్రామానికి చెందిన అపరమేధావి.గుగ్గిళ్ళ దివ్యమూర్తిని నేలకొండపల్లికి చెందిన భక్తరామదాసు ప్రెస్ క్లబ్ సభ్యులు శనివారం నాడు నూతనంగా ప్రారంభించిన ప్రెస్ క్లబ్ కార్యాలయంలో స్వాగతించి పుష్పగుచ్ఛం చేతికిచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు. ప్రెస్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ దివ్యమూర్తి తనకున్నటువంటి ప్రతిభతో అనేకమంది విద్యార్థులను, ప్రజలను చైతన్య పరుస్తున్నాడని దాన్ని గుర్తించి ఈ సన్మానం చేస్తున్నట్లు చెప్పారు. ఈ సన్మానం జరగడం తనకు సంతోషంగా ఉందని. దివ్యమూర్తి తెలియజేశారు. ఇప్పటివరకు తనకు 119 వేదికల మీద సన్మానం జరిగిందని దివ్యమూర్తి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎల్లుట్ల సైదులు, ఉపాధ్యక్షులు పంబ సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శి దుద్దెల సంజయ్ ,కోశాధికారి తూటిపల్లి వీరభద్రం,సభ్యులు అవుట మధు, ఎస్ డి ఎల్ విజయ్ దళపతి, పంబ రవి, నంద్యాల శివాజీ, యడవల్లి సైదులు, కే సద్గుణ్, ప్రసాద్, కుక్కల తిరుపతిరావు, ఉత్తమ సామాజిక సేవా జాతీయ అవార్డు గ్రహీత బొడ్డు బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఆరోగ్యం పై అవగాహన కల్పించాలి.



పాలేరు)ప్రజలకు ఆరోగ్యం పై అవగాహన కల్పించాలని తిరుమలాపురం పంచాయతీ సర్పంచ్ కమదన ప్రవీణ్ సూచించారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.గ్రామ స్థాయిలో అన్ని శాఖల అధికారులు-సమన్వయంతో పని చేయాలని సూచించారు. ముఖ్యంగా ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించాలని సూచించారు. పారిశుద్ధ్యం పట్ల అప్రమతంగా ఉండాలని పేర్కొన్నారు. తాగునీరు కలుషితం కాకుండా సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం ను సహించేది లేదన్నారు. గ్రామాభివృద్ధిలో ఇటు పాలకులు, అటు ప్రజలు, అధికారులు ఐక్యంతో ముందుకు సాగాల్సిన. అవసరం ఎంతైనా ఉందని అన్నారు. సీజనల్ వ్యాధులు రాకుండాఆరోగ్య శాఖ సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్ర స్థాయి లో ఇంటింటా సర్వే చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వీరబాబు, ఏఎన్యం వై.రాణి, అంగన్వాడీ టీచర్ ధనలక్ష్మి, ఆశా వర్కర్ కె.రమణ తదితరులు పాల్గొన్నారు.

## నేలకొండపల్లి భక్త రామదాసు ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవం లో పాల్గొన్న సిపిఐ మండల కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు.



పాలేరు ఈ సందర్భంగా మారిశెట్టి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాలు ఎదురు కొంటున్న అనేక రకాల సమస్యలపై భక్త రామదాసు ప్రెస్ క్లబ్ సేవలు అందించాలని అన్నారు. ఇప్పటి వరకు నేలకొండపల్లి లో ప్రెస్ లేకపోవడం చాలా బాధాకరం అని అన్నారు. పేద ప్రజలు తమ సమస్యల్ని ప్రభుత్వం ద్రుష్టి కి తీసుకు రావాలంటే నేలకొండపల్లి భక్త రామదాసు ప్రెస్ క్లబ్ ను ఉపయేగించు కోవాలని మారిశెట్టి వెంకటేశ్వరరావు కోరారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్టీక సహాయం అందజేత



మంథని, ఫిబ్రవరి 14 (ఆర్టీఐ ఎక్స్ప్రెస్ న్యూస్):శ్వాసకోస ఇబ్బందితో మృతి చెందిన నిరుపేద కుటుంబానికి శ్రీ గంగాదేవి నిత్య దీపారాధన కమిటీ సభ్యులు, ముంబై, స్థానిక బిస్తపల్లి గ్రామస్థులు కలిసి ఆర్థిక సాయం అందజేశారు. శనివారం మంథని మండలం బెస్తపల్లి గ్రామానికి చెందిన బోరే చిన్న లింగయ్య కుటుంబాన్ని శ్రీ గంగాదేవి నిత్య దీపారాధన కమిటీ సభ్యులు పరామర్శించారు. అనంతరం లింగయ్య కుటుంబ సభ్యులకు కమిటీ సభ్యులు, బెస్తపల్లి గ్రామస్తులు కలిసి రూ. 12, 400, 25 కిలోల బియ్యం బస్తా, నిత్యవసర సరుకులు అందజేశారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బిస్తపల్లి గ్రామ మత్స్యకారులు, కుల పెద్దలు ధర్మాజీ నగేష్, గ్రామ సర్పంచ్ అరిపల్లి పెద్ద శ్రీనివాస్, కూనారపు వెంకటేశం, గుమ్ముల చిన్న రాజేశం, ధర్మాజీ ఓదేష్, మేడి వెంకటేష్, కట్టకాడి బోరె రాజేశం, తదితరులు పాల్గొని సహాయం అందించారు.

## యూరియా కొరతపై రాస్తారోకో



కరీంనగర్ జిల్లా, ఫిబ్రవరి 14 ):శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలోని సహకార సంఘం వద్ద యూరియా కొరతపై రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఆన్‌లైన్ బుకింగ్ ప్రారంభమైన కొద్దిసేపటికే యూరియా స్టాక్ పూర్తిగా అయిపోవడంతో స్మార్ట్‌ఫోన్ లేని, నిరక్షరాస్య రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.రైతులకు మద్దతుగా టీడీపీ నాయకులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ పార్లమెంట్ అదహాక్ కమిటీ సభ్యుడు మోరే ప్రభాకర్ మాట్లాడుతూ, గత కొన్ని రోజులుగా నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో రైతులు సహకార సంఘాల వద్ద, రహదారులపై ధర్నాలు చేస్తున్నా స్థానిక ఎమ్మెల్యే స్పందించకపోవడం బాధాకరమని అన్నారు.ఆన్‌లైన్ విధానం కారణంగా గ్రామీణ ప్రాంత రైతులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, ఈ విధానాన్ని రద్దు చేసి పాత విధానంలోనే యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. సకాలంలో ఎరువు అందకపోతే పంటల దిగుబడి తగ్గే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.వ్యవసాయ అధికారులు రేపటికి యూరియా అందజేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు దసరాపు సాగర్ రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ పార్టీ 12వ వార్డ్ కౌన్సిలర్ యుగంధర్ రెడ్డి..



దేవరకద్ర ఫిబ్రవరి 14 : దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో 12వ వార్డు బి ఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన కౌన్సిలర్ యుగంధర్ రెడ్డి, శనివారము స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు.దేవరకద్ర మున్సిపల్ కౌన్సిలర్ చైర్మన్ పదవికి అడ్డంకులు తొలగిపోయాయి. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు చూసి తాను పార్టీలో చేరినట్లు యుగంధర్ రెడ్డి, తెలిపారు. ఎమ్మెల్యే వెంట మాజీ జెడ్పిటిసి లక్ష్మీకాంత్ రెడ్డి, కొండ అంజన్ కుమార్ రెడ్డి, కొండ శ్రీనివాస్ రెడ్డి, బన్నీ, వెంకటేష్, బాలస్వామి, చింటూ, తదితరులు పాల్గొన్నారు.

## అక్షర్ హ్యాండ్ రైటింగ్ అకాడమీ సౌత్ ఇండియా బెస్ట్ హ్యాండ్ రైటింగ్ అవార్డ్ అందుకున్న కృష్ణవేణి విద్యార్థులు






మంథని, ఫిబ్రవరి 14 మంథని పట్టణంలోనీ కృష్ణవేణి హై స్కూల్ విద్యార్థులకు అక్షర్ హ్యాండ్ రైటింగ్ సౌత్ ఇండియా బెస్ట్ హ్యాండ్ రైటింగ్ అవార్డులు అందుకున్నారు. అకాడమీ నిర్వాహకులు మాట్లాడుతూ, విద్యార్థులు నిరంతరం సాధన చేయడం వల్లే ఈ విజయాన్ని సాధించగలిగారని తెలిపారు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సహకారం కూడా ఎంతో ప్రాముఖ్యమని పేర్కొన్నారు.ఇటీవలే హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ ఎమ్ ఎల్ సి కోదండరాం, ఎడ్యుకేషనల్ కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళీ చేతుల మీదుగా ఈ అవార్డులను విద్యార్థులు టి పూజ శ్రీ , హాజీర ఫాతిమ, జే. కార్తీక, టి. ప్రణీత, జే. ఆరాధ్య, కే.ఆద్య, అందుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

## మహాశివరాత్రి కి ఆలయాలు ముస్తాబు..





దేవరకద్ర దేవరకద్ర మండల కేంద్రంలో మహాశివరాత్రి సందర్భంగా శివాలయం ముస్తాబైనది. ఆదివారము మహాశివరాత్రి ఉన్నందుకు ఆలయాలను విద్యుత్ దీపాలతో అలంకరణ చేశారు. శివాలయంలో తెల్లవారుజాము నుంచి శివలింగానికి అభిషేకాలు నిర్వహించడం జరుగుతుందని అందుకు వచ్చే భక్తులకు అన్ని ఏర్పాటు కూడా చేయడం జరుగుతుందని ఆలయ కమిటీ చైర్మన్ నర్సింహారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే గుండుబావి శివాలయం వద్ద కూడా శివరాత్రి సందర్భంగా అన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఆంజనేయులు, జగన్మోహన్ రెడ్డి తెలిపారు.

## జర్నలిస్టు కుటుంబానికి ప్రెస్ క్లబ్ సభ్యుల పరామర్శ...



:గన్నేరువరం మండలంలోని చీమలకుంటపల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు విభూది వీరకుమార్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో డబ్ల్యూజెఐ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి గుడాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల ప్రెస్ క్లబ్ సభ్యులు శనివారం ఆయన కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి ప్రెస్ క్లబ్ తరఫున బియ్యాన్ని అందజేసి ఆర్థికంగా తోడ్పాటు అందించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాత్రికేయులు పాశం ఎల్లయ్య, ఓరగంటి సంపత్, పులి సంతోష్ గౌడ్, భీమనాది వెంకటేష్, వడ్నాల తిరుపతి, జాలి నరేష్ రెడ్డి, నేరెళ్ల నరేష్ గౌడ్, గ్రామ సర్పంచ్ జంగిటి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాయపల్లి విద్యాభివృద్ధికి ముందుకు కదిలిన ఉపాధ్యాయులు..

### పుట్టిపెరిగిన ఊరి విద్యార్థులతో ముఖాముఖి సమావేశంలో పాల్గొన్న ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యా ఉద్యోగ పోటీ పరీక్షలపై అవగాహన కల్పించిన ఉపాధ్యాయులు



దేవరకద్ర :మండల పరిధిలోని వెంకటాయపల్లి గ్రామంలోని స్థానిక పాఠశాలలో శనివారం విద్యార్థులకు విద్యా ఉద్యోగులపై అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామంలోని పుట్టి పెరిగి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన ఉపాధ్యాయులు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ టెన్త్ ఇంటర్ డిగ్రీ తర్వాత ఏలాంటి కోర్సులలో చేరాలి అనే దానిపై అవగాహన కల్పించారు.ప్రభుత్వ ఉద్యోగాలకు ఎలా చదవాలి అనే దానిపై కూడా విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు.ప్రస్తుత విద్య వ్యవస్థలో ఇంగ్లీష్ చాలా కీలకం కావున గ్రామ పెద్దల సహకారంతో ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ క్లాస్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.గ్రామానికి సంబంధించిన విద్యార్థులు పదవ తరగతిలో ఎక్కువ మార్కులు తెచ్చుకున్న వారికి మొదటి బహుమతిగా 5000 రూపాయలు రెండో బహుమతిగా 3000 రూపాయలు అందజేయడం జరుగుతుంది అని తెలిపారు.గ్రామ సర్పంచ్ మరియు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో విద్యాభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు.కొన్ని అనివార్య కారణాల వల్ల మరి కొంతమంది ఉపాధ్యాయులు రాలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యనారాయణ,నాగేశ్వరయ్య, మంగలి శ్రీనివాసులు, గ్రామ సర్పంచ్ రామాంజనేయులు,ఉప సర్పంచ్ మోహన్,బంగారి మల్లేష్ మరియు గ్రామ పెద్దలు,విద్యావంతులు,యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఈపి ఆపరేటర్స్ ఏ గ్రేడ్ వేకెన్సీల పదోన్నతుల భర్తీకి చర్యలు చేపట్టాలి.

### – ఐఎన్టియుసి జాయింట్ జనరల్ సెక్రెటరీ తీగల క్రాంతి కుమార్

సత్తుపల్లి ఆర్సి /:స్థానిక సత్తుపల్లి పట్టణం సింగరేణిలో తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ




బోర్డ్ చైర్మన్ , ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు కొత్తగూడెం రీజియన్ స్థాయిలో ఈపీ ఆపరేటర్లకు సంబంధించి ఏ గ్రేడ్ వేకెన్సీల పదోన్నతులు భర్తీ చేయాలని సింగరేణి జనరల్ మేనేజర్ పర్సనల్ ( ఐ.ర్ అండ్ పి.ఎం ) ప్రధాన కార్యాలయం కొత్తగూడెం కు స్థానిక సత్తుపల్లి పట్టణం సింగరేణి సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ ద్వారా వినతి పత్రం ఇచ్చిన ఐఎన్టీయూసీ జాయింట్ జనరల్ సెక్రెటరీ తీగల క్రాంతికుమార్.కొత్తగూడెం రీజియన్ స్థాయిలో ఆపరేటర్లకు సంబంధించి సీ గ్రేడ్ మరియు బి గ్రేడ్ పదోన్నతులు కల్పించినందుకు యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా కొత్తగూడెం రీజియన్ స్థాయిలో మణుగూరు , కొత్తగూడెం , ఇల్లెందు , సత్తుపల్లి ఓపెన్ కాస్ట్ గనులలో విధులు నిర్వహిస్తున్న ఈపి ఆపరేటర్లు మూడు సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకున్న బి గ్రేడ్ ఆపరేటర్లకు ఏ గ్రేడ్ పదోన్నతులు కల్పించేందుకు తగు చర్యలు చేపట్టాలని కోరారు. సత్తుపల్లి జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ సానుకూలంగా స్పందించారు అని తెలియజేశారు.

## మొయినాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 2వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి బేగం బి అద్భుత విజయం





చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ : మొయినాబాద్ మున్సిపాలిటీలో ఈ నెల 11న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి 2వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేసిన బేగం బి శుక్రవారం ప్రకటించిన ఫలితాల్లో అత్యధిక మెజారిటీతో గెలుపొందారు. ఈ విజయం సందర్భంగా మాట్లాడిన బేగం బి, నాపై నమ్మకం ఉంచి నాకు ఓటు వేసి నన్ను గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి కూడా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ విజయం నాది కాదు, నాకోసం రాత్రి పగలు కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరి గెలుపు" అని పేర్కొన్నారు. రెండో వార్డు ప్రజలకు సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపుతూ, వార్డు సభ్యులకు ఏ సమస్యలు ఉన్నా, నాయకురాలిగా కాకుండా సేవకురాలిగా మీకు అందుబాటులో ఉండి మీ సమస్యలను తీర్చడానికి ముందుండి పని చేస్తాను. వార్డు అభివృద్ధికి కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు. ఈ ఎన్నికల విజయం మొయినాబాద్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ బలాన్ని మరింత పెంచినట్లు కనిపిస్తోంది. వార్డు అభివృద్ధి కోసం బేగం బి చేపట్టబోయే కృషి ప్రజలకు మరింత ఆశాకిరణాలు కల్పిస్తున్నారు.

## క్యూబాకు బ్రెజిల్ సంఘీభావం : ఏడాది పొడవునా ప్రచారం




బ్రసిలియా : అమెరికా ఆంక్షలతో ఎన్నో ఆర్థిక ఇబ్బందులెదుర్కొంటున్న క్యూబాకు బ్రెజిల్ సంఘీభావం తెలిపింది. బ్రెజిల్‌లో భూమిలేని గ్రామీణ కార్మికుల ఉద్యమం (ఎంఎస్‌టి), ఇతర ప్రముఖ సంస్థలు క్యూబాకు మందుల్ని పంపడానికి సంఘీభావ ప్రచారాన్ని నిర్వహిస్తున్నాయి. ఈ సందర్భంగా ఎంఎస్‌టి వ్యవస్థాపకుడు, జాతీయ నాయకుడు జీవోపెడ్రో స్టెడిల్ తాజాగా సోషల్‌మీడియా ద్వారా ఓ వీడియోను విడుదల చేశారు. ఈ వీడియోలో క్యూబాపై ఆరు దశాబ్దాలకుపైగా అమలులో ఉన్న అమెరికా దిగ్బంధన ప్రభావాలను ఆయన తీవ్రంగా ఖండించాడు. విదేశీ కరెన్సీ పొందడంలోనూ, అంతర్జాతీయ రవాణా విధాన సమస్యల కారణంగా క్యూబాకు మందుల కొరత ఏర్పడింది. క్యూబా మందులు పొందే సామర్థ్యం అమెరికా ఆంక్షలు చాలా పరిమితం చేశాయి. దీంతో క్యూబాలో అనారోగ్యపాలవుతన్న ప్రజల ఆరోగ్యం కోసం మందులను సరఫరా చేయడానికి బ్రెజిల్ పలు సంస్థలు ముందుకొచ్చాయి. క్యూబాకు విమానం ద్వారా సరుకుల్ని పంపడానికి డాలర్లలో ఖర్చవుతుంది. క్యూబాకు ఎయిర్ షిప్‌మెంట్‌లను నిర్వహించడానికి ప్రతి ఆర్డర్ కనీసం 39 వేల డాలర్లకు చేరుకోవాలి. కాబట్టి ఫస్ట్ షిప్‌మెంట్‌ను పూర్తి చేయడానికి ఏడాది పొడవునా ప్రచారాన్ని చురుకుగా ఉంచడానికి వెయ్యి మంది కార్యకర్తలు చేరాలని జీవోపెడ్రో స్టెడిల్ పిలుపునిచ్చారు. క్యూబాకు సంఘీభావంగా నిలుస్తామని కార్మిక సంఘాలు, రాజకీయ పార్టీలు, బ్రెజిలియన్ అధికారులు, ప్రముఖ వ్యక్తులు సంతకం చేసిన సంయుక్త ప్రకటనను ఎంఎస్‌టి విడుదల చేసింది.

## ముంబైలో కూలిన మెట్రో పిల్లర్

### ఒకరు మృతి, ముగ్గురికి గాయాలు



ముంబయి : మహారాష్ట్ర రాజధాని ముంబై నగరంలో శనివారం దారుణం జరిగింది. నిర్మాణంలో ఉన్న ఒక మెట్రో పిల్లర్ కూలి ఒకరు మృతి చెందారు. ముగ్గురు గాయాలపాలయ్యారు. ఈ ఘటన ఈశాన్య ముంబయిలోని ములుంద్ ప్రాంతంలోని, ఎల్బీఎస్ రోడ్, జాన్సన్ అండ్ జాన్సన్ ఫ్యాక్టరీ వద్ద నిర్మాణంలో ఉన్న మెట్రో పిల్లర్ శనివారం మధ్యాహ్నం 12.20 గంటల సమయంలో కూలిపోయింది. కూలిన మెట్రో పిల్లర్ రోడ్డుపై వెళ్తున్న ఒక ఆటో రిక్షా, ఒక కారుపై పడింది. దీంతో ఈ వాహనాల్లోని ఒకరు మరణించగా, మరో నలుగురు గాయపడ్డారు. మృతుడిని రాందాన్ యాదవ్‌గా పోలీసులు గుర్తించారు. గాయాలపాలైన వారు రాజ్‌కుమార్ ఇంద్రజీత్ యాదవ్, మహేంద్ర ప్రతాప్ యాదవ్, దీపా రుహియాలుగా పోలీసులు గుర్తించారు. కాగా, మెట్రో పిల్లర్ కూలడంతో వాహనాలు ధ్వంసమయ్యాయి. ఘటనపై సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది, పోలీసులు ప్రమాద స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రులను సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. సహాయ కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. ఘటనా స్థలానికి ముంబై మెట్రోపాలిటన్ రీజన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎంఎంఆర్డీయే) అధికారులు, బీఎంసీ అధికారులు, మెట్రో అధికారులు చేరుకుని పరిస్థితిని సమీక్షిస్తున్నారు. గాయపడ్డవారికి పూర్తిస్థాయి వైద్య సహాయం అందిస్తామని అధికారులు ప్రకటించారు. ఈ ప్రమాదం నేపథ్యంలో ములుంద్ ప్రాంతంలో ట్రాఫిక్ భారీగా స్తంభించింది. దీంతో ట్రాఫిక్ అధికారులు రంగంలోకి దిగి ట్రాఫిక్ క్లియర్ చేశారు. వాహనదారులు వేరే మార్గాల్లో వెళ్లాల్సిందిగా సూచించారు. ఈ ఘటనపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని విమర్శిస్తున్నారు. ఈ ఘటనపై పూర్తి సమాచారం రావాల్సి ఉంది.

## పత్తి రైతులు, వస్త్ర రంగంపై ప్రతికూల ప్రభావం పడుతుంది : రాహుల్‌గాంధీ




న్యూఢిల్లీ : భారత్ అమెరికాతో చేసుకున్న వాణిజ్య ఒప్పందంలోని సుంకాల నిబంధనలపై ప్రధాని నరేంద్రమోడీ, ఆయన ప్రభుత్వం దేశాన్ని తప్పుదారి పట్టించారని కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ ఒప్పందం భారతదేశ పత్తి రైతులు, వస్త్ర ఎగుమతిదారులపై ప్రతికూల ప్రభావం చూపుతందని ఆయన అన్నారు. అమెరికాతో బంగ్లాదేశ్, భారత్ రెండు దేశాలు ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. మరి బంగ్లాదేశ్‌కు సున్నాశాతం సుంకాలు, భారత్‌కి 18 శాతం సుంకాలేంటని రాహుల్ ఎక్స్ పోస్టులో మోడీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాగా, రాహుల్ శనివారం ఎక్స్ పోస్టులో '18 శాతం టారిఫ్ వర్సెస్ జీరో (సున్నా) శాతం.. పన్నుల విషయంలో అబద్ధాలు చెప్పడంలో నిపుణుడైన ప్రధానమంత్రి, ఆయన మంత్రివర్గం ఈ అంశంపై ఎలా గందరగోళాన్ని వ్యాప్తి చేస్తున్నారో నేను వివరిస్తాను. భారత్- అమెరికా వాణిజ్య ఒప్పందం ద్వారా భారతదేశ పత్తి రైతులను, వస్త్ర ఎగుమతిదారులను ఎలా మోసం చేస్తున్నారో చెబుతాను. అమెరికాకు చేసే వస్త్ర ఎగుమతులపై బంగ్లాదేశ్‌కు సున్నా శాతం సుంకాలే విధించడం జరుగుతుంది. బంగ్లాదేశ్ అమెరికాకు కుదిరిన వాణిజ్య ఒప్పందం వల్ల ఈ సుంకాల విషయంలో బంగ్లాకు ప్రయోజనం కలిగింది. కానీ ఈ ఒప్పందంలో ఒక్కటే నిబంధన ఏమిటంటే.. అమెరికా నుంచి పత్తిని దిగుమతి చేసుకోవాలి. భారతీయ వస్త్రాలపై 18 శాతం సుంకం ప్రకటించిన తర్వాత బంగ్లాదేశ్‌కు ఇస్తున్న ప్రత్యేక రాయితీ గురించి నేను పార్లమెంటులో ప్రశ్న లేవనెత్తినప్పుడు.. మోడీ ప్రభుత్వంలోని ఒక మంత్రి సమాధానం ఈవిధంగా ఇచ్చారు. 'మనం కూడా అదే ప్రయోజనం కోరుకుంటే.. మనం అమెరికా నుండి పత్తిని దిగుమతి చేసుకోవాలి' అని అన్నారు. మరి ఈ విషయాన్ని ఇప్పటివరకు దేశం ముందు ఎందుకు దాచారు? అని రాహుల్ ప్రశ్నించారు. మోడీ ప్రభుత్వం చేసుకున్న ఈ ఒప్పందం వల్ల లక్షలాది మందిని నిరుద్యోగం, ఆర్థిక ఇబ్బందులవైపు నెట్టేస్తుందని రాహుల్ అన్నారు. ఈ ఒప్పందం కుదుర్చుకోవడానికి అమెరికాతో కేంద్రం జరిపిన చర్చలపైనా రాహుల్ విమర్శించారు. ఇది ఎలాంటి విధానం? ఇది ఏరకమైన ఎంపిక. ముందు గొయ్యి.. వెనుక నుయ్యి మాదిరిగా రూపొందించిన ఉచ్చునా? అమెరికా పత్తిని దిగుమతి చేసుకుంటే..? మన దేశ రైతులు నాశనం అవుతారు. మనం అమెరికా పత్తిని దిగుమతి చేసుకోకూడదు. దిగుమతి చేసుకుంటే మన వస్త్ర పరిశ్రమ వెనుకబడి నాశనం అవుతుంది. అమెరికాతో కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందం వల్ల భారత్ నుంచి పత్తిని దిగుమతి చేసుకోవడం ఆపివేసే సంకేతాల్ని బంగ్లాదేశ్ ఇస్తుంది అని రాహుల్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. భారతదేశంలో వస్త్ర పరిశ్రమ, పత్తి వ్యవసాయం జీవనోపాధికి వెన్నెముక. ఈ రంగాలపై ఆధారపడడం వల్లే కోట్లాది మంది ప్రజల ఆకలి తీరుతుంది. ఈ రంగాలపై దాడి చేయడమంటే.. లక్షలాది కుటుంబాలను నిరుద్యోగం, ఆర్థిక సంక్షోభంలోకి నెట్టడమే అని ఆయన తీవ్రంగా విమర్శించారు. అలాగే జాతీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని.. ఆలోచించే దార్శనిక ప్రభుత్వమైతే.. పత్తి రైతులు, వస్త్ర ఎగుమతిదారులు శ్రేయస్సును రక్షించి ఒప్పందాన్ని కుదుర్చుకునేది. కానీ మోడీ ప్రభుత్వం అలా లేదు. జాతీయ ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఉంది. నరేంద్రమోడీ అమెరికాకు లొంగిపోయాడు. మోడీ, అతని మంత్రులు పత్తి, వస్త్ర రంగాలకు తీవ్ర నష్టం కలిగించే ఒప్పందం కుదుర్చుకున్నారు అని రాహుల్ ఎక్స్ పోస్టులో తీవ్రస్థాయిలో ఆరోపించారు.

# 'కృత్రిమ' ధోరణులపై కొరడా




డిజిటల్ ప్రపంచంలో కొత్త సాంకేతికత వచ్చినప్పుడల్లా వేషం మార్చుకుని మోసగిస్తున్న మాయగాళ్ల పనిపట్టడానికి కేంద్రం నడుం బిగించింది. 2021లో తెచ్చిన సమాచార సాంకేతికత(ఐటీ) నిబంధనల్ని సవరిస్తూ మంగళవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఒకప్పుడు వదంతులుగా, లేదా తప్పుడు ప్రచారంగా చలామణీ అయిన ప్రతిదీ ఇప్పుడు అసలుగా భ్రమింపజేసే వీడియోలు, ఆడియోలుగా మారిపోతోంది. ఏది నిజమో, ఏది కాదో తెలుసుకునేలోగానే జరగాల్సిన నష్టం జరిగిపోతోంది. ఎన్నికల్లో సామాన్య జనాన్ని ఏమార్చటానికి ప్రయత్నించటం దగ్గర నుంచి... మనుషుల్లో క్రౌర్యాన్నీ, హైన్యాన్నీ, నీచప్రవృత్తినీ ప్రేరేపించే, భావోద్వేగాలను రెచ్చగొట్టే ధోరణి గలవన్నీ డిజిటల్ ప్రపంచంలో స్వైరవిహారం చేస్తున్నాయి. వాటి ప్రభావంతో మనుషులు స్వీయనియంత్రణను కోల్పోయి, మానసిక దుర్బలులవుతున్నారు. కొందరు వ్యామోహాలకు లోనై నిలువుదోపిడీ ఇచ్చుకుంటున్నారు. ఆనక లబోదిబోమంటున్నారు. నిత్యజీవిత ఆచరణ ద్వారా, అధ్యయనం ద్వారా, అనుభవాల ద్వారా ఒక క్రమపద్ధతిలో రావలసిన జ్ఞానాన్ని కృత్రిమ మేధ అడ్డుకుని, వారిలోని విచక్షణను ఆవిరి చేస్తోంది. లింగవివక్ష అధికంగా ఉన్న సమాజాల్లో సహజంగానే మహిళలు ఈ సాంకేతికతల వల్ల బాధితులవుతున్నారు. ప్రపంచమంతటా ఇప్పుడు డిజిటల్ యుగం నడుస్తోంది. బుడి బుడి నడకల్లో ఉన్న బుడతల దగ్గర్నుంచి, వృద్ధుల వరకూ అందరికందరూ దీని ప్రభావం నుంచి తప్పించుకోలేకపోతున్నారు. ఇందులో పొంచివున్న ప్రమాదాన్ని అందరి కన్నా ముందు పసిగట్టింది యూరోపియన్ యూనియన్(ఈయూ). అది రెండు మూడేళ్లపాటు శ్రమించి 2024లో తెచ్చిన ఈయూ కృత్రిమ మేధ(నియంత్రణ) చట్టం ఉన్నంతలో సమగ్రమైనది. అయితే ఆ చట్టం వచ్చేనాటికి డీప్ లెర్నింగ్ సాంకేతికత బీజప్రాయంలో ఉంది. దాంతో తయారయ్యే నకిలీ(ఫేక్)ని చెప్పడానికి 'డీప్‌ఫేక్' పదం ఇటీవల వాడుకలోకొచ్చింది. సామాజిక మాధ్యమాల్లోని కంటెంట్ వల్ల ఏర్పడగల ప్రమాదతీవ్రత ఆధారంగా ఆ చట్టం వాటిని నాలుగు రకాలుగా -- అంగీకారయోగ్యం కానివి, అధిక ప్రమాదంతో కూడుకున్నవి, పరిమితంగా ప్రమాదకరమైనవి, కనిష్ఠ ప్రమాదం ఉన్నవిగా వర్గీకరించింది. మన ప్రభుత్వం ఇప్పుడు రూపొందించిన నిబంధనలు వినియోగదారుడి రక్షణ, దేశభద్రతనూ ప్రధానంగా దృష్టిలో పెట్టుకున్నాయి. ఈ నెల 20 నుంచి అమల్లోకొచ్చే ఆ నిబంధనలు ఇకపై ఏఐ ఆధారంగా రూపొందే ఎలాంటి కంటెంట్‌కైనా ఆ విషయాన్ని స్పష్టంగా సూచించటం తప్పనిసరి చేశాయి. అలాగే అసభ్యకరంగా, అభ్యంతరకరంగా, తప్పుడుగా ఉన్నాయని ప్రభుత్వాలు, లేదా న్యాయస్థానాలు నిర్ధారించి తొలగించమని ఆదేశిస్తే... మూడు గంటల్లో శిరసావహించాలి. పాక్షిక లేదా పూర్తి నగ్నంగా చిత్రించే ఫొటోలు, వీడియోలు, శృంగార సంబంధిత కంటెంట్‌పై అభ్యంతరాలు వ్యక్తమైన రెండు గంటల్లోనే తొలగించాల్సి ఉంటుంది. గతంలో ఉన్న 36 గంటల గడువును వాటి తీవ్రతను బట్టి తగ్గించారు. హానికరమైన, చట్టవిరుద్ధమైన కంటెంట్ ఉన్నపక్షంలో అది తయారు చేసిందెవరో, అప్‌లోడ్ చేసిందెవరో కూపీలాగే ఉపకరణాలను సామాజిక మాధ్యమాలు రూపొందించుకోవటం తప్పనిసరి చేశారు. అయితే మన ప్రభుత్వం రూపొందించిన విధానం ప్రతిస్పందన ప్రాతిపదికగా ఉంది. రూపొందే కంటెంట్ ఏ పరిమితుల్లో ఉండాలన్నది ఈయూ చట్టం ముందస్తుగా నిర్దేశిస్తోంది. ఏ సామాజిక మాధ్యమమైనా ఉల్లంఘించిన పక్షంలో మన నిబంధనలు క్రిమినల్ కేసులకు మొగ్గుచూపుతుండగా, ఈయూ చట్టం నిర్లక్ష్యం వహించిన సామాజిక మాధ్యమానికి దాని ప్రపంచవ్యాప్త టర్నోవర్‌లో 7 శాతం వరకూ జరిమానా విధిస్తోంది. మారుతున్న సాంకేతికతల్ని ఆసరాగా చేసుకుని ప్రతిరోజూ, ప్రతి నిమిషమూ వచ్చి పడుతున్న కంటెంట్‌ను అరికట్టడానికి నిబంధనలు ఏర్పర్చటం, చట్టాలు రూపొందించటం ఏ దేశంలో పాలకులకైనా పెను సవాలు. అంతకన్నా ముఖ్యం... అవి దుర్విని యోగం కాకుండా చూడటం! కుల, మత, రాజకీయ వివక్షతో సద్విమర్శలను నేరపూరితం చేసే ధోరణులు భావప్రకటనా స్వేచ్ఛను దెబ్బతీస్తాయి. సద్భావంతో చేసే సృజనాత్మ కతకు శాపంగా పరిణమిస్తాయి. బహుపరాక్!

# భవిష్యత్ భారతానికి నిర్ధేశం..



బడ్జెట్ అనేది ప్రభుత్వ ఖాతాల పట్టిక మాత్రమే కాదు.. అది దేశ ఆలోచనా ధోరణికి ప్రతిబింబం. ఒక ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం ఎటు నడవాలనుకుంటుందో, ఎలాంటి ప్రాధాన్యాలను నిర్ణయించుకుంటుందో తెలిపే అధికారిక ప్రకటన. నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన తాజా కేంద్ర బడ్జెట్ కూడా అదే విధంగా సంఖ్యల పరిమితిలో నిలిచిపోకుండా, ఒక దృక్కోణాన్ని స్పష్టంగా ప్రతిపాదిస్తుంది. ఇది ఒక్క వర్గాన్ని ఉద్దేశించి రూపొందించిన పత్రం కాదు. ఈ బడ్జెట్ దేశ ఆర్థిక వ్యవస్థను సమగ్రంగా ముందుకు నడిపించాలన్న ఉద్దేశంతో రూపొందిన ప్రణాళికగా కనిపిస్తుంది. ప్రజా జీవితానికి వెంటనే మార్పులు తీసుకురావడం కన్నా, రాబోయే సంవత్సరాలకు అవసరమైన పునాదులను బలోపేతం చేయడంపైనే దీని దృష్టి కేంద్రీకృతమై ఉంది. మొత్తం బడ్జెట్ పరిమాణాన్ని రూ.53.5 లక్షల కోట్లుగా నిర్ణయించడం వెనుక ఉన్న ఆలోచన గమనించదగినది. ఇది కేవలం ఖర్చుల విస్తరణ కాదు. ఆర్థిక వ్యవస్థపై ఉన్న విశ్వాసానికి సంకేతం. తయారీ రంగం, వ్యవసాయం, మౌలిక వసతులు, ఉపాధి అవకాశాల విస్తరణ వంటి రంగాలకు ఇచ్చిన ప్రాధాన్యం దేశ వృద్ధి బహుముఖంగా సాగాలన్న భావనను ప్రతిబింబిస్తుంది.

### రక్షణ రంగానికి పెద్ద పీట..

ఈ బడ్జెట్‌లో రక్షణ రంగానికి చేసిన కేటాయింపులు ప్రత్యేకంగా చర్చకు వస్తున్నాయి. ఇవి కేవలం భద్రతా అవసరాలకే పరిమితం కావు. ఆధునిక సాంకేతికత, స్వదేశీ తయారీ సామర్థ్యం, పరిశోధనాభివృద్ధి వంటి అంశాలపై పెట్టుబడిగా వీటిని చూడవచ్చు. కొత్త ఆయుధాలు, విమానాలు, నౌకలు మాత్రమే కాకుండా, దేశీయంగా తయారీ సామర్థ్యాన్ని పెంచే దిశగా తీసుకున్న నిర్ణయాలు దీర్ఘకాల ప్రయోజనాలను అందించే అవకాశముంది. ఇది భవిష్యత్తు సవాళ్లను ముందుగానే అంచనా వేసిన చర్యగా భావించవచ్చు. ఆర్థిక వృద్ధిలో కీలక పాత్ర పోషించే సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఈ బడ్జెట్ ఇచ్చిన ప్రాధాన్యం మరో ముఖ్యాంశం. ఎంఎస్‌ఎంఈలను వృద్ధి కేంద్రాలుగా మార్చాలన్న ఉద్దేశంతో ప్రత్యేక నిధుల ఏర్పాటు చేయడం ద్వారా ఉపాధి అవకాశాల పెంపు, స్థానిక ఉత్పత్తికి ఊతం, స్వయం ఆధారిత ఆర్థిక వాతావరణం ఏర్పడే అవకాశం ఉంది. ఈ రంగం బలోపేతం అయితే దాని ప్రభావం గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు విస్తరించే అవకాశముంది.

### దీర్ఘకాల దృష్టికి సంకేతం..

వికసిత్ భారత్-2047 లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ బడ్జెట్ రూపుదిద్దుకున్నట్టుగా అనిపిస్తుంది. తయారీ రంగానికి ప్రోత్సాహకాలు, మౌలిక వసతుల అభివృద్ధి, నైపుణ్యాల పెంపు వంటి అంశాలు ఒకే దిశలో కదులుతున్న అడుగుల్లా కనిపిస్తాయి. ఇవి వెంటనే ఫలితాలు ఇవ్వకపోయినా, కాలక్రమంలో దేశ ఆర్థిక స్థితిగతులను బలోపేతం చేసే అవకాశం కలిగిస్తాయి. దీర్ఘకాల లక్ష్యాలను ముందుంచుకుని రూపొందించిన విధానం ఈ బడ్జెట్‌కు ఒక ప్రత్యేక స్వరూపాన్ని ఇస్తుంది. అయితే సామాన్య జీవితాన్ని తాకే అంశాల్లో ఈ బడ్జెట్ ఒక మిశ్రమ భావనను కలిగిస్తుంది. రోజువారీ ఖర్చులు, జీవన వ్యయాలు, కుటుంబ అవసరాల మధ్య జీవించే ప్రజలకు ఇది తక్షణ ఉపశమనం కన్నా క్రమంగా వచ్చే మార్పులను సూచిస్తుంది. అందువల్ల ఇది ఆశలతో పాటు ఓపికను కూడా కోరుకునే ఆర్థిక పత్రంగా భావించవచ్చు. మొత్తంగా చూస్తే, ఈ బడ్జెట్ ఒక ఏడాది కోసం మాత్రమే రూపొందినది కాదు. ఇది రాబోయే కాలానికి దిశా నిర్దేశం చేసే ఆర్థిక పటం. ప్రతి కేటాయింపూ ఒక పెద్ద లక్ష్యానికి అనుసంధానమై ఉన్నట్టు అనిపిస్తుంది. కాలం గడిచేకొద్దీ ఈ నిర్ణయాల ప్రభావం స్పష్టమయ్యే అవకాశం ఉంది. ఈ బడ్జెట్ విలువను తక్షణ ఫలితాలతో కాదు, భవిష్యత్‌లో ఏర్పడే స్థిరత్వం, అవకాశాల విస్తరణతోనే అంచనా వేయాల్సి ఉంటుంది.

# ఈ అగ్ని ప్రమాదం యాదృచ్ఛికమేనా?




తెలంగాణ రాష్ట్ర ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీలో ఇటీవల చోటు చేసుకున్న అగ్ని ప్రమాదం సాధారణ ఘటనగా పరి గణించడానికి వీలులేని విషయం. నేర విచారణల్లో కీలకమైన ఆధారాలు, విలువైన రికార్డులు, డిజిటల్ డేటా భద్ర పరచబడే అత్యంత సున్నితమైన సంస్థలో ఈ తరహా ఘటన జరగడం రాష్ట్ర భద్రతా వ్యవస్థలపై, పాలనా నైతికతపై తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతోంది. ఫోరెన్సిక్ ల్యాబ్ అనేది నేరస్తులను గుర్తించేందుకు, బాధితులకు న్యాయం చేకూర్చేందుకు ఆధారమైన వ్యవస్థ. అలాంటి వ్యవస్థే అగ్నికి ఆహుతి కావడం అంటే న్యాయ ప్రక్రియకు తూట్లు పొడిచినట్లే. ఇది కేవలం ప్రమాదమా? లేక ఒక పథకం ప్రకారం ఆధారాలను నాశనం చేసే ప్రయత్నమా? అనే సందేహాలు ప్రజల మనసుల్లో సహజంగానే తలెత్తుతున్నాయి..

### ప్రమాదంలో మన భద్రత..

హైదరాబాద్ నగరం దేశంలోనే భద్రత, వాతావరణం, భౌగోళిక స్థిరత్వం పరంగా విశ్వసనీయమైన నగరంగా పేరుగాంచింది. అందుకే అనేక అంతర్జాతీయ సాఫ్ట్‌వేర్ కంపెనీలు తమ కీలక డేటా సెంటర్లను ఇక్కడ ఏర్పాటు చేశాయి. అలాంటి నగరంలోనే అత్యంత భద్రత ఉండాల్సిన ఫోరెన్సిక్ ల్యాబ్‌లో అగ్నిప్రమాదం జరగడం 'రాష్ట్రంలో నిజంగా భద్రత ఉందా?' అనే సందేహాన్ని ప్రపంచానికి పంపుతోంది. ముఖ్యంగా రాజకీయంగా సున్నితమైన కేసులకు సంబంధించిన ఆధారాలు ఈ ల్యాబ్‌లో ఉన్నాయనే వాస్తవం అనుమానాలకు మరింత బలం చేకూ రుస్తోంది. వోటుకు నోటు కేసు, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం వంటి కీలక రాజకీయ కేసుల్లోని వాయిస్ రికార్డులు, డిజిటల్ ఆధారాలను తొలగించేందుకే ఈ అగ్నిప్రమాదం జరిగిందా అన్న అనుమానం పూర్తిగా నిరాధారమని చెప్పలేని పరిస్థితి నెలకొంది.

### గొర్రెల స్కాం నుంచి ఫోన్ ట్యాపింగ్ దాకా..

ఇది మొదటిసారి కాదు. గతంలో గొర్రెల స్కామ్ వెలుగులోకి వచ్చిన సమయంలో ఒక మాజీ మంత్రి కార్యాలయం అగ్నికి ఆహుతి కావడం, అలాగే సచివాలయంలోని రికార్డుల గది కాలిపోవడం వంటి ఘటనలు కూడా ప్రజల జ్ఞాపకాల్లో ఉన్నాయి. కీలక కుంభకోణాలు బయటపడే వేళ రికార్డులు కాలిపోవడం యాదృచ్ఛికమని ఎలా నమ్మాలి? ఇంకా ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే ఈ ఘటనపై పౌర సమాజం, ప్రతిపక్ష రాజకీయ పార్టీలు ఆశించిన స్థాయిలో స్పందించకపోవడం. ప్రజాస్వామ్యంలో అధికారాన్ని ప్రశ్నించాల్సిన బాధ్యత ప్రతిపక్షానిది. కానీ ఇంత తీవ్రమైన అంశంపైనా మౌనం పాటించడం ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తోంది.

### నిజాన్నే ధ్వంసం చేసినట్లయితే...

ఈ అగ్నిప్రమాదం ప్రభుత్వ భద్రతా వైఫల్యానికే కాకుండా, పాలనా సమర్థత లోపానికి నిదర్శనంగా కనిపి స్తోంది. ఆధారాల సంరక్షణలో ప్రభుత్వం విఫలమైతే, వ్యవస్థలపై ప్రజల నమ్మకం పోతుంది. నిజ నిర్ధారణ సంస్థలు సాక్షాలను భద్రపరచడంలో నిర్లక్ష్యం వహిస్తే అంతిమంగా నిజాన్నే ధ్వంసం చేసినట్లే కదా? ఏది ఏమైన విచారణలు కీలక దశలో చేరుకుంటున్న సమయంలో సాక్ష్యాలు ధ్వంసం కావడం పాలకుల నీతిని శంకించే పరిస్థి నెలకొన్నది. ప్రభుత్వ శ్రేణులు, ప్రతిపక్షాలు, ఒకరి మీద మరొకరు ఆరోపణలు చేసుకుంటూ ప్రజలను మధ్య పెట్టే చర్యగా ఈ సంఘటనను చూడవచ్చా? కాబట్టి ఈ ఘటనపై తక్షణమే స్వతంత్ర, పారదర్శక, కఠినమైన విచారణ జరగాలి. ఎవరి ప్రమేయం ఉన్నా నిర్భయంగా బయటపెట్టాలి.. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన భద్రతా చర్యలు తీసుకోవాలి. లేదంటే 'ఆధారాలు కాలిపోతాయి - న్యాయం కూడా కాలిపోతుంది' అన్న ప్రమాదకరమైన భావన రాష్ట్రంలో బలపడే ప్రమాదం ఉంది.



లోకల్ గైడ్ తెలంగాణ

ఆదివారం - 15 - ఫిబ్రవరి - 2026

# కొబ్బరిపాలను తాగుతున్నారా..? అయితే ఈ విషయాలను తెలుసుకోవాల్సిందే..!



కొబ్బరిపాలను కూడా మనం ఆహారంగా తీసుకుంటాం. కొబ్బరిని తురిమి దాని నుండి ఈ పాలను తయారు చేస్తారు. కొబ్బరి పాలల్లో చైన్ ట్రై గ్లిజరాయిడ్స్, లారిక్ యాసిడ్ సమృద్ధిగా ఉంటాయి. కొబ్బరిపాలను తీసుకోవడం వల్ల శరీర జీవక్రియ మెరుగుపడడంతో పాటు ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు కలుగుతుంది. కొన్ని అధ్యయనాలు కొబ్బరిపాలను తీసుకోవడం వల్ల మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుందని చెబుతున్నాయి. అయితే అధికంగా వీటిని తీసుకోవడం వల్ల శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పెరిగే అవకాశం కూడా ఉందని వైద్యులు చెబుతున్నారు. కొబ్బరిపాలను వినియోగించే విధానం, శారీరక శ్రమ, జీవక్రియలపై వాటి వల్ల కలిగే ప్రయోజనాలు ఆధారపడి ఉంటాయని వైద్యులు సూచిస్తున్నారు. అసలు కొబ్బరిపాలను తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిల్లో ఎటువంటి మార్పులు వస్తాయి. కొబ్బరిపాలను తీసుకోవడం వల్ల మనకు కలిగే ప్రయోజనాలు ఏమిటి.. అలాగే కొబ్బరిపాలను ఏ విధంగా తీసుకోవాలి.. దీని గురించి వైద్యులు ఏమంటున్నారో.. ఇప్పుడు తెలుసుకుందాం.

## కొలెస్ట్రాల్ స్థాయిలకు..

కొబ్బరిపాలల్లో ఉండే లిపో ప్రోటీన్ మంచి కొలెస్ట్రాల్ ను పెంచడంలో సహాయపడుతుంది. ఈ పాలను తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. గుండెజబ్బులు వచ్చే అవకాశం తక్కువగా ఉంటుంది. కొబ్బరిపాలను 8 వారాల పాటు తీసుకోవడం వల్ల మంచి కొలెస్ట్రాల్ 18 శాతం పెరిగిందని అధ్యయనాలు చెబుతున్నాయి. అలాగే కొన్ని పరిశోధనలు కొబ్బరి పాలను తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుందని సూచిస్తున్నాయి. కొబ్బరి పాలల్లో ఉండే చైన్ ట్రైగ్లిజరాయిడ్స్ కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. కొబ్బరి పాలు మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచినప్పటికీ వీటిని అధికంగా తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ పెరుగుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. వీటిలో క్యాలరీలు అధికంగా ఉంటాయని వీటిని తీసుకోవడం వల్ల బరువు పెరిగే అవకాశం ఉంటుందని, గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం కూడా ఎక్కువగా ఉంటుందని వైద్యులు సూచిస్తున్నారు. కనుక వీటిని తక్కువ మోతాదులో తీసుకోవడమే మంచిదని నిపుణులు తెలియజేస్తున్నారు.

## మోతాదులోనే తీసుకోవాలి..

ఇక కొబ్బరిపాలను తీసుకోవడం వల్ల ఫ్రీరాడికల్స్ వల్ల కలిగే ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. శరీర జీవక్రియ మెరుగుపడుతుంది. శరీర బరువు అదుపులో ఉంటుంది. జీర్ణ ఆరోగ్యం మెరుగు పడుతుంది. కొబ్బరిపాలు ఆరోగ్యకరమైన బ్యాక్టీరియాకు కూడా మద్దతును ఇస్తాయి.

ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నప్పటికీ కొబ్బరిపాలను మితంగానే తీసుకోవాలి. వీటిలో క్యాలరీలు ఎక్కువగా ఉంటాయి కనుక రోజూ కొన్ని టేబుల్ స్పూన్ల మోతాదులో మాత్రమే తీసుకోవాలి. అలాగే తాజా కొబ్బరిపాలను ఎంచుకునే ప్రయత్నం చేయాలి. ప్యాక్ చేసిన, చక్కెర కలిపిన కొబ్బరి పాలను తీసుకోకూడదు. కూరగాయలు, తృణ ధాన్యాలు, పండ్లు, చిక్కుళ్లు, లీన్ ప్రోటీన్ ఎక్కువగా ఉండే ఆహారాలతో కొబ్బరిపాలను తీసుకునే ప్రయత్నం చేయాలి. సూప్స్, కూరలు, స్మూతీ వంటి వాటిలో పాలకు బదులుగా మనం కొబ్బరిపాలను కూడా మనం ఉపయోగించుకోవచ్చు. కొబ్బరిపాలు గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయని అయితే వీటిని తగిన మోతాదులో తీసుకోవడం అవసరమని వైద్యులు చెబుతున్నారు. అంతేకాకుండా అధిక కొలెస్ట్రాల్, గుండె జబ్బులు ఉన్న వారు వీటిని అధికంగా తీసుకోకూడదని కూడా వారు చెబుతున్నారు.

# బొప్పాయి పండ్లను గర్భిణీలు తినవచ్చా.. వైద్యులు ఏం సూచిస్తున్నారు..



మహిళలకు గర్భధారణ సమయంలో అన్ని పండ్లను తీసుకోవాలని సూచిస్తూ ఉంటారు. కానీ బొప్పాయి పండును మాత్రం తీసుకోకూడదని చెబుతూ ఉంటారు. బొప్పాయి పండు తియ్యగా చాలా రుచిగా ఉంటుంది. దీనిలో మన శరీరానికి అవసరమయ్యే ఎన్నో పోషకాలు ఉంటాయి. బొప్పాయి పండును తీసుకోవడం వల్ల మన ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. కానీ బొప్పాయి పండు విషయంలో ముఖ్యంగా పచ్చి బొప్పాయి విషయంలో అనేక అనుమానాలు వ్యక్తమవుతూనే ఉన్నాయి. అయితే నిజంగానే బొప్పాయి పండు గర్భిణీలకు హాని కలిగిస్తుందా.. దీనిని గర్భధారణ సమయంలో అస్సలు తీసుకోకూడదా.. దీని గురించి వైద్యులు ఏమంటున్నారో.. ఇప్పుడు తెలుసుకుందాం.

## కాస్త తింటే ఫర్లేదు.. కానీ ఇవి ముఖ్యం..

గర్భిణీ స్త్రీలు బొప్పాయి పండును తీసుకోవచ్చని వైద్యులు చెబుతున్నారు. జీర్ణక్రియ మందగించడం, ఆకలి తగ్గిపోవడం వంటి సమస్యలను ఎదుర్కొంటున్న గర్భిణీలు బొప్పాయి పండును కొద్ది మోతాదులో తీసుకోవడం వల్ల చక్కని ఉపశమనం కలుగుతుందని వైద్యులు చెబుతున్నారు. సమస్య పండులో కాదని బొప్పాయి పండు ఎంత వరకు పండింది, దానిని ఎంత మోతాదులో తీసుకుంటున్నాం, అలాగే గర్భిణీల ఆరోగ్య పరిస్థితి ఎలా ఉంది అనే అంశాలపై ఆధారపడి ఉంటుందని వైద్యులు తెలియజేస్తున్నారు. బొప్పాయి పండులో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. అలాగే పొటాషియం, మెగ్నీషియం, ఫాస్పరస్ వంటి పోషకాలు కూడా ఉంటాయి. శరీరంలో ఉండే హానికారక మూలాలను తొలగించే కెరోటినాయిడ్లు కూడా ఇందులో పుష్కలంగా ఉంటాయి.

## మలబద్దకం తగ్గేందుకు..

గర్భధారణ సమయంలో స్త్రీలు ఎక్కువగా మలబద్దకం సమస్యను ఎదుర్కొంటారు. అలాంటి వారు బొప్పాయి పండును తగిన మోతాదులో తీసుకోవడం వల్ల సమస్య నుండి చక్కని ఉపశమనం కలుగుతుంది. అలాగే గర్భధారణ సమయంలో వచ్చే మార్నింగ్ సిక్‌నెస్, హార్ట్‌బర్న్ వంటి సమస్యలను తగ్గించడంలో కూడా బొప్పాయి పండు మనకు సహాయపడుతుంది. ఈ పండును తీసుకోవడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇన్ఫెక్షన్లు రాకుండా ఉంటాయి. బొప్పాయి పండులో ఫోలేట్ ఉంటుంది. ఇది పిండం మెదడు, వెన్నునిర్మాణంలో కీలకపాత్ర పోషిస్తుంది.

## ఇలా ఉంటే తినకూడదు..

గర్భిణీలు తమ ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని తగిన మోతాదులో పండిన బొప్పాయిని తీసుకోవడం వల్ల ఎంతో మేలు కలుగుతుందని వైద్యులు చెబుతున్నారు. అయితే గర్భస్రావం, ముందస్తు ప్రసవం, లాటెక్స్ అలెర్జీ వంటి సమస్యలు ఉన్నవారు దీనిని తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించడమే మంచిదని వారు చెబుతున్నారు. ఇక గర్భిణీలు బాగా పండిన బొప్పాయిని ఒక కప్పు మోతాదులో వారానికి ఒకటి లేదా రెండు సార్లు తీసుకోవచ్చు. పచ్చి బొప్పాయిని, దోరగా పండిన బొప్పాయిని మాత్రం గర్భిణీలు తీసుకోకపోవడమే మంచిదని వైద్యులు సూచిస్తున్నారు.



# మీ కిడ్నీలు ఆరోగ్యంగా ఉండాలంటే తరచూ ఈ ఆహారాలను తీసుకోవాల్సిందే..!

మన శరీరం సక్రమంగా పనిచేయడానికి సహాయపడే అతి ముఖ్యమైన అవయవాల్లో మూత్రపిండాలు కూడా ఒకటి. ఇవి మన శరీరంలో అతి ముఖ్యమైన విధులను నిర్వర్తిస్తాయి. వ్యర్థాలను బయటకు పంపించడం, రక్తపోటును అదుపులో ఉంచడం, శరీరంలో ద్రవాలను సమతుల్యంగా ఉంచడం, శరీర జీవక్రియలకు మద్దతు ఇవ్వడం వంటి అనేక విధులను మూత్రపిండాలు నిర్వర్తిస్తాయి. అయితే ప్రస్తుత కాలంలో మనలో చాలా మంది మూత్రపిండాలకు సంబంధించిన సమస్యలతో బాధపడుతున్నారు. జంక్ ఫుడ్ ను, ప్రాసెస్ చేసిన ఫుడ్ ను ఎక్కువగా తీసుకోవడం వల్ల మూత్రపిండాలపై ఒత్తిడి ఎక్కువగా పడుతోంది. దీంతో మూత్రపిండాల ఆరోగ్యం దెబ్బతింటోంది. వాటి పనితీరు కూడా తగ్గుతోంది. మూత్రపిండాల ఆరోగ్యంపై మొత్తం శరీరం ఆరోగ్యం ఆధారపడి ఉంటుంది. కనుక మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా అవసరం. మూత్రపిండాల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే ఆహారాలను తీసుకోవడం వల్ల మూత్రపిండాలకు సంబంధించిన సమస్యలు రాకుండా ఉంటాయి. మూత్రపిండాల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే ముఖ్యమైన ఆహారాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.రక్తపోటు మానిటర్లు

## కీరదోస, నిమ్మకాయలు..

మనకు చాలా తక్కువ ధరలో ఏడాది పొడవునా లభించే కూరగాయల్లో కీరదోసకాయ ఒకటి. వీటిలో నీటిశాతం ఎక్కువగా ఉంటుంది. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉంటాయి. ఇవి మూత్రపిండాల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఎంతగానో సహాయపడతాయి. కీరదోసకాయలను తీసుకోవడం వల్ల శరీరంలోని వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లిపోతాయి. కీరదోసకాయలలో పొటాషియం తక్కువగా ఉంటుంది కనుక మూత్రపిండ సంబంధిత సమస్యలతో బాధపడే వారు కూడా వీటిని తీసుకోవచ్చు. నిమ్మకాయలు కూడా మూత్రపిండాల ఆరోగ్యానికి మద్దతును ఇస్తాయి. వీటిని తీసుకోవడం వల్ల మూత్రపిండాల్లో రాళ్ల సమస్య నుండి కూడా బయటపడవచ్చు. నిమ్మకాయల్లో సిట్రిక్ యాసిడ్ ఉంటుంది. ఇది మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడకుండా చేయడంలో దోహదపడుతుంది. రోజూ గోరు వెచ్చని నీటిలో నిమ్మరసం కలిపి తీసుకోవడం వల్ల మూత్రపిండాల ఆరోగ్యంతోపాటు వాటి పనితీరు కూడా మెరుగుపడుతుంది. వీటిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించి మూత్రపిండాల కణాలు దెబ్బతినకుండా రక్షిస్తాయి.



## కొత్తిమీర..

అలాగే కొత్తిమీరను తీసుకోవడం వల్ల కూడా మూత్రపిండాల ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఇది మూత్రం ఉత్పత్తిని పెంచుతుంది. శరీరంలో ఉండే అదనపు ద్రవాలు, వ్యర్థాలు, విషాలు మూత్రం ద్వారా బయటకు పంపించడంలో కొత్తిమీర ఎంతో సహాయపడుతుంది. దీంతో మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడకుండా ఉంటాయి. కొత్తిమీరలో అధికంగా ఉండే యాంటీ ఆక్సిడెంట్లు వాపులను తగ్గించడంతో పాటు కణజాల నష్టం జరగకుండా కాపాడడంలో కూడా సహాయపడతాయి. దీనిలో నైట్రేట్స్ కూడా సమృద్ధిగా ఉంటాయి. ఇవి రక్తపోటును తగ్గించడంలో ఉపయోగపడతాయి. మూత్రపిండాల ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలనుకునే వారు అలాగే మూత్రపిండ సంబంధిత సమస్యలతో బాధపడే వారు ఈ ఆహారాలను తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. అంతేకాకుండా ఈ ఆహారాలను తీసుకుంటూనే క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుకోవడం, రక్తపోటును అదుపులో ఉంచుకోవడం, నీటిని తాగడం, ధూమపానాన్ని మానేయడం వంటివి చేయడం వల్ల మూత్రపిండాలకు సంబంధించిన సమస్యలు కూడా రాకుండా ఉంటాయని వైద్యులు సలహా ఇస్తున్నారు.

# 50 ఏళ్లకు పైబడిన వారు ఈ సూచనలు పాటిస్తే ఆరోగ్యంగా ఉండవచ్చు..!



వయసు పైబడే కొద్దీ ముఖ్యంగా 50 ఏళ్లు దాటిన తరువాత భావోద్వేగంగా చాలా మంది నిరాశకు గురవుతూ ఉంటారు. బాధ్యతలను నెమ్మదిగా పిల్లలకు అప్పగిస్తారు. దినచర్య కఠినంగా మారుతుంది. వైద్యులు, కుటుంబ సభ్యులు ఇచ్చే సలహాలను పాటించరు. వయసుపైబడే కొద్దీ విశ్రాంతి తీసుకోవడం సహజం. కానీ ఎక్కువగా విశ్రాంతి తీసుకోవడం, శారీరక శ్రమ చేయకపోవడం, కదలకుండా కూర్చోవడం వల్ల శక్తి నిల్వలు హరిస్తాయి. శరీరం అనారోగ్య సమస్యలను ఆహ్వానిస్తుంది. శరీరంలో బలహీనత పెరుగుతుంది. పనుల కోసం ఇతరుల మీద ఆధారపడాల్సి వస్తుంది. 50 ఏళ్లు దాటిన తరువాత శరీరం అంతర్గత మార్పులకు లోనవుతుంది. ఎముకల సాంద్రత, కండర ద్రవ్యరాశి తగ్గుతుంది. నిద్ర నాణ్యత తగ్గుతుంది. అయితే వృద్దాప్యం అనేది ఎవరికైనా అనివార్యం అని చెప్పవచ్చు. కానీ 50 ఏళ్లు దాటిన తరువాత కూడా ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించడం వల్ల అనారోగ్య సమస్యలు మన దరి చేరకుండా ఉంటాయి. ఫిట్ గా ఉండడంతో పాటు మన పనులను మనమే చేసుకోగలుగుతాం. 50 ఏళ్లు దాటిన తరువాత ఫిట్ గా, ఆరోగ్యంగా ఉండాలంటే జీవనశైలిలో ఎటువంటి మార్పులు చేసుకోవాలో.. ఇప్పుడు తెలుసుకుందాం.

## ఉదయం పూట ఇలా వద్దు..

వయసు పైబడిన తరువాత చాలా మంది ఉదయం పూట ఖాళీ కడుపుతో టీ, కాఫీలను బిస్కెట్లతో కలిపి తీసుకుంటూ ఉంటారు. ఇలా చేయడం వల్ల అలసట పెరుగుతుంది. ప్రేగు కదలికలు నెమ్మదిస్తాయి. తలనొప్పి వచ్చే అవకాశం ఉంటుంది. రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. కనుక ఇలా చేయడానికి బదులుగా గోరు వెచ్చని నీటిని తాగడం మంచిది. ఉదయం పూట గోరు వెచ్చని నీటిని తాగడం వల్ల జీర్ణ ఆరోగ్యం మెరుగుపడుతుంది. ప్రేగు కదలికలు సరిగ్గా ఉంటాయి. శరీరం పోషకాలను ఎక్కువగా గ్రహిస్తుంది. చాలా మంది ఉదయం పూట చేసే ఈ ఒక్క పని శరీర శక్తి స్థాయిల్లో మెరుగైన మార్పును తీసుకువస్తుంది. అలాగే ఉదయం పూట రాత్రంతా నానబెట్టిన మెంతి గింజల నీటిని తీసుకోవాలి. అలాగే మెంతులను నమిలి మింగాలి. ఇలా చేయడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరగకుండా ఉంటాయి. వయసు పైబడిన వారిలో డయాబెటిస్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కనుక 50 ఏళ్లు దాటిన వారు ఇలా మెంతి గింజలను తీసుకోవడం వల్ల డయాబెటిస్ వచ్చే అవకాశాలు తగ్గుతాయి.

## విటమిన్ డి లోపం..

అలాగే వయసు పైబడిన వారిలో విటమిన్ డి లోపం ఎక్కువగా కనిపిస్తుంది. దీంతో ఎముకలు బలహీనంగా తయారవ్వడం, అలసట, కండరాల నొప్పులు, రోగనిరోధక శక్తి తగ్గడం వంటి సమస్యలు తలెత్తుతాయి. కనుక రోజూ ఉదయం పూట 15 నుండి 20 నిమిషాల పాటు శరీరానికి సూర్యరశ్మి తగిలేలా నడవాలి. దీని వల్ల ఎముకలు బలంగా తయారవ్వుతాయి. అలసట తగ్గుతుంది. నిద్రనాణ్యత పెరుగుతుంది. ఇక వయసు పైబడిన వారు ఎక్కువగా చేసే తప్పుల్లో ఉదయం పూట అల్పాహారం తీసుకోకపోవడం కూడా ఒకటి. ఇలా చేయడం వల్ల కండరాలు బలహీనంగా తయారవుతాయి. కీళ్ల ఆరోగ్యం దెబ్బతినే అవకాశం ఉంటుంది. కనుక రోజూ ఉదయం ప్రోటీన్ ఎక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. పెరుగు, పనీర్, మూంగ్ దాల్ వంటి వాటిని తీసుకునే ప్రయత్నం చేయాలి. ఈ అల్పహారాలను తీసుకోవడం వల్ల కడుపు నిండిన భావన కలగడంతోపాటు వయసు పైబడడం వల్ల వచ్చే శరీర క్షీణత తగ్గుతుంది.

## వాకింగ్ చేయాలి..

అలాగే రోజూ 45 నిమిషాల పాటు నడవడం అలవాటు చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల కడుపు ఉబ్బరం తగ్గుతుంది. జీర్ణక్రియ మెరుగుపడుతుంది. చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. రక్తపోటు అదుపులో ఉంటుంది. గుండె బలంగా తయారవుతుంది. మానసిక స్థితి మెరుగుపడుతుంది. సాధారణంగా వయసు పైబడిన తరువాత చాలా మందిలో ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వస్తుంది. దీంతో అనారోగ్య సమస్యలు తలెత్తి ఇతరుల మీద ఆధారపడాల్సి వస్తుంది. కనుక వయసు పైబడిన తరువాత కూడా ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా అవసరం. జీవనశైలిలో చిన్న చిన్న మార్పులు చేసుకుంటే చాలు వయసుపైబడినప్పటికీ ఉత్సాహంగా, ఫిట్ గా జీవించవచ్చని వైద్యులు చెబుతున్నారు.

# ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా.. అయితే బ్లడ్ క్యాన్సర్ ఉన్నట్లే..

**మనల్ని తీవ్ర అనారోగ్యానికి గురి చేయడంతో పాటు కొన్ని సార్లు మరణానికి కూడా దారి తీసే ప్రాణాంతక వ్యాధుల్లో క్యాన్సర్ ఒకటి. ఈ వ్యాధి బారిన పడే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతుందని చెప్పవచ్చు. క్యాన్సర్ లో కూడా వివిధ రకాలు ఉంటాయి. వాటిలో బ్లడ్ క్యాన్సర్ ఒకటి. బ్లడ్ క్యాన్సర్ అనేది ఎముక మజ్జలో ప్రారంభమై రక్తకణాలను ప్రభావితం చేస్తుంది. దీనిని లుకేమియా అని కూడా అంటారు. ఇది మాత్రమే కాకుండా లింఫోమా, మైలోమా వంటి వివిధ రకాల రక్త క్యాన్సర్లు కూడా ఉన్నాయి. ఇక బ్లడ్ క్యాన్సర్ ప్రారంభ లక్షణాలను గుర్తించడం కూడా చాలా అవసరం. ఈ లక్షణాల గురించి చాలా మందికి ఎటువంటి అవగాహన ఉండదు. కనుక బ్లడ్ క్యాన్సర్ ప్రారంభ లక్షణాలను ఇప్పుడు తెలుసుకుందాం.**

## జ్వరం, చెమటలు..

**బ్లడ్ క్యాన్సర్ ప్రారంభదశలో ఉన్నప్పుడు మెడ లేదా చంక భాగాల్లో నొప్పి లేని రబ్బరు లాంటి గడ్డలు ఏర్పడతాయి. ఇవి కొన్ని వారాల పాటు అలాగే ఉంటే తనిఖీ చేసుకోవడం చాలా అవసరం. ఇది లింఫోమా ప్రారంభ సంకేతాలలో ఒకటి. అలాగే విపరీతమైన జ్వరం, రాత్రి సమయంలో చెమటలు ఎక్కువగా ఉండడం కూడా ప్రమాదకరమైన సంకేతాల్లో ఒకటి. లుకేమియా క్యాన్సర్ లో ఇటువంటి లక్షణాలు కనిపిస్తాయి. వారం లేదా నెలలోనే ఊహించనంతగా బరువు తగ్గుతారు. క్యాన్సర్ కణాలు జీవక్రియను ప్రభావితం చేయడం వల్ల శరీర బరువు తగ్గుతుంది. బ్లడ్ క్యాన్సర్ రక్తనిర్మాణాన్ని ప్రభావితం చేస్తుంది. దీంతో శరీరంలో రక్తహీనత తలెత్తుతుంది. రక్తహీనత కారణంగా వ్యాయామం చేసేటప్పుడు అలసట, శరీరం పాలిపోయినట్టుగా ఉండడం, శ్వాస ఆడకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి.**

## దంతాలు, చిగుళ్ల సమస్యలు..

**ఇక బ్లడ్ క్యాన్సర్ బారిన పడిన వారిలో చిగుళ్ల నుండి రక్తస్రావం కావడం, చిన్న గాయాల నుండి ఎక్కువ రక్తస్రావం కావడం, సులభంగా గాయాలు కావడం వంటివి జరుగుతాయి. అదే విధంగా లింఫోమా క్యాన్సర్ లో ఎముక నొప్పి, పగుళ్లు, దీర్ఘకాలిక వెన్నునొప్పి వంటి లక్షణాలు కూడా కనిపిస్తాయి. అలాగే కొన్ని రకాల బ్లడ్ క్యాన్సర్ లల్లో కడుపు నొప్పి ఎక్కువగా ఉంటుంది. కొన్ని రకాల లింఫోమాలు కాలేయాన్ని పెద్దదిగా చేస్తాయి. దీనితో పాటు అజీర్ణం వంటి లక్షణాలు కూడా ఉంటాయి. ఇక ఈ లక్షణాలు కనిపించిన వెంటనే గాబరా పడకుండా వెంటనే వైద్యుడి వద్దకు వెళ్లి పరీక్షలు చేయించుకోవాలి. టీబీ, డెంగ్యూ, వైరల్ జ్వరాలు, ఐరన్ లోపం వంటి సమస్యల్లో కూడా ఇటువంటి లక్షణాలు కనిపించే అవకాశం ఉంది. కనుక లక్షణాలు కనిపించిన వెంటనే క్యాన్సర్ అని భావించకుండా, భయపడకుండా తనిఖీ చేసుకోవడం ముఖ్యమని వైద్యులు చెబుతున్నారు.**



Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499